

జ్యోతి
జూలై 84
4 రూ/-
...ంలో అత్యధికంగా కొని చదవబడుతున్న ఏకైక తెలుగు మాస...



దాహం తీర్చే తీరైన ఆతిథ్యం
మనసైన నిమ్మలోని ఆ సువాసన
దాహం వేస్తే నేను కోరేది లిమ్కా
లిమ్కాలోని ఐసోటానిక్ లవణాలు దాహం తీరుస్తాయి
లిమ్కా పానం బలే మజా
కారణాలెన్నో
ఉన్నాయి తెలుసా
దాహంతో యిక-సంతోషం
లిమ్కా, సూక్ష్మక్రిములేమీ లేని పానీయం. ఎంతో భద్రం
దాహంతో యిక-ఆరోగ్యం
లిమ్కా
నిమ్మ కాయ నీరులా మజా నివ్వగల పానీయం
చల్ల-చల్లగా ఇవ్వండి

పరిచయం

అమిత తెలుపు - అత్యంత పొదుపు

చెక్

డిటర్జెంట్ సబ్బు




ACIL/0727/84-Tel





"శాస్త్రీయమైన పరిశోధనలు తెలియ వేస్తున్నాయి సాధారణమైన సబ్బులకంటే- చెక్‌తో రెట్టింపు బట్టలు ఎక్కువ తెల్లగా ఉతకవచ్చునని"

"ఇది నిజమే "ఎన్నో బట్టలు" ఎంతో శుభ్రము చెక్-నా-అమిత తెలివు అత్యంత పొదుపు నివ్వే డిటర్జెంట్ సబ్బు"



స్థాపకుడు
వి.వి.రాఘవయ్య

మేనేజింగ్ ఎడిటర్
లీలావతి రాఘవయ్య

సంపుటి 22 జులై 84 సంచిక 6

ఇదీ వరస.............



ఈ నెల నవలానుబంధం

పుట తిరగెయ్యి — డి. విద్యేశ్వరి

ముఖచిత్రం : రాధ


జ్యోతి. పి.బి.నెం. 1824, హైదరాబాద్-20. ఫోన్. 61180



"ఇష్టంగా చేసే పనులు ఎప్పటికీ మానను."

Poornima

"చిత్తం వచ్చిన రీతిలో జీవించడం.
ఒళ్లు సమంగా ఉండేలా వ్యాయామం చేయడం.
గుర్రాలపై స్వారీ చేయడం, కార్లలో దూసుకెళ్లడం.
వెళ్లిన చోటల్లా వింత ఆనందం పొందడం.
అన్నిటికీ మించి, నా చర్మ సౌందర్యాన్ని ఎప్పటిలాగే
లక్స్‌తో కళకళలాడేలా ఉంచుకోవడం."



శుద్ధమైన సౌమ్యమైన లక్స్-
సినిమా తారలకు సౌందర్యాన్నిచ్చే సబ్బు

హిందుస్తాన్ లివర్ లిమిటెడ్ వారి విశిష్ట ఉత్పాదన

HLL-9715

ఉత్తరాలు

"రైల్వే జంక్షన్" రచయిత
శ్రీ మండికోట బ్రహ్మాజీరావ్



హెచ్. హెలెన్ ప్రసిల్లా
ఇంటి నెం. 8-16-687
రమలగిరి
సికింద్రాబాద్ - 500015

ఈ సీరియల్ రచయిత 'మల్లాది' అని నా ప్రగాఢ నమ్మిక. మల్లాదిగారి రచనలో హాస్యం, సెక్స్ మిళితమై (తులసి స్నానం) ఉన్నాయి. కేవలం ఒకే తరహా కథలను కాకుండా ప్రేమ, డిటెక్టివ్, ఎంతో మంచి సెక్స్, వ్రాయటం ఆయనకు ఆయనే సాటి. కనుక "రైల్వే జంక్షన్" రచయిత మల్లాదిగారే అని నా అభిప్రాయం.



— రత్న, (విశాఖపట్నం)
W/O యం.ఎన్.ఆర్. మోహన్‌రావ్, అమిన్
డిస్ట్రిక్ట్ కోర్టు,
విశాఖపట్నం-530 002

రైలు ఫార్ములా కదులుతోంది అని రాశారు కాబట్టి దీని రచయిత్రి తప్పక లల్లాదేవి గారే! నిజం! నిజం!

ఊగేపల్లి కనకలత చినఓగిరాల

రైల్వే జంక్షన్ రచయితని సరిగ్గా సూచించిన విజేతలు

జి బి.కె. రావ్ విశాఖపట్నం-8, ఆర్.ఎల్. నర్సింహారావ్ ఖమ్మం, యు. పద్మావతి మహబూబాబాద్, యం. లక్ష్మీనారాయణరెడ్డి పొత్తుకూరిపల్లె, యు. గౌరీనాథ్ ఖమ్మం, ఎస్. అఖిలాండేంద్రనాథ్ విజయవాడ, భార్గవరామ్ విశాఖపట్నం, యం.డి. గౌస్ సికింద్రాబాద్, పి. సుమిత్ర ఖమ్మం యం. డి. గౌసుద్దీన్ హైద్రాబాద్, వి. వి. స్వామి కాంటాబాంజి ఒరిస్సా, వి. వి. సుబ్బారావ్ ఖమ్మం, ఎ. విజయలక్ష్మి నాగపూర్, పోరంకి హేమప్రభాకర్ కొవ్వూర్, వి. భారతి విశాఖపట్నం, యం. జగన్నాథశాస్త్రిలు విజయనగరం, పి శ్యామ్ ప్రసాద్ నిజామాబాద్, పి. రామచంద్రరావ్ విశాఖపట్నం, పి. శ్రీప్రియ కందుకూరు.

అందరికీ 'హ్యూమరాంజలి' పుస్తకం పంపుతున్నాము-ఎడిటర్.

ఉత్తరాలు

ఎడిటర్జీ,
మీరు మా కందజేస్తున్న అమూల్యమైన నవలను అలా ఊరించే గమ్మత్తో అంతిమంలో వదిలేస్తే మేమేమైపోవాలి చెప్పండి. అది ఊడిపోతే దాన్ని వెతకటం కష్టంగా ఉంటోంది, దయచేసి పిన్ చేయగలరు. — సమాంతి సుమిత, దేవపల్లె, ఖమ్మం.

* మీ సలహాకి కృతజ్ఞతలు. వచ్చే సంచిక చూడండి!

అడబాల వీరాస్వామిగారు రాసిన ఉత్తరం చదివాక మనుషుల మీద అపనమ్మకం కలుగుతోంది. హ్యూమరాలజీ మా ఇంటిల్లిపాదినీ ఆనందపరుస్తున్న ఏకైక శీర్షిక. ఎవరు వద్దన్నా మీరు మాత్రం ప్రచురించడం మానేయవద్దు

యస్. దయానంద్, బెల్లంపల్లి.

* అడబాల వీరాస్వామి గారి పేరు మీద ఆయన ప్రచ్ఛన్న శత్రువు ఎవరో ఆ వుత్తరం వ్రాసారట. వీరాస్వామి గారూ, సారీ!

అంతరిక్ష నావికుడు రాకేష్‌శర్మని దేశం యావత్తూ పొగుడుతున్న తరుణంలో ఆయన్ని వీరేంద్రనాథ్ విమర్శించటం ఆశ్చర్యంగా వుంది. బహుశా రాకెట్‌లో ఆయన్ని తీసుకు వెళ్ళ లేదని ఉక్రోషం కాబోలు. మీనాక్షి — మద్రాసు.

* రాకేష్ శర్మకి ఇంత బ్రహ్మరథం పట్టే ప్రజలు మూర్ఖులు అన్న విషయంపై చర్చని ఆహ్వానిస్తున్నాం. పాల్గొనండి!

'రాక్షసుడి' తప్పు పట్టుకున్న విజేతలు:

'రాక్షసుడు' లో దొర్లిన తప్పుమీద ఇప్పటికి మా కార్యాలయానికి చేరిన ఉత్తరాలు దాదాపు 3 వేలు. జ్యోతి ఇరవై సంవత్సరాల చరిత్రలో ఒక అంశంమీద ఇన్ని ఉత్తరాలు రావటం ఇదే ప్రథమం. ఏ తప్పూ లేదనుకుని ప్రారంభించిన ఈ పోటీకి ఇన్ని తప్పులున్నాయేని ఉత్తరాలు రావటం మాకూ (రచయితకూడా) విభ్రాంతి కలిగించింది. ఇదే అంశంమీద యర్రంశెట్టిశాయి హ్యూమరాలజీ (ఈ నెల)లో దండెత్తటం దీనికి క్లైమాక్స్!

సంతకం పెట్టటం తప్ప మరోటి రాని 'అతడు' రిపోర్ట్ అంతా కంఠతా పట్టటం అన్న తప్పు గురించి అందరికన్నా క్లుప్తంగా రాసిన

కె.భారతీదేవి, రాజోలు—మొదటి బహుమతి 250/-
పినిశెట్టి రామారావ్—వరంగల్—రెండవ బహుమతి 150/-
సుమతీసౌజన్య—హైద్రాబాద్—మూడవ బహుమతి 100/-

వారికి మా అభినందనలు

ఇదే తప్పుని సూచించిన మిగతా విజేతలకూ, ఏ తప్పూ లేదని (పైన చెప్పింది "దారుణమైన తప్పు" కాదని రచయిత అభిప్రాయం) వ్రాసిన మిగతా విజేతలకూ వారు కోరిన పుస్తకాలు పంపుతున్నాము.

బహుమతి పొందిన మిగతా విజేతలు:

కె. శ్రీనివాసరావ్ మాచెర్ల, యస్.పి. జిన్నా సోదమ్, తాళ్లూరి శర్వాణి హైదరాబాద్, పి. శ్రీప్రియ కందుకూరు, కె. సురేంద్రనాథ్ గోరంట్ల, వి.జి. నర్సాపూర్, కె.బి. రావ్ బొల్లారం, కె. రామారావ్ హైద్రాబాద్, బి. విజయబాబు మిర్యాలగూడ, డి. శ్రీనివాస్ సికింద్రాబాద్-3, సి.హెచ్. విజయకుమార్ నాగరాజపురం, యన్. రాజేష్‌బాపు అనంతపూర్, పి. మోహన్ అనంతపురం, పి. వెంకటలక్ష్మి వంగూరు, కె. మురళీమోహన్ గుంటూరు-2, మాధవరపు శారద రాజ్‌హర, కె. శశికళ బాంబే-94, పి. ప్రియబాబు శీతాలంక, పి. వెంకటేశ్వరరావు కాకినాడ, కె.జి. క్రిష్ణ బాంబే-85, వి. అన్నపూర్ణ బాంబే-19, యం. జానకీరాణి రుద్రంపూర్, సి.హెచ్. క్రిష్ణమోహన్ ప్రగడవరం, కె. శివశంకరరావ్ విజయనగరం, పి. శ్రీదేవి విజయనగరం, డి. రాంబాబు అంబలపురం, పి. మహేంద్రకుమార్ కర్నూలు, కురసి వెంకటరత్నం అమలాపురం, పి. శ్రీనివాసులు కర్నూలు, వై.వి. లక్ష్మి విజయవాడ.

ఊరు-వాడ

జూలై సంచికలో


- **ఆర్.ఎస్.ఎస్. ఎందుకు?**

సంఖ్యాబలం దృష్ట్యా దేశంలోని అతిపెద్ద స్వచ్ఛంద సంస్థ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఏ రాజకీయ లక్ష్యాల కోసం పనిచేస్తుంది? వచ్చే ఎన్నికలలో ఈ సంస్థ ఏ పార్టీని సమర్థించబోతోంది.? దేశంలో చెలరేగుతున్న మతకలహాల మారణకాండలలో ఈ సంస్థకు నిజంగా పాత్రవుందా? మొ॥వ అంశాల సమగ్ర వివరణ. + ఆర్.ఎస్.ఎస్ ప్రముఖులతో ఇంటర్వ్యూలు బి.జె.పి.నాయకులతో ముఖా ముఖి.

- **రామారావు అమెరికా పర్యటన అంతరార్థం ఏమిటి?**
- **బీహారులో బీభత్సం సృష్టిస్తున్న 'భూమిసేన' పూర్వాపరాలు**
- **శ్రీ ______ గారి ______ నవల సీరియల్ ప్రారంభం!!**
- **పాఠశాలల విద్యార్థుల కోసం ప్రత్యేక శీర్షిక!!!**

ఇంకా, ఊరు-వాడ పజిల్, క్విజ్, యువచైతన్యం, రెండు చిన్న కథలు
...... మరెన్నో.....ఒకే పత్రికలో......
తెలుగులో వెలువడుతున్న ఏకైక సమగ్ర మాసపత్రిక!!
జూన్ 25కు మార్కెట్లో ఉంటుంది!
ఊరు-వాడ. హైదరాబాద్-500020

ARADS-I-84





ఖమ్మంలో మే 18న "అవోపా" సంస్థ ప్రముఖ చిత్రకారుడు శ్రీ చంద్రకు సన్మానం జరిపింది. ఆ సందర్భంలో చంద్రను పూలమాలతో సత్కరిస్తున్న ఇన్‌కమ్ టాక్స్ ఆఫీసర్ శ్రీ వి. శ్రీరామమూర్తి.

అసలైన తెలుపు ఏమిటో... ప్రపంచానికి చూపండి

డెట్



ఉత్తమం... ఉత్తమం...
తెలుపులో సర్వోత్తమం!

డెట్ మీకు అందిస్తుంది ఎంతో ఎక్కువ దీని క్రొత్త రేపర్ ఎంతో అందమైనది ఆకర్షణీయమైనది. తీసి చూడండి, లోపల మరో ఆశ్చర్యం—ఉల్లాసకరమైన మనమోహక పరిమళం అంతేకాదు, డెట్‌లో నిండి వున్నది ఎంతో ఎక్కువ తెలుపు శక్తి మరి రండి, డెట్ ప్రపంచంలో అడుగిడండి స్వయంగా చూడండి, అందరికీ చూపండి డెట్ తెలుపు...అసలైన తెలుపు!

Shilpi DM 9A/84 Tel

మీ జ్ఞాపక శక్తి ఎంత?

క్రింది బొమ్మల్ని మీకు కావలసినంత సేపు చూడండి. చూసేక ప్రక్క పేజీ చూడండి. కానీ ఒకసారి ఈ పేజీ తిప్పాక మళ్ళీ వెనక్కి రాకూడదు సుమా!




మరీ ఇంత సేపా? ఇంక ప్రక్క పేజీకి వెళ్ళండి.



జీవం ఉట్టిపడేలాగ మురియండి
Liril
Liril






● సిగ్గుపడుతున్న మోడల్ని కూర్చోపెట్టి రామ్‌కాంత్ బొమ్మ గీస్తున్నాడు

"నిజం చెప్పాలంటే నేనింత వరకూ ఏ మోడల్నీ ముందు కూచో పెట్టుకోలేదండీ! అన్నాడతను సిన్సియర్‌గా.


"అలాగా!" అందామె సంతృప్తిగా. "ఇంతకు ముందు ఎంత మంది మోడల్స్‌తో వర్క్ చేసారు?"

"ఆరు! ఒక చెట్టు, ఒక యాపుల్, ఒక కుక్క, మూడు పూల మొక్కలూ—"



మీ జ్ఞాపకశక్తి ఎంత సొల్యూషన్

ఆ పేజీలో మొత్తం ఎన్ని బొమ్మలు ఉన్నాయి?
మీ జవాబుతో పరిశీలించి చూసుకోండి!


నోటి దుర్వాసన పోగొట్టుకోండి...
దంత క్షయాన్ని ఎదుర్కోండి.
Colgate
DENTAL CREAM
Colgate
STOPS B
కోల్గేట్ తాలూకు నమ్మకమైన ఫార్ములా మీ నోటి శ్వాస శుభ్రంగా, తాజాగా వుండేలా చేస్తుంది.
మీ పళ్లు ఆరోగ్యంగా, దృఢంగా వుండేలా చేస్తుంది.
ఎలాగో చూడండి:
మీ పళ్లలో ఇరుక్కుపోయిన ఆహారపు తునకల్లో దుర్వాసన, దంతక్షయం కలిగించే సూక్ష్మజీవులు పెరుగుతాయి
కోల్గేట్‌లోని అద్వితీయమైన శక్తి గల నురుగు లోతుగా చొచ్చుకుపోయి, హానికరమైన ఆహారపు తునకలనీ, సూక్ష్మజీవులనీ తొలగిస్తుంది
ఫలితం ఆత్మవిశ్వాసాన్నిచ్చే తాజా శ్వాస, దంతక్షయం నుండి రక్షణ, ఆరోగ్యమైన గట్టి పళ్లు
గుర్తుంచుకోండి, ప్రతిసారీ భోజనం కాగానే కోల్గేట్ డెంటల్ క్రీమ్‌తో పళ్లు బ్రష్ చేసుకోండి నోటి దుర్వాసన పోగొట్టుకోండి. దంతక్షయాన్ని ఎదుర్కోండి
దీని తాజా పిప్పరమెంట్ రుచి మీ కెంతో నచ్చుతుంది!

ఆగండాగండాగండాగండి!



ఈసారి జ్యోతికి పట్టుపరికిణి కట్టి, నుదుట తిలకందిద్ది-ఉన్నంతలో సర్వాంగ సుందరంగా మీముందుంచాలని ప్రయత్నం చేసాం.

"మల్లెపూల మారాణికి బంతిపూల పారాణి" అనంగానీ, వుయ్ ట్రైడ్ ఫర్ సమ్‌థింగ్ స్పెషల్ విత్ అవర్ బెస్ట్ పాజిబుల్ ఎఫర్ట్స్.

పోటీ_ ఓ తీయటి బహుమతి_

మీ దగ్గర మంచి రచన - అది కథగానీ, గేయంగానీ, ఏదైనా ఉందా. అందులో స్పార్క్ వుండీ, మీరు కొత్త రచయిత కాబట్టి దాన్ని పత్రికలు తిరగగొట్టేసాయని మీరు భావిస్తున్నారా?

ఏమీ భయ్యాలేదు.

మాకు తెలుసండి. ఈ సంచికలో చాలా మంది కొత్త రచయితలు చోటు చేసుకోవటం మీరు చూసే ఉంటారు.

మీ రచనలో ఏ మాత్రం "స్పార్క్" వున్నా వచ్చే నెలలోనే మీకు అది ఒక తీయటి బహుమతిగా ప్రచురింపబడుతుంది.

కానీ ఈ జ్యోతి మార్కెట్‌లోకి వచ్చిన పది రోజుల్లో మీ రచన పంపటం మర్చిపోకండేం.

ఊ ఊ ఊఁ... ఇక చదువుతూ పొండి. మీ అభిప్రాయాలూ - విమర్శలూ నిర్మొహమాటంగా మాకు వ్రాయండి. వచ్చే సంచికలో మరింత శ్రద్ధ తీసుకొని మీ ముందుంచుతాం.

మా ఇష్టం వచ్చినట్టు అలంకరించటానికి మాకు సర్వాధికారాలూ ఇచ్చిన జ్యోతి, యాజమాన్యానికి మా కృతజ్ఞతలు.

అభినందనలతో...


యండమూరి వీరేంద్రనాథ్

చంద్ర



నన్ను నేను నీకు సమర్పించుకునే క్షణం
బరువెక్కిన నా కన్నీటిచుక్క నీ ఊమసకలో
నువ్విచ్చిన జ్ఞాపకం మాత్రం ఓదార్పుగా మిగిలింది.

...టాగోర్...



జరిగిన కథ

ఆంధ్రదేశాన్ని. కాస్త కాస్త భారతదేశ రాజకీయాల్ని కంట్రోలు చేస్తున్న వారు ముగ్గురు - కృష్ణమూర్తి, లోహియా, వంక చెక్కా రామూర్తి. ఒకరంటే ఒకరికి పడదు.

అతడు : అతడు కృష్ణమూర్తి కొడుకు.

ఆంధ్రప్రదేశ్‌లో నీటి కాలుష్య నివారణ నిమిత్తం డాక్టర్ ఫాస్టస్‌ని విదేశాల్నించి రప్పించాడు ముఖ్యమంత్రి! అతడిచ్చే రిపోర్టుమీద కొన్ని కోట్ల "డి-ఆలమ్" అనే మందు అమ్మకం ఆధారపడి వుంటుంది. "డి-ఆలమ్" తయారుచేసేది లోహియా ఒక్కడే.

లోహియా, కృష్ణమూర్తి కూతురి నగ్నపు ఫోటోలు తీసి, అతడిద్వారా పని సాధించాలనుకున్నాడు,

డాక్టర్ ఫాస్టస్ పొరపాటున హత్యాకేసులో ఇరుక్కున్నాడు. -ఇక చదవండి-

ఆమె విభ్రాంతురాలై వాళ్ళవైపు అచేతనంగా చూస్తూ వుండి పోయింది.

అంతలో ఆమె భర్త నేలమీదకు జారిపోయాడు.

ఫాస్టన్ శిలా ప్రతిమలా నిలబడివున్నాడు. అతడి చేతిలో పిస్టల్ వణుకుతూంది!

...ముందు తేరుకున్నది ఆమె! చప్పున భర్త దగ్గరికి వెళ్ళి వంగుతూ "ఎంత పని చేసారు" అంది. ఫాస్టన్ మాట్లాడలేదు. అసలీ లోకంలో లేనట్టే ఆమెవైపు అయోమయంగా చూసాడు. అతడికన్నా ఆమే కాస్త నిబ్బరంగా ఉంది.

వంగి భర్త శరీరాన్ని పట్టుకుని చూసింది. ఆమె చాలా సేపటి వరకూ లేవకపోవటంతో ఫాస్టన్ నెమ్మదిగా ఈలోకంలోకివచ్చి క్రిందికి చూసేడు. ఆమె రోదిస్తూంది!!!

ఆమె భర్త మరణించాడని అర్థమైంది. ఫాస్టన్ కాళ్ళు వణకసాగాయి. దేశంకాని దేశంలో ఒక స్త్రీ తన గదికి రావటం- ఆమె భర్త తన చేతుల్లో మరణించటం... రెప్పపాటు సమయంతో జరిగిపోయిన సంఘటనలో మీద సంఘటనల...

ఆమె హృదయ విదారకంగా ఏడుస్తూంది. స్వరంబయటకురాకుండా రోదిస్తూంది!! నిస్సహాయమైన స్థితిలో అతడికి అదే పిస్టల్‌ని తన నుదుటికి ఆన్చుకుని ఆత్మహత్య చేసుకోవాలని అనిపించింది. నెమ్మదిగా పిస్టల్‌ని గాలిలోకిలేపాడు. ఎందుకో తలెత్తిన ఆమె అదిచూసి చప్పున లేచింది. తన దుఃఖం కూడా తాత్కాలికంగా మర్చిపోయి విసురుగ దగ్గరికి వస్తూ "ఏమిటిది డాక్టర్—ఏమిటి మీరు చేస్తున్న పని" అంటూ అతడి చేతిలో పిస్టల్ లాక్కుంది. అతడు పెద్దగా ప్రతిఘటించలేదు. పిచ్చివాడిలా తనలో తనే గొణుక్కుంటున్నట్టు "నా పరువూ ప్రతిష్ఠా, అన్నీ నాశనమయ్యాక ఇక నేనెలా బ్రతకగలను?" అన్నాడు —ఎక్కడో నూతిలోంచి వచ్చినట్టుంది ఆ కంఠం! అతడూ చాలా డీప్ షాక్‌లో వున్నాడనీ, స్వంతంగా ఆలోచించగలిగే స్థితిలో లేడనీ నిర్ణయం తీసుకొనే బాధ్యత తనమీదే ఉన్నదనీ ఆమె గ్రహించింది.

"డాక్టర్ ఫాస్టన్!" అంది "ఈ శరీరాన్ని మా గదిలోకి చేర్చాలి!"

ఆమాటలకి ఫాస్టన్ ఆశ్చర్యంగా ఆమెవైపుచూసాడు. ఆమె మొహంలో దుఃఖం గోచరమవుతూంది...కానీ దానికన్నా ఎక్కువగా ఒక నిశ్చయం కనపడతూంది. ఆమె అంది—

"జరిగిందేదో జరిగిపోయింది. మనమెవ్వరం కలలోకూడా ఇది ఇలా జరుగుతుందనిఊహించలేదు! కానీ ఈకారణంగా మిమ్మల్ని ఇందులో ఇరికించటం నాకిష్టంలేదు. జరిగినదేమిటో చూసిన ప్రత్యక్ష సాక్షిని నేను! కానీ నా మాటలు రేపు కోర్టు నమ్ముతుందా' తరువాత పరిణామం ఏదైనా, ముందు ఒక విదేశం నుంచి వచ్చిన ప్రొఫెసర్ హత్య కేసులో ఇరుక్కోవటం ఎంతో సంచలనాన్ని సృష్టిస్తుంది. మీ సమయమూ, మీ ఏకాగ్రతా, అన్నీ పాడవుతాయి. అది నాకిష్టం లేదు. అందుకే ఈ మరణం మా

గదిలో జరుగుతుందని చెప్తాను. తరువాత ఏం జరిగినా, ముందు మీరింటిలోంచి తప్పుకుంటారు. అది చాలు"

అతడు విభ్రాంతుడై ఆమెవైపు చూసాడు. ఆమె చెప్పింది అర్థం చేసుకోవడానికి అతడికి కొన్ని నిముషాలు పట్టింది. అయినా దాన్ని పూర్తిగా జీర్ణం చేసుకోలేక, "త... తరువాత ఏం జరుగుతుంది?" అని అడిగాడు.

"తరువాత ఏం జరుగుతుంది-అన్నది ఇప్పుడు అప్రస్తుతం ప్రొఫెసర్!" అందామె


"...ముందు మీరీ ప్రమాదంలోంచి తప్పుకుంటారు. తరువాత సంగతి తరువాతచూద్దాం. ఆయన బాగా తాగివున్న సంగతి తెలిసిందే. ఘర్షణలో మరణించాడని చెపుతాను. పోలీసులు అరెస్టు చేస్తారు కాని నాకు శిక్ష పడదు."

అతడు వెంటనే జవాబు చెప్పలేదు. ఆమే తిరిగి అంది "శవం ఈగదిలోవున్నా కూడా నేనెలాగూ అరెస్టు చేయబడతాను. అయితే నాతోపాటూ మీరూ! అంతేకాక అప్పుడు మనిద్దరి మీద కేసు మరింత బలంగా వుంటుంది, కేసు సంగతి అలా వుంచండి. పరువు ప్రతిష్టల సంగతి? కోర్టులో జనం ముందు మనిద్దరం దోషులుగా నిలబడి–" ఆపైన ఆమె మాట్లాడలేకపోయింది, అతడు మిగతాది అర్థం చేసుకో గలడు..." ఎందుకో అతడి కళ్ళలో నీళ్ళు తిరిగాయి. బహుశా కృతజ్ఞతా భారంతో కాబోలు! కానీ వాటన్నిటికీ సమయంలేదు...ఒక నిశ్చయానికొచ్చినట్టు కదిలి ఆమె దగ్గరగా వెళ్ళాడు. "సరె...మీరు చెప్పినట్టే చేద్దాం" అన్నాడు వంగుతూ. ఇద్దరూ చెరో వైపు పట్టుకుని శవాన్ని లేపారు. ఆమె తలుపుతీసి కారిడార్‌లోకి చూసింది. వరండాలో ఎవరూ లేరని నిశ్చయించుకున్నాక ఇద్దరూ ఎదుటి గదిలోకి ప్రవేశించి, అక్కడ పడుకోబెట్టారు.

అంతా సరిగ్గా వున్నదని నిశ్చయించుకున్నాక అతడు వెను తిరిగాడు. తలుపు తెరుస్తూ ఆమెతో, "...ఈరోజు మీరు చేసిన త్యాగం నా జీవితంలో మర్చిపోను. ఆపదలోకితోసేసి నేను తప్పుకుంటున్నాను అన్న భావం మాత్రం నన్ను జీవితాంతం బాధ పెడుతుంది. ఈ ఆపద సమయంలో మీ పక్కనుండి ఓదార్చలేకపోతున్నందుకు క్షమించండి" అని, తలుపు దగ్గరగావేసి, తన గదివైపు నడిచాడు.

గదిలో పడుకున్నాడన్న మాటేగానీ, ఎంత సేపటికీ నిద్రపట్టలేదు. జరిగిందంతా కనులముందు రీలులా తిరుగుతూంది. తన గదిలో...ఈ గదిలో కొన్ని నిముషాల ముందు హత్య జరిగిందనీ-అదీ తనే చేశాడనీ నమ్మశక్యం కాకుండా ఉంది. తను చంపిన మనిషి శవం పక్క గదిలోనే వున్నాడన్న ఆలోచన నిద్ర పటనీయటంలేదు. అది ఘర్షణే కావొచ్చు మరణం ప్రమాద వశాత్తు కావొచ్చు. కానీ హత్య హత్యే.

లేచి పక్కగదిలో ఏం జరుగుతూ వుందో చూడాలని అనిపించింది. ఆమెనలా శవంతో వదిలి పెట్టి రావడం దారుణమనిపించింది. క్షణాల్లో కోర్కె పెరిగి, తలుపు తీసుకుని ఎదుటి గదివైపు నడిచాడు. ఆ తలుపు తీసి లోపలి దృశ్యంచూసి కదిలి పోయాడు.



ఆమె భర్త శవం మీద పడి ఏడుస్తూంది.

అప్పటి వరకూ ఒక కర్తవ్య నిర్వహణకోసం బలవంతంగా ఆపుకున్నట్టు ఇక ఆగదిలో ఓదార్చేవాళ్ళు ఎవరూలేక, తనివితీరా ఏడవటానికి వీలు దొరికినట్టు ఆమె రోదిస్తూంది. అతడు తాగుబోతు అయివుండవచ్చు. ఆమెని జీవితాంతం నిర్లక్ష్యం చేసి వుండవచ్చు. అయినా అతడామె భర్త! ఆమె భారత స్త్రీ!

ఫాస్టస్ కళ్లు చెమర్చాయి.

కొన్ని సంఘటనలు జీవితంలో జరక్కపోతే ఎంతబావుణ్ను!

అతడు శబ్దం కాకుండా తలుపు దగ్గిరగా వేసి వెనుదిరగబోతూ వుండగా, కారిడార్‌లో శబ్దం వినిపించింది.

ఇన్‌స్పెక్టర్ వస్తున్నాడు!

o o o o o

ఆ రాత్రి అతడికి నిద్రలేదు.

బయట ఏం జరుగుతూవుందో తెలీదు. సౌండ్ ప్రూఫ్ గది అవటంవల్ల బయట జరిగేది వినిపించటం లేదు.

పక్కమీద అటూ ఇటూ చాలాసేపు పొర్లాడు. తెల్లవారు ఝామున ఎప్పుడో నిద్ర పట్టింది.

పొద్దున ఎనిమిది అవుతూండగా బయట కాలింగ్ బెల్ మ్రోగింది. బద్ధకంగా లేచి వెళ్ళి తలుపు తీసాడు.

రాత్రి నిద్రలో మర్చిపోయిన దృశ్యాలన్నీ ఒక్కసారి కెరటంలా వచ్చి తగిలాయి. అతడి వెన్నులోంచి చలిపుట్టింది. అప్రయత్నంగా అడుగు వెనక్కివేసి "రండి" అన్నాడు.

"క్షమించాలి ప్రొద్దున్నే మిమ్మల్ని డిస్టర్బ్ చేస్తున్నందుకు" అన్నాడు ఇన్‌స్పెక్టర్ లోపలికి వచ్చి కూర్చుంటూ. ఫాస్టస్ మాట్లాడలేదు.

"ఎదుటి గదిలో ఒక మనిషి ఆత్మహత్య చేసుకున్నాడు"

ఆత్మహత్య అనేసరికి ఫాస్టస్ ఉలిక్కిపడ్డాడు. అతడి ఉలికిపాటుని వేరేవిధంగా అర్థం చేసుకున్న ఇన్‌స్పెక్టరు, "మీరేమీ కంగారుపడకండి. కేవలం ఎదుటి గదిలో మీరున్నారు కాబట్టి ఫార్మల్‌గా మిమ్మల్ని ప్రశ్నించటానికి వచ్చాం. అయిదు నిముషాల్లో పని ముగించుకుని వెళ్ళిపోతాను" అన్నాడు.

అతడు వినటం లేదు. ఆత్మహత్య అన్న దగ్గిరే అతడి ఆలోచనలు పరిభ్రమిస్తున్నాయి.

"ఒకప్పుడు బాగా డబ్బున్నవాడు అతడు భార్యతోసహా ఈ హోటల్‌లో దిగాడు. కొంత ఆస్తి భార్య పేరున వుంది. అతడికి విపరీతంగా తాగే అలవాటుంది. తన ఆస్తంతా తాగుడికి ఖర్చుపెట్టాడు. అలాగే గానీ తాగుడు కొనసాగిస్తే చచ్చిపోతాడనీ డాక్టర్లు చెప్పటంతో అతడి భార్య అతడిని అనుక్షణం కనిపెట్టుకుంటూ కట్టడి చేసింది. డ్రింక్ లేకపోయిన ఇరిటేషన్‌తో అతడు ఆత్మహత్య చేసుకున్నాడు... నిన్నరాత్రి ఇది జరిగింది.

ఫాస్టస్ మనసులోంచి పెద్ద బరువు దించినట్టయింది.

"అతడిని చంపే అవసరం ఎవరికీలేదు. ఆస్తి కారణమా అంటే అతడిపేరన అదీలేదు. అదీగాక అతడి భార్య చాలా మంచిదని మకు తెలిసింది. చాలా సింపిల్ ఆత్మహత్య కేసు. పోతే నిన్న అతడి మానసిక ప్రవర్తన ఎలా ఉన్నదన్నది రికార్డు చేసుకోవాలి సర్. నిన్న అతడుగానీ మిమ్మల్ని కలిసాడా?"

ఫాస్టస్ ఆలోచించాడు అబద్ధం చెప్పటం ఎందుకు? తరువాత ఏ వెయిటర్ అన్నా అతడు తన గదిలోకి రావటం చూసానని చెపితే కష్టం.

"నిన్న నా గదికి వచ్చాడు" అన్నాడు

ఇన్‌స్పెక్టర్ వ్రాసుకున్నాడు. "దేనికి సర్"

"ఏదైనా డ్రింక్ వుంటే ఇమ్మని-"

ఇన్‌స్పెక్టర్ మంచి పాయింటు పట్టుకున్నట్టుగా "నేను చెప్పాను కదుసార్. ఈ మందుకి అలవాటుపడ్డ వాళ్ళకి ఒక నీతీ నియమం అంటూ వుండవు. ఫారినర్ అని కూడా చూడకుండా వచ్చి అడుక్కున్నాడన్న మాట" అన్నాడు. ఫాస్టస్ మాట్లాడలేదు.

దాదాపు పావుగంటసేపు ప్రశ్నలువేసి రిపోర్టు వ్రాసుకుని ఇన్‌స్పెక్టర్ వెళ్ళిపోయాడు.

ఫాస్టస్‌కి చిన్నపిల్లాడిలా ఆనందంతో గంతులు వేయాలనిపించింది. ఆ ముసలి ప్రొఫెసరు తన జీవితంలో ఎన్నడూ అంత టెన్షన్ అనుభవించలేదు. అన్నిటికన్నా

ఆనందకరమైన విషయం ఏమిటంటే, అమాయకురాలైన ఆ స్త్రీ ఇందులో అనవసరంగా దోషి కాలేదు.

అది !

6

ప్రొద్దున్న పదింటికి 'అతడు'వచ్చి తలుపు తట్టే సమయానికి ఫాస్టస్ తయారై వున్నాడు.

"గుడ్మార్నింగ్" అంటూ లోపలికి వచ్చాడు అతడు..."రాత్రి బాగా నిద్ర పట్టిందా?"

ఫాస్టస్ తలూపి, అప్రయత్నంగా నవ్వాడు.



"ఏమిటి ఈ రోజు చాలా ఉత్సాహంగా ఉన్నట్టు కనపడుతున్నారు"

"ఏం లేదే"

"మా యీ ప్రాంతం మీకు బాగా నచ్చినట్టుంది."

"చాలా నచ్చింది. ఇక్కడ ప్రమాదాలు వెంట్రుక వాసివరకూ వచ్చి తప్పిపోతాయనుకుంటా"

"ఏం అలా అడిగారు?''

"ఏం లేదు."

"ఇక్కడ ప్రమాదాలు వెంట్రుక వాసివరకూ రావుగానీ, నిజమైన కష్టాలు లేవు కాబట్టి మా ప్రజలు వెంట్రుకంత ప్రమాదాన్ని చూసి కూడా ఏనుగంత ఊహించుకుని భయపడతారు,"

"అంటే?''

"అంటే టాంక్‌బండ్ బద్దలైందని రూమరువొస్తే గోల్కొండ ఎక్కేవరకూ మనసు కుదుట పడకపోవటమన్నమాట."

ఫాస్టస్ విపరీతంగా నవ్వాడు. ఆగి, తల్చుకుని మళ్ళీ నవ్వాడు. నవ్వుతూనే

తవి మాటలు అర్థం చేసుకున్నట్టు అన్నాడు "దేశంలో బాగా శాంతి నెలకొని న్నప్పుడు ఆ 'శాంతి' తమకి ఎంత సుఖాన్నిస్తుందోదాన్ని తామెంతగా దుర్వినియోగ ర్చుకుంటున్నామో ప్రజలు గుర్తించరు."

'అవును' అనుకున్నాడు అతడు మనసులో.

ఏ అమెరికన్ బాంబరో రష్యన్ మిసైలో నగరపు నడిబొడ్డున బాంబు స్తే అప్పుడు అర్థమవుతుంది మా ప్రజలకి. అసలు కష్టమంటే ఏమిటో...చెమ లు పెక్కుతుంటూ మాట్నీ క్యూల్లో నిలబడ్డ బిగుతు పంట్లంగాళ్ళూ, ఫంక్షనొస్తే లు పట్టుచీరెల ప్రదర్శన చేద్దామనుకునే ఆడవాళ్ళూ, గోనెసంచుల్లో సామాను ద్దుకుని, పిల్లల్ని వీపు వెనుక కట్టుకుని ప్రాణభయంతో ఒకచోటునుంచి మరొక టుకి వలస వెళ్ళవలసి వచ్చినప్పుడు అప్పుడు అర్థమవుతుంది శాంతి విలువ. ంతే మనిషిని సోమరిని చేస్తుంది. దేశం ఒక కొరియాగా మారినప్పుడు, శం ఒక క్యూబా అయినప్పుడు ఆ హిరోషిమా శిథిలాల్లోంచి పునర్నిర్మిస్తేతప్ప దేశం బాగుపడదు.

అతడి ఆలోచనని చెదురుస్తూఫాస్టస్, "టాంక్‌బండ్ అంటే గుర్తొచ్చింది. మనం రీక్ష ప్రారంభించవలసిన మొదటి ప్రదేశం అదేగా" అన్నాడు.

"అవును. బయల్దేరదామా? అందుకే వచ్చాను"

ఇద్దరూ హోటల్ మెట్లు దిగుతూంటే అతడు అన్నాడు. "మనం ఇప్పుడు చూడ యే ఈ టాంక్‌బండ్ నీళ్లు తాగటానికి పనికిరావు. కానీ ఈ సిటీ ప్రభావం చుట్టు క్కల చాలా 'బావుల' మీద వుంది. ఈ ప్రదేశాల్లో బీదవాళ్లు చాలామంది ఈ ంతుల నీళ్ళే తాగుతారు. ఇదిగాక మలేరియా, ఫైలేరియా మొదలైన వ్యాధులు రావ ానికి కారణం కూడా ఈ సాగర్‌లోకి వచ్చి చేరే మురికినీరే..."

ఫాస్టస్ తలూపాడు. ఇద్దరూ పోర్టికోలోకి వచ్చారు.

ఎదురుగా ఎయిర్‌కండిషన్డ్ కాంటెస్సా మెరుస్తూంది.

"రండి."


ఇద్దరూ కూర్చున్నారు. అతడు డ్రైవ్ చేయసాగాడు.

"నీ కారెందుకు? ప్రభుత్వం కారు పంపరా?"

కారణం అతడికీ తెలీదు. ప్రభుత్వపు రెడ్‌టేపిజం గురించి చెప్పటం ఇష్టంలేక "ఈ రోజు అందరూ హడావుడిగా వున్నారు. ప్రెసిడెంట్ నగరానికి వస్తున్నాడు" అన్నాడు.

కారు టాంక్ బండ్ వైపు వెళుతూంది. అతడు ఫాస్టస్‌కి ఒక పుస్తకం ఇస్తూ "మా లిమ్నాలజీ డిపార్ట్‌మెంటు వాళ్ళు తయారుచేసిన రిపోర్టు ఇది" అన్నాడు. ఫాస్టస్ దాన్ని తీసుకుని ఒకసారి తిరగేసేడు. క్షణాల్లో అతడి మొహం సీరియస్ అయింది. మరింత శ్రద్ధతో దాన్ని చదవసాగాడు.

ఆ తరువాత వాళ్ళు టాంక్‌బండ్ పరిసరాల్ని, మిగతా వాటిని చూస్తున్నంత



సేపూ అతడు గంభీరంగానే వున్నాడు.

తిరిగి వస్తూంటే ఫాస్టస్ అతడితో అన్నాడు, "ప్రపంచం మొత్తం మీదా వాతావరణ కాలుష్యం, నీటి కాలుష్యం విపరీతంగా పెరిగిపోతున్న మాట నిజమే. కానీ నీటికి సంబంధించినంత వరకూ చాలా దేశాలు శ్రద్ధ తీసుకుంటున్నాయి ఈ రిపోర్టు చదువుతూవుంటేనే వళ్ళు గగుర్పొడుస్తూంది, ఈ స్టాటిస్టిక్సేగానీ నిజమైతే దీన్ని పరిశీలించటానికి విదేశాల నుంచి నేను రానక్కర్లేదు. మీరే యుద్ధ ప్రాతిపదికమీద దీన్ని ఎదుర్కోవలసినంత దారుణంగా వుంది పరిస్థితి. మీరు ఎందుకు ఇంతకాలం ఏ చర్యా తీసుకోలేదు?"

"ఎందుకంటే-మా ఆస్పత్రులలో రోగులు పెరగటంవల్ల మా ఓట్లకిగానీ, రాజకీయ పార్టీలకుగానీ వెంటనే వచ్చే ఇబ్బంది ఏదీ లేదు కాబట్టి"

కొంచెం సేపు నిశ్శబ్దం.

"నేను మీ ప్రెసిడెంట్‌ని కలుసుకోవాలి" ఉన్నట్టుండి అన్నాడు ఫాస్టస్.

అతడు డ్రైవ్ చేస్తూనే తల తిప్పి, "ఎందుకు" అని అడిగాడు ఆశ్చర్యంగా.

"నీటికన్నా ఎక్కువగా కలుషితమైపోయిన ఈ రాజకీయ నాయకులతో లాభం లేదు. ప్రెసిడెంటే స్వయంగా పూనుకోవాలి. కనీసం ఈ ఒక్క నగరపు నీటినీ నేను సూచించిన పద్ధతులతో సంస్కరించమని చెపుతాను. దాంతో ఆస్పత్రికొచ్చే మామూలు రోగుల సంఖ్య నిశ్చయంగా సగానికి సగం తగ్గిపోతుంది. నాకా నమ్మకం ఉంది. దాంతో ప్రజలకి దీని అవసరం తెలిసి, అంచెలంచెలుగా మిగతా పట్టణాలకి ఈ పద్ధతుల్ని వ్యాప్తి చేయాలని వాళ్ళే వత్తిడి తీసుకు వస్తారు...."

"తీసుకురారు"

"ఎందుకు తీసుకురారు?" ఆశ్చర్యంగా అడిగాడు ఫాస్టస్. వాళ్ళకారు ఆగి

పోయింది వరుసగా ముందు ఆటో రిక్షాలూ, బస్సులూ వున్నాయి.

"ఏమైంది?"

"ట్రాఫిక్ జామ్!" అన్నాడతను. నగరంలో కెల్లా విశాలమైన రోడ్లు తాటిక్స్. కానీ ఇది అత్యంత ఇరుగ్గా వుండేది సాగర్ టాకీస్ దగ్గిర! మనం ఇప్పుడు అక్కడే వున్నాం. మన ముందు ఆగి వున్నది సిటీబస్! రోడ్డు ఇరుగ్గా వున్నచోట బస్స్టాపు పెట్టకూడదన్నది తలలో మెదడున్న ఎవడైనా ఊహించగలిగే చిన్న విషయం. దాదాపు పది సంవత్సరాల నుంచీ ఈ బస్ స్టాపు ఇక్కడే వుంది. పావుగంటసేపు ఇలా ట్రాఫిక్ జామ్‌లో నిలబడతారుగానీ, ఈ విశాలమైన రోడ్డులో బస్స్టాపుని ఒక వెయ్యి గజాలు ముందుకి జరపటం వల్ల ఈ ఇబ్బందిని అధిగమించవచ్చునని ఒకరికీ తోచదు. ఇది ఇక్కడే కాదు. మా యీ దివ్యమైన నగరంలో సంగం టాకీసు దగ్గిరా ముషీరాబాదు దగ్గిరా కూడా చూడవచ్చు కానీ తనకేదైనా లాభం వుంటే తప్ప ఏ నాయకుడూ దీని గురించి పట్టించుకోడు."

తన మొదటి ప్రశ్నకు సమాధానం దొరికినట్టు, ఫాస్టస్ నెమ్మదిగా అన్నాడు- "ఇప్పుడర్థమైంది ప్రజలు మంచినీటి గురించి ప్రభుత్వం మీద ఎందుకు ఒత్తిడి తీసుకు రారో."

ఇద్దరూ కొంచెం సేపు మౌనంగా వున్నారు అంతలో అతడన్నాడు- "మీరు ముఖ్యమంత్రి ఆహ్వానం మీద విదేశాల నుంచి వచ్చారు. ఎంతో సానుభూతితో ఇక్కడి పరిస్థితిని దేశాధినేత దృష్టికి తీసుకెళ్ళాలను కుంటున్నారు. మనం ఆయన్ని కలుసుకునే ప్రయత్నం చేయటంలో తప్పులేదు. అపాయింట్‌మెంట్ దొరుకుతుందేమో చూస్తాను" అని ఆఫీసు దగ్గర కారాపాడు. ఇద్దరూ లోపలకు వెళ్ళారు. సింహానికి చెయ్యవలసిన పని చెప్పి "కూర్చోండి" అన్నాడు.

ఎంతో ఖరీదైన వస్తువులతో అందంగా అలంకరించబడి వున్న ఆ హాలుని చూస్తూ ఫాస్టస్ ఆశ్చర్యపోయారు. కేవలం టేబిల్ మీదున్న ఆష్ట్రే ఒక్కటే కొన్ని వేలు ఖరీదు చేస్తుంది.

"మీ తండ్రి ఏం చేస్తుంటారు?"

"చెయ్యటమా?- ఏమీ చెయ్యరు?"

ఫాస్టస్ ఆశ్చర్యంగా, "మరింత ఖరీదైన వస్తువులూ-ఆస్థి...." అన్నాడు.

ఈ దేశంలో ఏమీ పని చెయ్యని వాళ్ళ దగ్గరే ఎక్కువ ఆస్థి, డబ్బు వుంటాయి డాక్టర్ ఫాస్టస్-అందామని, మళ్ళీ ఎందుకో వూరుకున్నాడు. మాటమార్చి, "మనం చెబితే ప్రెసిడెంట్ వినవచ్చు, మన ఆశయం మంచిది కాబట్టి మీరన్నట్టు యుద్ధ ప్రాతిపదికమీద దీన్ని ఎదుర్కోటానికి దేశంలో పలుచోట్ల ఈ కార్యక్రమం మొదలు పెట్టవచ్చు." అన్నాడు.

"ఆయనకి తప్పకుండా మన ప్రతిపాదన నచ్చుతుంది అని నేననుకుంటున్నాను, ఇది రాష్ట్ర సమస్య కాదు. దేశ సమస్య! దేశ ప్రజల సమస్య తీర్చటంపట్ల ప్రెసిడెంట్ కన్నా ఎక్కువ ఉత్సాహం మరొకరికి వుంటుందని నేననుకోను."

అంతలో సింహం వచ్చాడు. "సారీబాస్! ప్రెసిడెంట్ రేసెస్‌కోసం వచ్చారట. టైమ్ వుండదు" అన్నాడు.

"రేసెస్‌కోసం ప్రెసిడెంట్ రావటం ఏమిటి?"

"అవును. రేసులో గెల్చిన గుర్రానికి మాదేశంలో ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా ఢిల్లీ నుంచి వచ్చి స్వయంగా బహుమతి ఇస్తారు. మీ దేశం సంగతి నాకు తెలీదు" అన్నాడు సింహం వ్యంగ్యంగా.

"గుర్రాలకీ గాడిదలకీ బహుమతులు ఇవ్వటంకన్నా ప్రెసిడెంట్‌కి మంచినీటి సమస్య..." అంటూన్న అతడి మాటలు కట్‌చేసి, "పోనీ ఆ తరువాత ప్రోగ్రాం ఏమిటి?" అని అడిగాడు ఫాస్టస్.



"అయ్యా! ఆ తరువాత ఆయన ఒక సినిమా చూస్తారు." నాటకఫక్కీలో అన్నాడు సింహం.

ఫాస్టస్ అదిరిపడ్డాడు "సినిమా? హైదరాబాద్ వచ్చి ప్రెసిడెంట్ సినిమా చూడటం ఏమిటి?"

"అయ్యా! ప్రస్తుతం దేశం దృష్టి మొత్తం ఈ సమస్యమీదే కేంద్రీకరింపబడివుందండీ! ఈ సినిమా విషయంలో ప్రొడ్యూసర్లూ, సెన్సార్‌వాళ్లూ హోరాహోరీ దెబ్బలాడుకుంటున్నారు."

"దేనిగురించి—"

"పాయింట్ ఆఫ్ డిస్ప్యూట్, హీరోయిన్ వేసుకున్న జాకెట్టు గురించి అండీ!"

"జాకెట్టు గురించా?"

"చిత్తం! ఆ హీరోయిను తన మెడకు మూడు అంగుళాలు క్రిందగా వేసిన జాకెట్టు పట్ల సెన్సారు వాళ్ళు తీవ్రమయిన అభ్యంతరం చెప్పారు. ప్రొడ్యూసర్లు కోర్టుకి వెళ్ళారు."

"కోర్టు ఏం చెప్పింది?"

"హీరోయిన్ బీదదీ కాబట్టి తక్కువ గుడ్డతో జాకెట్టు వేసుకోవడంలో తప్పు లేదని చెప్పిందండీ హైకోర్టు"

"దానిమీద సెన్సార్ వాళ్లు సుప్రీంకోర్టుకి వెళ్ళారా?"

"మరి వెళ్ళక తప్పుతుందా అండీ? వెళ్ళారు."

"సుప్రీంకోర్టు ఏమంది?"

"రెండున్నర అంగుళాలయితే ఫర్వాలేదు గానీ, మరీ మూడు అంగుళాలయితే సాంస్కృతికంగా దేశం పతనమయిపోతుందని జడ్జిమెంటు ఇచ్చిందండీ."

"మైగాడ్. అయినా ఇంతగొడవ ఎందుకూ ఆ కొద్దిసీన్లూ కట్ చేస్తే పోలా?"

"అమ్మమ్మ! ఆ జాకెట్టేనండి సినిమాకి ప్రాణం. అందుకే ప్రొడ్యూసర్లు పార్లమెంటుకి అర్జీ పెట్టుకున్నారు పార్లమెంట్ ఒక కమిటీని వేసింది. దానికి ప్రెసిడెంట్ ఈ సినిమాచూసి తన నిర్ణయాన్ని తెలియచేస్తారు."

"ఇంత చిన్న విషయం కోసం అమూల్యమయిన సమయం వృథా చేసుకుంటాడా ప్రెసిడెంట్" అతడు కల్పించుకుంటూ అన్నాడు.

"ఇంతకన్నా చిన్న విషయాలకోసంకూడా గతంలో మనం చాలా టైమ్ వేస్టు చేసుకున్నామండీ! తన పేపర్లో వ్రాసుకునే ఒకరిని అరెస్టుచేసి అసెంబ్లీకి తీసుకురావాలా వద్దా అని ప్రభుత్వమూ సుప్రీంకోర్టూ హోరాహోరీ కొట్టుకుంటూంటే నోట్లో వేలేసుకొని చప్పరిస్తూ ఆ వార్తలే చదివి, ఆ పేపరు బిజినెస్సే పెంచాము తప్ప, ఇంత చిన్న అతిస్వల్పమైన విషయంకోసం ఎన్ని అసెంబ్లీ-అవర్స్, ఎన్ని కోర్టు-అవర్స్, ఎన్ని పోలీస్-కమిషనర్ అవర్స్ వేస్ట్ అయినవి అని ఆలోచించ లేదండీ. ప్రజల డబ్బు ఎంత వృధాఅయిందీ లెఖ్ఖకట్టలేనండీ. తరువాత అందరం ఈ విషయం మర్చిపోయామనుకోండి, అది వేరేసంగతి-"

"ఊం ఇక చాల్లే..." అన్నాడు అతడు. ఇప్పటికే ఒక విదేశీయుడి దగ్గర మన గురించిన చాలా చెప్పాం అనుకుని...ఫాస్టస్‌వైపు తిరిగి, "మనం వెళ్దామా మళ్ళీ సాయంత్రం మనం మీరాలంటాంక్‌కి వెళ్ళాలి-"

ఫాస్టస్ తలూపాడు. ఆఫీసునుంచి అతడిని హోటల్ దగ్గిర దింపుతూ, "సాయంత్రం వస్తాను" అని అతడు వెళ్ళిపోయాడు. ఫాస్టస్ తనగది తాళం రూమ్ దగ్గిరే వుందని తెలుసుకుని, లిఫ్ట్ ఎక్కి తన అంతస్తుకి వెళ్ళాడు. కారిడార్‌లో నడిచి తన గది తలుపు తెరిచి, లోపల కూర్చుని వున్న వ్యక్తిని చూసి, స్థంభించిపోయాడు.


సిగరెట్ కాలుస్తూ ఏదో ఆలోచిస్తున్నాడు.

ఇన్‌స్పెక్టర్!

○ ○ ○ ○

ఫాస్టస్‌ని చూడగానే లేచి నిలబడి "గుడ్మార్నింగ్ ప్రొఫెసర్-" అన్నాడు నమ్రతగా. ఫాస్టస్ మొహం పాలిపోయింది.

కాళ్ళలో సత్తువపోయినట్టు కుర్చీలో కూలబడ్డాడు. అంతా అయిపోయిందనుకున్నాక,



ఇన్‌స్పెక్టర్ మళ్ళీ రావటంతో శరీరంలో శక్తినంతా ఎవరో లాగేసినట్టయింది.

"మా డి.యస్పీ మహా చాదస్తం మనిషి ప్రొఫెసర్" అన్నాడు ఇన్‌స్పెక్టర్ "అన్నీ అనుమానాలే... ఆత్మహత్య చేసుకునే మనిషి కణత దగ్గిర తుపాకీపెట్టి కాల్చుకుంటాడుగానీ, గుండెదగ్గిర ఎందుకు పెట్టుకుంటాడు—మళ్ళీ ఎంక్వాయిరీ చెయ్యి అన్నాడు. దాంతో ఇంకొకసారి రావల్సి వచ్చింది. సారీ."

"ఫర్వాలేదు" అన్నాడు ఫాస్టన్.

"రాత్రి ఆ భార్యాభర్తలు ఏమైనా ఘర్షణపడ్డట్టు మీకు వినవచ్చిందా?"

"లేదే. అయినా ఇవి సౌండ్ ప్రూఫ్ గదులుకదా!"

"ఔనుకదూ... ఔనౌను...కేవలం రిపోర్టు కోసమే" అంటూ నవ్వాడు... ఫాస్టన్ నవ్వలేదు. ఇంతలో కాఫీ వచ్చింది.

"సారీ ప్రొఫెసర్. మీరు రావటం ఆలస్యం అవుతుందేమోనని స్వతంత్ర్యం తీసుకుని నేనే ఒక కాఫీకి ఆర్డరిచ్చుకున్నాను."

"ఇట్సాల్‌రైట్"

ఇన్‌స్పెక్టర్ కాఫీ అందుకుంటూ వెయిటర్‌తో, "ఏవయ్యా. ఇంత ఖరీదైన హోటల్లోకూడా ప్రతీది శుభ్రంగా వుంచరా?" అని అడిగాడు. వెయిటర్ భయపడుతూ, "ఏమైందిసార్" అన్నాడు.

"ఈ తివాచీ చూడు. టామోటా సాస్ పడ్డట్టుంది."

వెయిటర్ నాలుక్కర్చుకుని "వెంటనే శుభ్రం చేయిస్తాను సార్" అన్నాడు

వెళ్ళిపోతూ.

ఫాస్టస్ గుండె ఆగి, తిరిగి కొట్టుకోవటం ప్రారంభించింది. కాఫీ కప్పు బల్ల మీద పెట్టి, ఇన్‌స్పెక్టర్ లేచి "వెళ్ళొస్తాను సార్" అన్నాడు. అతడెలా తలూపాడో అతడికే తెలీదు. ఇన్‌స్పెక్టర్ వెళ్ళిపోయాడు. రిస్ట్‌వాచి శబ్దం ఆ నిశ్శబ్దంలో తన గుండెలమీద కొడుతున్నట్టు ఫీలయ్యాడు ఫాస్టస్. ఆ గదిలో ఒంటరితనం అమితంగా భయపెట్టసాగింది. ఎదురుగా తివాచీమీద రక్తం మరక నెమ్మదిగా ఆ గదంతా పాకుతున్న భావన కలిగింది. క్రమక్రమంగా అది తనని ఆక్రమిస్తున్నట్టు అనిపించింది. పక్కమీద పడుకుని కళ్ళు మూసుకోవటానికి ప్రయత్నించాడు. అదే మరక. లేచి కూర్చున్నాడు. అదే మరక. భయంతో వణికాడు.

వెయిటర్ రాలేదు. ఆ రోజే కాదు రెండ్రోజులవరకూ దాని గురించి ఎవరూ రాలేదు. గుర్తు చేద్దామంటే ఎవరికైనా అనుమానం వస్తుందేమోనని భయం.

ఆ రెండ్రోజులూ ఫాస్టస్ ఏమీ పని చేయలేకపోయాడు. వాటర్ రిపోర్టులు చదువుతున్నాడే తప్ప ఏమీ తలకెక్కటం లేదు. మూడోరోజు ఇన్‌స్పెక్టర్ మళ్ళీ వచ్చాడు. రాగానే యథావిధిగా క్షమాపణలు చెప్పుకుని అడిగాడు.

"అతడికిగానీ నెపోలియన్ బ్రాందీ మీరిచ్చారా?" అని అడిగాడు.

"అ...అవును ఏం?"

"ఏంలేదు. ఈ రోజే పోస్ట్‌మార్టం రిపోర్ట్ వచ్చింది అతడి కడుపునిండా బ్రాందీ వుంది. కాబట్టి అతడు ఆత్మహత్య చేసుకున్నది డ్రింక్ లేకపోవటంవల్ల వచ్చిన ఫ్రస్ట్రేషన్‌తో కాదు-ఇంకేదో కారణం అయివుంటుంది...ఏవిటో అది? ఆ బ్రాందీ మీరిచ్చిందేనా కాదా అని కనుక్కుని రమ్మన్నాడు ప్చ్....మా డియస్పీ నిజంగా చంపుతున్నాడు సార్ ...వెళ్ళొస్తాను" అంటూ లేచాడు.

అతడు వెళ్ళాక మిగిలిన నిశ్శబ్దం ఈసారి మరీ భయంకరంగా తోచింది. దానికన్నా ముఖ్యంగా కార్పెట్‌మీద ఎండిపోయిన రక్తం మరక.

ఇక లాభం లేదనుకుని. తనే దాన్ని శుభ్రం చేయటానికి పూనుకున్నాడు. గది తలుపు బోల్టు వేసివచ్చి బాత్‌రూమ్‌లోంచి బాల్చీ, సోప్ వాటర్ తీసుకున్నాడు. బ్రష్‌తో సహా వచ్చి మోకాళ్ళమీద కూర్చుని నీళ్ళతో తడిచేయబోతూ ఉండగా ఫోన్ మ్రోగింది.

వెళ్ళి అందుకుని "హల్లో" అన్నాడు.

"మీరు అంత శ్రమపడనవసరంలేదు డాక్టర్ ఫాస్టస్. మా వాళ్ళే వచ్చి గది శుభ్రం చేస్తారు." తాపీగా వినిపించింది అట్నుంచి.


ఫాస్టస్ అదిరిపడి ఫోన్ వంక చూశాడు. పడిపోబోతున్న రిసీవర్‌ని అతి కష్టం మీద పట్టుకుని, వణుకుతున్న కంఠంతో "మీరెవరు?" అని అడగాడు.

"హోటల్ యజమాన్యం తరపున మాట్లాడుతున్నాం ఫాస్టస్! ఎయిర్ కండిషనర్ వేపు చూడండి...గుడ్ ఇప్పుడు మీరు మా వైపు చుస్తున్నారు,"

[illegible]

"చాలామంది డబ్బున్నవాళ్ళు-చాలామంది డబ్బున్న వాళ్ళ భార్యలూ ఇక్కడ కలుసుకుంటారు డాక్టర్. అందుకే ఎందుకైనా మంచిదని ఈ హోటలు గదుల్లో కన్సీల్డు కెమేరాలు పెట్టి వుంచాం. మీకూ ఆమెకూ మధ్య ఏదో రాసకేళి జరుగుతుంది. సరదాగా వీడియో రికార్డింగ్ చేద్దామనుకుంటే అది హత్యలోకి దారి తీసింది. దురదృష్టవశాత్తూ ఆ హత్య మీ గదిలో ఒక మూల జరిగింది. మా కెమేరా కేవలం "పక్క" మీదకే ఫోకస్ చేయబడి వుందాయె! అందుకే మరింత పకడ్బందీగా, మీరు బాల్చీ పట్టుకొచ్చేవరకూ ఆగవలసి వచ్చింది. అది రక్తం మరక అని మీకు తెలుసు అన్నది ఇప్పుడు కాసెట్‌లో ముద్రితమై పోయింది. మీరిందులో పూర్తిగా ఇరుక్కుపోయారు డాక్టర్" అంటూ ఆగింది అవతలి స్వరం. చాలాసేపటివరకూ మాట్లాడలేదు.

నిశ్శబ్దాన్ని చీలుస్తూ "ఇప్పుడు మీకేం కావాలి" అన్నాడు ఫాస్టస్. అతడి కంఠం నూతిలోంచి వచ్చినట్టు హీనంగా వుంది.



"చాలా డబ్బున్నవాళ్ళు, బాగా కొవ్వెక్కిన ఆడవాళ్ళు ఇందులో చిక్కుకుంటూ ఉంటారు డాక్టర్! వాళ్ళు ఇచ్చే దానితో పోల్చుకుంటే, విదేశాలనుంచీ వచ్చిన మీరు మాకేమి ఇవ్వగలరు? అలాగే భర్తపోయిన ఆమెనుంచి మేము ఏమి ఆశించగలం?"

"మరి ఇదంతా ఎందుకు" అడిగాడు ఫాస్టస్ అయోమయంగా.

"ఎందుకో మాకూ తెలీదు. మా తెలుగులో ఒక సామెత వుంది. తీగె లాగితే డొంక కదిలిందని. అలా. ఏదో బ్లాక్‌మెయిలింగ్ కోసం మేము ఏర్పర్చుకున్న ఈ వలలో మీరు అనవసరంగా వచ్చిపడ్డారు. మా తెలుగులో మరొక సామెతకూడావుంది. శివునాజ్ఞ లేనిదే చీమైనా కుట్టదని. కాబట్టి ఇదంతా ఎందుకు జరిగిందో మాకు తెలీదు. మీరున్న కాలంలో మీ అవసరం మా కేదయినా వస్తుందనుకోండి. అది చేసిపెడుదురు గానీ...లేదా హాయిగా మీదేశం వెళ్ళిపోదురుగాని, మా పిల్లలకి మీరు వెళ్ళిపోయాక ఈ వీడియో కాసెట్ వేసి చూపిస్తే వాళ్ళు ఆనందిస్తారు....హత్యని ఆత్మహత్యగా నోట్ చేసుకుని ఫైల్ క్లోజ్ చేసిన మా దేశపు పోలీసు డిపార్టుమెంట్ సామర్థ్యాన్ని కళ్ళారా చూసి..." ఫోన్ కట్టయింది.

అది కాదని ఫాస్టస్‌కి తెలుసు...ఏదోవుంది! ఏ కారణమూ లేకపోతే ఈపని

చేయరు. ఏమిటది?

—ఆరోజునుంచీ అతడికి నిద్ర కరువైంది. చీమ చిటుక్కుమన్నా ఉలిక్కిపడటం ప్రారంభించాడు. ఏ క్షణం తిరిగి ఇన్‌స్పెక్టర్ వస్తాడో అని భయపడసాగాడు. దేనిమీదా దృష్టి నిలవటంలేదు. ఏ క్షణం ఆ కాసెట్, "సరదాగా" పోలీసు డిపార్టుమెంటుకి అందజేయబడినా తన పని ఆఖరు. ఒక్క హత్యేకాదు-హత్యని దాచిపెట్టినందుకుకూడా శిక్ష! తప్పించుకోపటం అసాధ్యం. ఆత్మరక్షణార్థం అంటే ఎవరూ నమ్మరు. ఎలా...? ఏం చెయ్యాలి....?

మరో రెండు రోజులు గడిచాయి. రిపోర్టు పూర్తిచేసి అందించవలసిన రోజు దగ్గిర పడుతూంది. ఇంతవరకూ అసలు ఏమీ మొదలేపెట్టలేదు. ఏం వ్రాద్దామనుకున్నా ముందు ఈ ఆలోచనలే వచ్చి ముసురుకుంటున్నాయి. ఏం జరుగుతుందో తెలియటం లేదు...ఏమీ తెలియకుండా గడపటంలేదు. రెండోది నరకం! దీన్నించి తననెవరు రక్షించగలరు?

ఫాసన్‌కి అకస్మాత్తుగా 'అతడు' జ్ఞాపకం వచ్చాడు. అతడి మాటలు గుర్తొచ్చాయి...*నా తండ్రి జి కే.కి చాలా పరపతి వుంది. కోట్లకోట్ల డబ్బు మూలుగుతూ ఉండడంతో పోలీస్ డిపార్ట్‌మెంటునుంచి ఎక్స్‌యిజుదాకా ఇలాటివి తెచ్చి ఇచ్చి సావనీర్లకోసం చందాలు వసూలు చేసుకుపోతారు*—

దేశంకాని దేశంలో తనని రక్షించగల ఏకైక వ్యక్తి "అతడే"

—ఈ ఆలోచన వచ్చాక అతడు ఎంతో రిలాక్స్‌డ్‌గా ఫీలయ్యాడు,

ఆ సాయంత్రం మామూలుగానే అతడు వచ్చాడు. కొంచెంసేపు మామూలు సంభాషణ అయ్యాక ఫాస్టన్ తటపటాయిస్తూ "నువ్వు నాకో సాయం చేయాలి-" అన్నాడు. అతడో క్షణం ఆశ్చర్యపోయి. "ష్యూర్...చెప్పండి" అన్నాడు సర్దుకుంటూ.


ఫాస్టన్ మాట్లాడలేదు. చెపుదామావద్దా అని కొట్టుమిట్టాడుతూ కొంచెంసేపు వూరుకుని తరువాత ఒక నిర్ణయానికి వచ్చినట్టు చెప్పటం ప్రారంభించాడు. ఒకసారి మొదలు పెట్టాక అదే ప్రవాహంలా వచ్చింది, తను ఇందులో ఎలా ఇరుక్కున్నదీ, ఇన్నాళ్ళూ తను అనుభవించిన మానసిక వ్యథ-అన్నీ వివరించాడు. అంతాచెప్పి. "వాళ్ళు నా నుంచి ఏం ఆశిస్తున్నారో తెలీదు—ఒక వేళ డబ్బే అయితే...." ఫాస్టన్ బాధగా అన్నాడు. "అది నా దగ్గిర లేదు"

అతడు వినటంలేదు. ఫాస్టన్ బాధని అర్థం చేసుకుని నేనున్నానని ఓదార్చే ప్రయత్నంకూడా చేయలేదు. అతడికి బాధ పడటం తెలీదు. బాధని ఎదుర్కోవటమే తెలుసు, ఫాస్టన్ చెపుతున్నంతసేపూ ఆలోచిస్తూనే వున్నాడు తప్ప అతడి ఫీలింగ్స్ చూడటంలేదు.

" ఈ గదులు సౌండ్ ప్రూఫ్‌లు కదా"

"అవును."

"మరి మీరు ఆ గదిలోంచి బయటకి వచ్చేసమయానికి ఇన్‌స్పెక్టర్ లోపలికి



ఎలా రాగలిగాడు? అంత తొందరగా అతడి కీ విషయం ఎలా తెలిసింది?"

ఫాస్టస్ నిశ్చేష్టుడయ్యాడు. తను ఈ విషయం గురించి ఆలోచించలేదు..... ఈ లోపులో అతడు బయటకు నడిచాడు. వరుసగా రెండు మూడు గదుల తలుపులు, తన దగ్గిరవున్న తాళం చెవుల "గుచ్ఛ"తో తీసాడు, విషన్‌కన్నా వేగంగా అతడి వేళ్లు కదిలి, ఆ హోటల్ రూమ్స్ తలపుల్ని తీయటాన్ని ఫాస్టస్ ఆశ్చర్యంతో చూడసాగాడు

మూడు నాలుగు గదులు చూశాక తిరిగి వస్తూంటే అతనన్నాడు "కేవలం మీ ఒక్క గదికే కెమేరా అమర్చబడింది. బ్లాక్‌మెయిలర్ మీకు ఫోన్లో చెప్పినట్టు హోటల్లో ప్రతి గదికీ కాదు."

ఫాస్టస్‌కి తల తిరుగుతున్నట్టు అనిపించింది. అర్థంకాని అయోమయంతో, "ఇది–ఇదంతా ఎందుకు?" అని అడిగాడు.

అతడు వినటంలేదు. ఆలోచిస్తున్నాడు.

"నేను హత్య చేస్తున్నప్పుడు ఇలా ఫోటోలు తీసినను...."

ఫాస్టస్ మాటల్ని కట్ చేస్తూ" ఆమె ఎలా వుంది–వర్ణించగలరా?" అని అడిగాడు అతడు.

ఫాస్టస్ ఆమె రూపురేఖలు చెప్పాడు. వింటూన్న కొద్దీ అతడి మొహం కఠినంగా మారింది. పళ్లుకొరుకుతూ "...తారకేశ్వరి" అన్నాడు. అతడి కంఠం చిత్రంగా ధ్వనించింది. ఫాస్టస్ చెయ్యి పట్టుకుని "నాతో రండి" అన్నాడు

"ఎక్కడికి?"

"చెప్తాను" అతడి కళ్ళలో అదోలాటి కసి కనిపిస్తూంది. ఫాస్టస్‌కే భయం

వేసింది.

....అతడు కారు డ్రైవ్‌చేస్తున్న విధానం చేస్తూంటే అదే ఆఖరి రోజు అని పించింది. కారు విమానంలా దూసుకుపోయి ఒక బంగళాముందు ఆగింది.

కారుచూసి గేటు తీయబోయిన గూర్ఖా "కారులో మనిషి" ని చూసి చప్పున మూసెయ్యబోయాడు.

అతడి చేతిలో పిస్టల్ మెరుస్తూంది!

గూర్ఖా మపునంగా తలుపుతెరిచాడు. కారు పోర్టికోలో ఆగింది ఇద్దరూదిగిమెట్లె క్కారు. హాలు నిర్మానుష్యంగా వుంది. అతడు పైకి నడిచాడు. వెనుకే ఫాస్టస్ అతడి కిదంతా ఏదో కలలాగా వుంది.

మెట్లు దిగి క్రిందికి రాబోతూన్న నౌఖరు వీళ్ళని చూసి అరవబోయి అతడి చేతితో పిస్టల్ చూసి అవాక్కయి మౌనం వహించాడు. ఇద్దరూ కారిడోర్‌లోంచి ముందుకు నడిచారు.

గది కిటికీ దగ్గిర నిలబడి తను లోపలికి చూడకుండా. ఫాస్టస్‌తో "చూడండి" అన్నాడు.

తెరిచివున్న కిటికీ తలుపు సందుల్లోంచి లోపలికి చూసిన ఫాస్టస్ తన జీవి తంలో ఎప్పుడూ కలగనంత షాక్ తిన్నాడు. ఎదుటి దృశ్యం కలా నిజమా అన్న భ్రమ కలిగిస్తూంది

వారంరోజుల క్రితం తన కళ్ళ ముందే కూలిపోయిన ఆ తాగుబోతు భర్త పంచె లాల్చీతో శృంగారి పురుషుడిలా పక్కమీద వెల్లకిలా పడుకుని వున్నాడు. భర్త మరణంతో బొట్టు చెరిపేసుకుని కన్నీరు మున్నీరుగా రోదించిన ఆమె, అతడికి తమలపాకులు చుట్టి అందిస్తూంది.

"రండి" అన్నాడు అతడు అక్కడపని అయిపోయినట్టు.

ఫాస్టస్ ఇంకా షాక్‌నుంచి తెరుకోలేదు. 'ఆ...ఆమె ఎవరు?" అని అడిగాడు.

"నాతో సమానంగా ఎత్తులు వేయగల ఒకే ఒక స్త్రీ...తారకేశ్వరి."

"అతడు?"

"ఆమె భర్త లాంటివాడు. ఆమే అతడిని వుంచుకుందో అతడే ఆమెని వుంచు కున్నాడో తెలీదు కానీ మొత్తం మీద ఇద్దరూ కలిసి దేశాన్ని దోచుకుంటూ వుంటారు."


"అతడి పేరేమిటి? ఏం చేస్తూ వుంటాడు?"

"ఏమీ చెయ్యడు. కానీ అన్నీ చేస్తాడు. ముఖ్యంగా రాజకీయం. ఈ రాష్ట్రపు రాజకీయాన్నీ, దేశపు రాజకీయాల్నీ గుప్పెట్లో పెట్టుకుని ఆడిస్తూన్న ముగ్గురిలో- అతడు ఒకడు. మీ ముందు ఇంత గొప్పగా నాటకం ఆడిన అతడిపేరు—

వంక చెక్కా రామ్మూర్తి"

○ ○ ○ ○ ○

"డాక్టర్ ఫాస్టస్..." అన్నాడతడు. "ఏదో యాదృచ్ఛికంగా ఇదంతా జరగ లేదు. మీరు హోటల్‌లో ఏ రూమ్‌లో దిగుతారు అన్న దగ్గిర్నుంచీ ప్లాన్‌వేసి మిమ్మ



ల్నించుతో ఇరికించారు. రామ్మూర్తి ఇంత గొప్పగా ప్లాన్ వేస్తాడు అని నేను ముంద
ఊహించకపోవటం నా తప్పు"

"కానీ నన్నెందుకిలా– "

"చెప్తాను...ఈ రోజు సాయంత్రం మీరు ముఖ్యమంత్రికి రిపోర్టు ఇవ్వాలి, ఈ రామ్మూర్తి మీతో పెట్టబోయే బేరం ఏమిటంటే-నీళ్ళలో కలిపే 'డి-ఆలమ్' అన్న మందు చాలా అపాయకరమైందని మీరు రిపోర్ట్‌లో సూచించాలి. అది కలుపుతే మరింత ప్రమాదం అని వ్రాయాలి"

"దానివల్ల అతడికేం లాభం?"

"అతడికి లాభం లేకపోయినా లోహియాకి నష్టం! ఈ ముగ్గురిలో లోహియ ఒకడు...చెప్పానుగా-ఈ ముగ్గురూ ఒకరినొకరు రాక్షసుల్లా పీక్కు తినటాని ఎప్పుడూ చూస్తూవుంటారని...డి-ఆలమ్ ఫాక్టరి లోహియాది. మీరిచ్చే రిపోర్టుతో అతడు నాశనం అవుతాడు"

"ఈ యుద్ధంలో మూడోవాడెవడు"

అతడు తాపీగా "నా తండ్రి–జి. కె.... జి. కృష్ణమూర్తి" అన్నాడు.

ఒక్కొక్కటి ఒకొక్క బాంబులా తగుల్తోంది ఫాస్టన్‌కి. అర్థంచేసుకోవటాని చాలా టైమ్ పట్టింది. దగ్గిరగా వచ్చి అతడి చేతులు పట్టుకుని "నా కంతా అయో మయంగా ఉంది" అన్నాడు. "-నేనేం చెయ్యను?"

"మీరు మీ రిపోర్టు ఇవ్వండి డాక్టర్ ఫాస్టన్."

"వారం రోజులుగా నా మనసు మనసులో లేదు. అసలేమీ నా బుర్ర కెక్క లేదు. ఏ పనిమీద మీ ప్రభుత్వం నన్ను ఇక్కడికి పిలిపించిందో ఆ పని అస జరగలేదు. ఇక సాయంత్రం లోపులో ఏం రిపోర్ట్ ఇవ్వను..." అంటూ ఏదో స్ఫురించిన వాడిలా "అన్నట్టు నువ్వు లిమ్నాలజీ మనిషివేగా. పైగా నీకిక్కడి వా వరణమంతా బాగా తెలుసు. ఆ రిపోర్టు నువ్వే ఇవ్వు. నేను సంతకం పెడతాను.. నేను చేస్తున్నది తప్పు అని నాకు తెలుసు. కానీ ఈ పరిస్థితుల్లో ఇంకో మార్గంలేదు"

"నేనివ్వబోయే రిపోర్టు మిమ్మల్ని మరింత ఇబ్బందిలో పడేస్తుంది డాక్టర్"

"ఎందుకని?"

"నేను లోహియా తాలూకు మనిషిని కాబట్టి"

"మైగాడ్...మైగాడ్..." అంటూ గొణిగాడు హేస్టన్ "ఈరోజు నాకు షా... ...తోంది"

అతడు మాట్లాడలేదు.

"ఇప్పుడు జి.కె. కొడుకు సంటాప్ లోహియా మనిషి సంటాప్-"

అతడు చెప్పటం ప్రారంభించాడు, చెల్లెలి ఫోటోలతో లోహియా తన తండ్రిని వశవర్తికి తేవటం దగ్గర్నుంచి, తను లిమ్నాలజీలో డాక్టరేట్ సంపాదించటంవరకూ చెప్పాడు.

"నిజానికి మీ పక్కనే వుండి లోహియాకి కావలసిన విధంగా రిపోర్టు సంపాదించి పెట్టటమే నా ఆశయం. ఇవిగో ఈ రెండు రిపోర్టులూ చూడండి. ఒకటి మా లిమ్నాలజీ డిపార్టుమెంటు వాళ్ళు ఇచ్చింది. దీని ఆధారంగా మనం పరిశోధనలు సాగించాలి. ఇదిగో ఇది రెండో రిపోర్టు. లోహియా తయారుచేసింది. డి-ఆమ్ తప్ప మానవ జాతిని రక్షించేది మరొకటి లేదని ఈ రిపోర్టు ఉవాచ. దీని మీద మీ చేత సంతకం పెట్టించుకోవటం కోసమే ఇన్నాళ్ళూ మీవెంట ఉన్నాను. కానీ నాకన్నా నాగేశ్వరి పెద్ద ఎత్తు వేస్తుందని నేను ఊహించలేదు." అతడు ఆగాడు. కిటికీలోంచి చాలాసేపు బయటకు చూసేడు. నెమ్మదిగా వెనుదిరిగి అన్నాడు.

"కానీ ఇప్పుడు అనిపిస్తుంది ప్రజల భవిష్యత్తుతో, ప్రజల ఆరోగ్యంతో ఆడుకునే అధికారం మనకేముంది?"

ఒక నిశ్చయానికి వచ్చినట్టు అతడి స్వరం స్ఫుటంగా పలికింది.


"మీరు ఉన్న యదార్థాన్ని ఉన్నట్టుగానే రిపోర్టు ఇవ్వండి డాక్టర్! ఒక లిమ్నాలజీ ప్రొఫెసర్‌గా, మీ అభిప్రాయాన్ని నిర్మొహమాటంగా చెప్పండి." అతడు ఆగాడు-"దీనివల్ల నా తండ్రి మండిపడతాడు. లోహియా పగ తీర్చుకుంటాడు. ఇక నాగేశ్వరి సంగతైతే చెప్పనవసరంలేదు...అయినా-అయినాసరే మీరు మామూలుగానే రిపోర్ట్ ఇవ్వండి."

"నాకర్థం కాని విషయం ఒకటి మిగిలిపోయింది."

"అడగండి డాక్టర్"

"శత్రుగృహంలోకి అంతలా దుసుకుపోయిన నిన్ను వాళ్ళేమీ చెయ్యలేదేం?"

అతడు జేబులోంచి పిస్టల్ తీశాడు. "మా అండర్‌గ్రౌండ్ ప్రపంచాన్ని ఈ మూడంగుళాల వస్తువు శాసిస్తుంది ప్రొఫెసర్! నాకు ఏదైనా అపాయం జరిగిందని తెలిసిన మరుక్షణం నా అసిస్టెంట్ రాబోట్-రాబోట్‌వరకూ ఎందరు-వాడి శత్రువుల్ని ఖండ ఖండాలుగా నరికివేస్తారు. మీకు చదరంగం ఆట తెలుసా? రాజు చావడు. కేవలం బంట్లని చంపుతుంటారు. ఇక్కడ కూడా అదే జరుగుతుంది. మీరు మీ పనిలో నిమగ్నమవండి డాక్టర్. సాయంత్రానికి రిపోర్టు కావాలి అది ఏదైనాసరే



"ప్రజలకి మంచి జరగటం కోసం-"

ఫాస్టస్ అతడి దగ్గరకి వచ్చి ఆర్ద్రమైన కళ్ళతో చూసాడు. "-దేశం కాని దేశంలో ఒక మారుమూల ప్రదేశంలో ప్రజలకోసం, తన నగరంకోసం, రాష్ట్రం కోసం దేశంకోసం నిజాయితీగా తపించే ఒక మనిషిని కలుసుకుంటానని, నేను బయల్దేరినప్పుడు ఊహించలేదు. దీనివల్ల నువ్వు ఎన్ని కష్టాల్లో ఇరుక్కుంటావో, రాక్షసులకన్నా భయంకరమైన ఎంతమందికి మరెంత శత్రువ్వి అవుతావో నేను ఊహించగలను. నీనుంచి నాకు స్ఫూర్తి కలుగుతోంది. అదే స్ఫూర్తితో సాయంత్రానికి రిపోర్టు తయారు చేస్తాను. నీ ప్రజలకి మేలు కలిగేలా-" ఆవేశంగా అన్నాడు. "ఆ అనాలిసిస్ కాగితాలన్నీ ఇక్కడ పెట్టి వెళ్ళు."

అతడు తలూపి, "సాయంత్రం ప్రెస్‌మీట్ ఏర్పాటు చేస్తాను. ముఖ్యమంత్రికి మీ రిపోర్టు ఇచ్చేముందు ముఖ్యమైన పాయింట్లు ప్రెస్‌కి చెబుదురుగాని, సోదర్... ఇంకెవరూ ఆ రిపోర్టుని మార్చలేరు" అని అక్కణ్నుంచి వెళ్ళిపోయాడు.

ం ం ం ం

అయిదుగంటలు కావొస్తోంది.

అదే హోటల్లో...

మీటింగ్ హాల్ రిపోర్టర్లతో కిటకిటలాడుతోంది.

ముఖ్యమంత్రి ఇంకా ఇంటినుంచి బయల్దేరలేదు.

అయిదవటానికి పావుగంట ఉందనగా లోహియా కారువచ్చి ఆగింది. గుమ్మం దగ్గర నిలబడివున్న 'అతని' చూసి లోహియా, మరెవరూ గమనించకుండా నవ్వేడు. పని పూర్తి అయిందా అన్న ప్రశ్న వుంది ఆ నవ్వులో. అతడు నవ్వలేదు.

రాబోట్‌వైపు చూసేడు. ఒకవేళ రిపోర్టులో "డి-ఆలమ్" నిజంగా ప్రమాదకరమైందని తేలితే ఆ ఆవేశంలో బి. పి. ఎక్కువై లోహియా అక్కడికక్కడే అతడిని కాల్చెయ్యకుండా రాబోట్ సిద్ధంగా ఉన్నాడు.

4 : 49 కి జి కే. కారు దిగాడు. కొడుకువైపు, ఫోటోలు తీసుకున్నావా అన్నట్టు చూసాడు. అతడు తండ్రికి లోపలికి వెళ్ళటానికి దారి చూపించాడు.

అయిదుకి ఇంకా అయిదు నిముషాలు ఉందనగా ముఖ్యమంత్రి ఇంటినుంచి బయలుదేరినట్టు కబురొచ్చింది. ఆఖరి నిముషంవరకూ తనని తన పనిలో వదిలిపెట్టమని ఫాస్టస్ కోరాడు.

ప్రెస్ సర్కిల్స్‌లో చాలా ఉద్వేగం కనపడుతూంది. లోహియా. జి. కె., ఒకే మీటింగ్‌కి రావటం... అంతా హడావుడిగా వుంది

అయిదవటానికి ఇంకొక్క నిముషం వుంది.

అతడు లిఫ్ట్ ఎక్కి ఫాస్టస్ దగ్గిరకి వెళ్ళాడు.

"ముఖ్యమంత్రి వస్తున్నారు ప్రొఫెసర్. మీరు కూడా వస్తారా" అన్నాడు.

ఫాస్టస్ మాట్లాడలేదు.

అతడు దగ్గరికి వెళ్ళి "డాక్టర్ ఫాస్టస్" అని పిలిచాడు. జవాబులేదు. భుజం మీద చెయ్యివేసి ఇంకొకసారి పిలవబోతూ ఉండగా.
ఫాస్టస్ ముందుకి తూలిపోయాడు. అతడి వీపులో కత్తి దిగబడి వుంది. ప్రాణంపోయి చాలా సేపు అయింది.

బల్లమీద రిపోర్టు కాగితాలు లేవు.

ఒక అయిదు రూపాయల స్టాంపు పేపర్ వుంది.

"ఈ హత్య చేసింది నేనే" అని దానిమీద వ్రాసి వుంది. కింద బొటన వేలిముద్ర వుంది. అది చాలదన్నట్టు దానిమీద పూర్తి సంతకం కూడా వుంది.

"వంకచెక్కు రామూర్తి" అని.

....

అప్పుడు అతడు పెట్టిన కేకకి ఆ గది గోడలు కదిలాయి. ఎటువంటి పరిస్థితుల్లోనైనా చెదరకుండా, సీరియస్‌గా ఉండే అతడు ఆ క్షణం రాక్షసుడే అయ్యాడు.

అప్రయత్నంగా ఆ స్టాంపు పేపరు వెనకవైపు చూసేడు.

చిన్న అక్షరాలతో *"చదరంగంలో చచ్చేది పావులే. రాజులు కాదు-తారకేశ్వరి"* అని వ్రాసి వుంది.


అతడు దాన్ని తీసుకుని మెట్లు దిగాడు.

ఇంతకుముందంత ఆవేశం లేదు.

అవును. చదరంగంలో చచ్చేది పావులే. ఏ పావుని చంపాలి?

(ఇంకా వుంది)


నువ్వు నేనూ కలిసి
నింగిలో నీడల్లా
నీడలో నిదురలా
— శివరాజు



యర్రంశెట్టి శాయి

గుప్తులనాటి కాలాన్ని స్వర్ణ యుగమన్నారు చరిత్ర రాసిన రచయితలు. అలాగే ప్రస్తుత కాలాన్ని "ప్రకటనలు లేక పబ్లిసిటీ యుగం" గా మనం మొఖమాటం లేకుండా చెప్పుకోవచ్చు. రచయితలు రాసేయవచ్చు. మరికొంతకాలం పోతే ఈ వ్యాపార ప్రకటనలు ఏ పద్ధతి కొస్తాయో ఎవరయినా తేలిగ్గా ఊహించుకోవచ్చు.


ఆనాడు మన నిర్భయ్‌నగర్ కాలనీ లైఫ్ ఇదిగో ఇలా వుంటుంది! ఇక చదవండి!

o o o

నేనూ, శాయిరామ్, రంగారెడ్డి, జనార్ధన్ కలిసి ఆఫీస్‌కెళ్ళడానికని బయల్దేరి బస్‌స్టాప్ దగ్గర కొచ్చాము. అక్కడ రష్ చాలా ఎక్కువగా ఉంది.

"అబ్బ! రష్ బాగా ఉందే?" అన్నాడు శాయిరామ్.

అనటమే ఆలస్యం ఓ వ్యక్తి మా వెనుక నుంచి సర్రున ముందుకి దూసుకొచ్చాడు. "అవున్సార్ రష్! ఎక్కడ చూచినా రష్! ఎటు చూచినా రష్!



హ్యూమరాలజీ - 18


రైళ్ళల్లో, బస్సుల్లో, షిప్పుల్లో, విమానల్లో, రోడ్లమీదా. ఆఫీసుల్లోనూ అంతా రష్! అన్నీ రష్! అంచేత మీరూ నేడే వాడండి రష్! కమ్మని కమనీయమయిన కూల్ డ్రింక్ పౌడర్ రష్! రాటీస్లకూ, ప్రొటీస్లకూ తెగ తాగండి రష్ పౌడర్‌తో చేసిన పానీయం. ఒక పాకెట్ రష్ పౌడర్ - ఎనిమిది బిందెల నీళ్ళను కమ్మని రసమయరసంగా మార్చేస్తుంది ఆ బిందెల మందికి సరిపోతుంది. ఎవరికిసార్ రష్ కూల్ డ్రింక్ పౌడర్?" అంటూ తన బాగ్ లో నుంచి రష్ పాకెట్లు తీసి మాకివ్వబోయాడతను.

"మాకొద్దు నాయనా!" అన్నాడు రంగారెడ్డి షాక్‌నుంచి తేరుకుని.

"అదెమిటిసార్! రష్ బాగా ఉండదే అని మీరనుకోవడం నేను వినలేదనుకున్నారా?"

అతనిని వదిలించుకునేసరికి పావుగంట పట్టింది-మా.తలో,

మా మధ్యకు ఏదో ఉరుకు దూరినట్లు



పించింది.

ఆ అరుపులు విని రంగారెడ్డి ఉప్పున కేకవేసి అవతలివేపుకి ఒక్క గెంతు గెంతాడు ఆ గెంతుకు అటు పక్కగా నిలబడ్డ ఓ ముసలాయన అటువేపు నిలబడ్డ ఇద్దరు స్త్రీలమీద పడ్డాడు. వాళ్ళ కింద చతికిలబడుతూ ముసలాయన కాళ్ళు తొక్కారు. ఆ కాళ్ళ ఓనరు "నాయనోయ్! నా కాళ్లు పచ్చడి అయిపోయాయ్ దేవుడో" అంటూ ఆ లావుపాటావిడను బూతులు తిట్టసాగాడు.

ఈ చైన్ రియాక్షన్ ఆ పక్క జరుగుతుండగానే నేనూ, సాయిరామ్ కలసి మా మధ్య కొచ్చిన ఆ జంతువేమిటా అని పరీక్షగా చూశాము,


దాని రంగుల బొచ్చులోనుంచి తెలుగు అక్షరాలు స్పష్టంగా కనబడుతున్నాయ్. "అత్త మొగుడే నా మొగుడు! నేడే చూడండి! అద్భుత సెంటిమెంటల్ చిత్రం! పద్మాలయ థియేటర్లలో నేడే విడుదల!" అని రాసి ఉంది.

ఆ జంతువు తోక మీద తారాగణం పేర్లున్నాయ్.

ఆ జంతువు నెమ్మదిగా మా దగ్గరకొచ్చి తోకాడించాకగానీ మాకు తెలీలేదు, అది కుక్క అని! అయితే అది కుక్క అని ఒకపట్టాన తెలీటంలేదు. మనిషి మొఖంలా ఉంది దాని మొఖానికి కూడా రంగులు పూసి ఆ రంగులతో ఆ సినిమాలోని హీరో మొఖం కనిపించేటట్లు చేశారు. అంచేత మేము కొంచెం కన్‌ఫ్యూజ్ అయ్యాము.

"ఇది కుక్కరా!" అన్నాడు జనార్దన్ రంగారెడ్డికి ధైర్యం చెప్తూ.

"అవునవును! ఇది కుక్కే! ఊరకుక్క ఈ మధ్య సినిమా కంపెనీ వాళ్ళు కుక్కలూ, పందుల మీదే రంగులేసి కొత్త పిక్చర్ల పబ్లిసిటీ ఇస్తున్నారు" అంటూ చెప్పాడో స్టూడెంట్!



ఇంతలో ఓ సిగరెట్ కంపెనీ వాన్ వచ్చి బస్‌స్టాప్ దగ్గర ఆగింది.

"మినిష్టర్ సిగరెట్లనే వాడండి! అయిదు సంవత్సరాలపాటు కాలుతూండే ఏకైక సిగరెట్లు-మినిష్టర్ సిగరెట్లు! ధారాళమయిన పొగకి నేడే వాడండి! మినిష్టర్ సిగరెట్లు!" ఇలా ఆ వాన్ అంతా బొమ్మలతోపాటు రాసి ఉంది.

ఆవాన్‌లోని వాళ్లు ఒగి మమ్మల్ని సిగరెట్లు ఎక్కడ కొనమంటారోనని మేము బాగా వెనక్కి జరిగి నిలబడ్డాము. అదృష్టవశాత్తు ఆ "వాన్" వెళ్ళిపోయింది.

అది వెళ్ళిపోగానే అప్పడాల వాన్ వచ్చింది మేము ఇంకొంచెం దూరం పరుగెత్తుకెళ్ళి నిలబడ్డాము. "ముద్దముద్దకీ మధ్య అప్పడం- మనిషి మనిషికీ మధ్య అప్పడం! నేడే వాడండి జుబేగా వారి అప్పడాలు! మనిషి శరీర పెరుగుదలకూ- ఆరోగ్యానికీ అవసరమైన ఇరవై ఎనిమిది రకాల ఖనిజాలతో తయారుచేయబడినాయ్ జుబేగా కంపెనీవారి అ ప్ప డా లూ!" ఆవాన్ కూడా వెళ్ళిపోయిందిగానీ-ఇంకా మా సెక్రటేరియట్ బస్ రాక పోయే సరికి చిరాకు పుట్టుకొచ్చింది. ఆ విష

● ఒకరైతు పొలం దున్నుతూ కిందపడి నడుం విరగొట్టుకున్నాడు. వెంటనే అతని కుక్క పరుగుతో దగ్గర్లోనే ఉన్న పట్నానికెళ్ళి ఓ డాక్టరుని వెంబడి పెట్టుకొచ్చింది.

"అబ్బ! ఎంత తెలివిగల కుక్క!" అన్నాడు పక్కనున్న రైతు.

"నా మొఖం తెలివిలే! అది తీసుకొచ్చిన డాక్టరు పశువులడాక్టరు."



యంగ్ ట్రైగా అందామంటే మళ్ళీ ఆ "ట్రైమ్ సెట్టర్" కంపెనీ తాలూకు పార్ట్ టైమ్ పెద్దమనిషి ఎక్కడ చుట్టుముడతాడోనని భయం!

కానీ ఆ విషయం మర్చిపోయిన శాయిరామ్ మాత్రం "ఇవాళ ఒక్క సెక్రటేరియేట్ బస్‌కూడా రావటంలేదేమిటి?" అన్నాడు చిరాకుగా.

మా పక్కనున్న చెక్కటోపీ సాయిబుగారు నవ్వారు.

"ఇప్పుడేగదండీ- సెక్రటేరియట్ బస్‌లు రెండు వెళ్ళాయ్!" అన్నాడతను.

మేము ఉలిక్కిపడ్డాము

"సెక్రటేరియట్ బస్‌లు వెళ్ళాయా?"

"అవునూ!"

"మేము ఇక్కడ నిలబడి అరగంటవుతోంది! మాకేం కన్పించలేదే!"

"ఇప్పుడే మీ కళ్ళముందే రెండు బస్‌లు వెళ్ళాయి కదండీ!"

"అప్పుడు వెళ్ళిన రెండు అప్పడాల కంపెనీ వాన్‌లు! వాటినే చూసి నువ్వు బస్ అనుకున్నావేమో!" అంటూ తిరగబడ్డాడు.

సాయిబుగారు రంగారెడ్డిని చాలా జాలిగా చూశారు.

"అవి అప్పడాల కంపెనీ వాన్‌లు కాదు నాయినా! ఆర్టీసీవారి సిటీ బస్‌లు!"

మాతోపాటు అక్కడున్న చాలామంది ఉలిక్కిపడ్డారు.

"అప్పడాల వాన్‌లు ఆర్టీసీబస్‌లా"

"అవును! నిన్న పేపర్లో వేశారు కదా చూళ్ళేదా?

"ఏమని?"

"ఇవాళటినుంచీ బస్‌లకు నంబర్లు-డెస్టినేషన్ పేర్లూ ఉండవ్! కేవలం వ్యాపార ప్రకటనల్ని బట్టే గుర్తుపట్టాలి!"

"అవును! నేను బ్లేడ్స్ కంపెనీ బస్ ఎక్కాలి!" అన్నాడు ఓ వ్యక్తి తన చేతిలోని డయిరీ తీసి తను వెళ్ళాల్సినచోట ఎదురుగ్గా ఉన్న ప్రకటన చూస్తూ.

"మేము సెక్రటేరియట్ కెళ్ళాలంటే ఏ బస్ ఎక్కాలండీ?" నేను ఆ పెద్ద మనిషిని వినయంగా అడిగాను.

అతను మళ్ళీ డయిరీ చూశాడు.

సెక్రటేరియట్ అని ఉన్నచోట అప్పడాల కంపెనీ అని ఉంది.

"అందుకేనయ్యా! నేను చెప్పింది! అప్పడాల కంపెనీదిమంచి రెండు బస్‌లు వెళ్ళాయి కదా!" నవ్వుతూ అన్నాడు సాయిబుగారు.

జనార్ధన్ ఆ పెద్దమనిషి నడిగి ఏవ్యాపార ప్రకటన బస్ ఎక్కడికెళ్ళుతుందో తన డయిరీలో రాసుకోసాగాడు.

ఈసారి బ్రాందీ బస్ వచ్చింది.

"బ్రాందీ-బ్రాందీ" అని అరిచాడు కండక్టర్ లోపల్నుంచీ!

"అండీ! పంజాగట్ట మీద నుంచీ వెళ్ళుతుందా?" ఒకావిడ అనుమానంగా అడిగింది.

"లేదమ్మా? విస్కీ బస్ పంజాగుట్ట మీద నుంచి వెళ్తుంది! బ్రాందీ బస్ కూడా అటే వెళ్ళుతుందిగానీ సందుల్లోనుంచి తిరిగి వెళ్ళుతుంది!"

"మరి బీరు బస్సో?"

"బీరు బస్ అంత దూరం వెళ్ళదు మాష్టారూ! ఖైరతాబాద్ దగ్గరే ఆగిపోతుంది!" అంటూ గంట కొట్టాడతను.

బస్ వెళ్ళిపోయింది. మరో పదినిమిషాల తర్వాత ఒడియాల బస్ వచ్చింది.

"అప్పడాలూ వడియాలూ ఒకటే జాతి కదా! ఇది సెక్రటేరియట్ దగ్గర కెళ్ళుతుందేమో" అన్నాడు జనార్ధన్ అనుమానంగా.

శాయిరామ్ కండక్టరే దగ్గరకెళ్ళి వివరం అడిగాడు.

"అప్పడాలువేరు, ఒడియాలు వేరుసార్! ఒడియాల బస్ లకిడీకాపూల్‌నుంచి మేహదీపట్నం పోతుంది-"


"లకిడీకాపూల్‌లో దిగి నడచి వెళ్దాంలే పదండి-ఇందులో వెళ్దాం!" అన్నాడు రంగారెడ్డి.

లోపల ఎక్కడ చూసినా ఒడియాల బొమ్మలే కనబడుతున్నాయి. కండక్టర్ మాత్రం చేగోడీల డిజైన్ ఉన్న యూనిఫారం వేసుకున్నాడు.

"మరేంలేదుసార్! ఒడియాల బస్ కండక్టరు రాలేదని నన్ను బుక్‌చేశారు" అన్నాడతను మా ఆశ్చర్యంచూసి చిరునవ్వు నవ్వి!

మా ముందు నిలబడ్డ ఓ కళ్ళజోడు పెద్దమనిషి ఒక్కసారి భీకరంగా అరిచాడు. బస్‌లోని వాళ్ళంతా అదిరిపడి లేచి నిలబడ్డారు. ఫుట్‌బోర్డ్‌మీద నిలబడ్డ కొంతమంది యాక్సిడెంట్ అయిందేమోనని కిందకు దూకేసారు.

"భయపడకండి సార్! మేడమ్! అశేష ఆంధ్ర లోకాన్ని అద్భుతమైన సస్పెన్స్‌తో, సరికొత్త కథలతో ఈబస్‌లాగా ఒళ్ళు గగుర్పొడిపించే మలుపులతో ఉర్రుతలూగిస్తున్న ఆంధ్రుల అభిమాన ప్రఖ్యాతరచయిత యండమూరి వీరేంద్రనాథ్‌గారి నవలలు ఎవరికి కావాలో ఇప్పుడే ఆర్డర్ బుక్ చేయండి సార్! ప్రతి నాలుగు నవలలు కొన్నవారికి ఓ నవల ఉచితంగా ఇవ్వబడుతుంది. అంతే కాదు దా మీద రచయిత ఆటోగ్రాఫ్



కూడా ఉంటుంది.

అంతేకాదు! ఆనవలలో ఓ తప్పు ఉంది. ఆ తప్పేమిటో కనుకొన్న మొదటి వెయ్యి మంది పాఠకులకు ఇంకో తప్పు కనుక్కునేందుకు "క్లూ" ఇవ్వబడుతుంది." అని మళ్ళీ భీకరంగా కేకవేశాడతను. ఈసారి అతని పక్కనే కూర్చున్న ఓ గర్భిణి స్త్రీ మూర్ఛపోయింది.

బస్ ట్రాఫిక్ జంక్షన్ దగ్గర ఆగింది. పోలీస్ చేతిలో కనబడుతున్న స్టాప్‌బోర్డు మీద "దోమ మార్కుగల పళ్ళపొడినే వాడండి!" అని రాసి ఉంది పెద్ద అక్షరాలతో. అడుగున చిన్న అక్షరాలతో "స్టాప్" అని ఉంది.

బస్‌దిగి సెక్రటేరియేట్‌కి పరుగెత్తాం. గేట్లమీద ఓ బిస్కెట్ కంపెనీవారి పెద్దపెద్ద హోర్డింగ్స్ కనబడుతున్నాయి.

"అదేమిటి—ఇక్కడ బిస్కెట్ కంపెనీ ఎప్పుడు పెట్టారు?" సెక్యూరిటీగార్డు నడిగాము ఆశ్చర్యంగా.

"ఇవాళ్టి నుంచే నండీ!"

"మరి సెక్రటరియేట్ ఏమయింది?"


"వెనుక రాత్రి కొత్తగా వేసిన పాకల్లో పెట్టారండీ!"

"ఎందుకలా?"

"బిస్కెట్‌కంపెనీవారికీ-గవర్నమెంట్ వారికి కుదిరిన ఓ ఒప్పందం ప్రకారం ఈ ఏర్పాట్లు జరిగాయండీ! దీనివల్ల గవర్నమెంట్‌కి ఏటా పదహారు లక్షల రూపాయలు లాభం వస్తుంది!" మేము వెనకవేపు నడిచి కొత్తగా పాకల్లో ఏర్పాటు చేసిన మా ఆఫీస్‌లో కూర్చున్నాము.

"ఇవాల్టినుంచి ఆఫీస్ డ్రాఫ్ట్‌లకు ఈ కాగితాలే వాడండి!" అంటూ ఓ తెల్ల కాగితాలకట్ట అందించాడు ప్యూను. కాగితం ఒకవేపే తెల్లగా ఉంది! రెండో వేపు వ్యాపార ప్రకటనలతో నిండి ఉంది.

"భూతమ్‌వారి ఎలక్ట్రిక్‌ఫ్యా... ఇప్పుడు దేశంలో 90శాతం ఉపయోగిస్తున్నారు



కనుక మీరు ఈ ఫాన్‌కాని శాతాన్ని పెంచండి!"

మిగతా కాగితమంతా రకరకాల ఫాన్ల బొమ్మలు–

లంచ్ టైమ్‌లో జనార్దన్ వచ్చాడు.

"సాయంత్రం రామ్‌కోటిలో మన సుప్రసన్నంగాడి సిస్టర్ మారేజ్ ఉందట మనల్నందరినీ రమ్మని మరీమరీ చెప్పాడు..." అన్నాడు.

ఆఫీసవగానే అందరం కలసి పెళ్ళికి బయల్దేరాం.

నాలుగడుగులు వేశామోలేదో మాముందు నడుస్తున్న వ్యక్తి హఠాత్తుగా ఆగిపోయి వెనక్కు తిరిగి మావేపు చూసి చిరునవ్వు నవ్వాడు.

"ఆహా! ఏం తెలుపు? మొఖం పగిలి పోయే తెలుపు!" అన్నాడు.

మేమంతా భయంగా వెనక్కు తగ్గాం!

"వాటీజ్ దట్?" ధైర్యం తెచ్చుకుని అడిగాడు జనార్దన్.

"అదేనండీ! అద్భుతమయిన తెలుపు. ఇంత తెల్లగా ఎలా వచ్చిందో తెలుసా?" ఇదేదో పిచ్చిఆసుపత్రినుంచి తప్పించుకొచ్చిన కేసు-తెలుస్తూనే ఉంది.

ఎందుకయినా మంచిదని రోడ్డుకి మరో పక్కకు పరుగెత్తాం! కానీ అతను మాకంటెముందు అక్కడికి చేరుకున్నాడు. "మిమ్మల్నే! ఎంత తెలుపు– మొఖం పగిలే తెలుపు!" అన్నాడు మళ్ళీ చిరునవ్వుతో.

ఇంక చేసేదిలేక "అవును!" అన్నాడు శాయిరామ్.

"చాలా మరీ ఎక్కువ తెలుపు!" అన్నాడు రెడ్డి

"ఇంత తెలుపు ఎలా వచ్చిందో చెప్పండి!" అన్నాడతను మళ్ళీనవ్వుతూ.

పోంకేముంది! మురికిపట్టిన పాతబట్టల్ని ఆ కంపెనీవారి వాషింగ్ పౌడర్ వాడి ఉండుపల్ల-" అన్నాడు శాయిరామ్ సిని హాల్లో వచ్చే ఓ వాషింగ్ పౌడర్ పల్లి పటి గుర్తు తెచ్చుకుని.

"ఛీ! మాది వాషింగ్‌పౌడర్ కాదు!"

"మరి!"

"చక్రివారి రెడీమేడ్ దుస్తులు! ఇంత తెల్లగా ఎలా వచ్చాయో తెలుసా? మురికిపట్టిన పాతబట్టలు పారేసి చక్రి వారి రెడీమేడ్ దుస్తులు కొన్నందువల్ల! మీరూ నేడే చక్రివారి దుస్తులు కొనండి! మొఖం పగిలే వెలుగుతో తిరగండి!"

"సరే తిరుగుతాం-మీరింక మమ్మల్ని వదుల్తే..."

అతను చిరునవ్వుతో మా చొక్కాలమీద చక్రివారి స్టిక్కర్‌లు అంటించి "థాంక్యూ" అంటూ వెళ్ళిపోయాడు.

ఆ స్టిక్కర్లు తీసేయడానికి మేము ఆ రోడ్ పక్కనే గంటసేపు కూర్చుని కష్టపడ్డా రాలేదు.

చేసేదిలేక అలాగే బస్‌స్టాపు కెళ్ళి నిల బడ్డాం.

బస్‌స్టాప్‌లో అంతవరకూ జెంటిల్మన్‌లాగా నిలబడ్డ ఓ వ్యక్తి గట్టిగా విరగ బడినవ్వాడు. అందరం ఇదేదో ఎ-సీ రియా బాపతేమో అనుకున్నాం గానీ కాదట "నేను మామూలు మనిషినను కుంటున్నారు కదా! కాదండీ! ప్రఖ్యాత రచయిత రామజోగ్! ఫలాన వారపత్రి కలో రాసే సీరియల్ నాదే! ఆ సీరి యల్ మీద మీరు రాసే ఓ మాంచి ఉత్త రానికి నేను 196 ఫోజులతో కనిపించే వీడియో కాసెట్ ఉచితం" అన్నాడు. ఆ రచయితని వదిలించుకుని పెళ్ళికివెళ్ళాం పెళ్ళిపందిరంతా సెంటు కంపెనీవాళ్ళ పోస్టర్లతో నిండి వుంది.

పెళ్ళికూతురుని వేదికమీద చూసి ఉలిక్కి పడ్డాం! ఆమె పక్కనే ఓ బోర్డు తగి లించి ఉంది

"ఈమె అంబికా వారి పెళ్ళికూతురు ఈమె ధరించిన దుస్తులన్నీ అంబికా సిల్క్ ఎంపోరియంలో లభిస్తాయ్ నేడే మీ పెళ్ళికీ, ఇతర రకాల పండగలకూ మా అంబికా సిల్క్ ఎంపోరియంనే సందర్శించండి-ఇట్లు-అంబికా సిల్క్ ఎంపోరియం - బాలక్‌స్ట్రీట్ - కోఠి-"

వెంటనే మేము సుదర్శన్‌ని పక్కకు పిలిచాం

"ఇదేమిటి ఆ బోర్డు..."

"ఇవాళ్టినుంచి అందరూ ఇట్లాగే చేస్తు న్నార్లే! ఆ బోర్డు పెళ్లి రోజంతా అలా

● ఏ ఆడపిల్ల కనిపించినా కళ్ళప్పగించేసే భర్తారావుతో సినిమాకు బయల్దేరింది భార్యామణి.

"తీరా తెరమీద జయసుధను చూసి నాకు జయసుధేకావాలి ! నువ్వు వద్దు పో ! అని అనరుకదా ?" సినిమా ప్రారంభమయే ముందు అను మానంగా భర్తనడిగిందామె.

"ఛఛ! నిన్ను బొమ్మని ఎందుకంటానే ! నువ్వు స్పేరులో ఉండా గాని!" జాలిగా అన్నాడు భర్తారావ్!

ఉన్నందుకుగాను ఆ సిల్క్ ఎంపోరియం వాళ్ళు ఓ పట్టుచీర ఫ్రీగా ఇస్తున్నారు. కరువు రోజుల్లో అదీ ఓ లాభమే కదా?" మరి కాసేపట్లో పెళ్ళికొడుకుని తీసుకొచ్చారు. అతని నోట్లో రెండుగజాల పొడుగున్న చుట్ట ఉంది. గుప్పు గుప్పున పొగ వదులుతున్నాడతను. నెత్తిమీద మెరుస్తోన్న కిరీటం ఒకటి! దానిమీద రంగు రంగులతో మెరుస్తోన్న అక్షరాలు!

"రాబందుమార్క్ చుట్టల పెళ్ళికొడుకు! పెళ్లినాటిరాత్రి ప్రతి పెళ్లికొడుక్కి ఆనందం కలిగించేవి రెండే రెండు— అందమైన పెళ్ళికూతురు-రాబందు మార్క్‌వారి పొడుగాటి కింగ్‌సైజ్ చుట్ట!"

"మరి పెళ్లికొడుక్కి అది తగిలించుకున్నందుకు ఆ చుట్టల కంపెనీవాళ్ళు ఏమిస్తారు?" అడిగాడు రెడ్డి అనుమానంగా.

"ఓ సూట్ బహుకరిస్తారు! ఈ కరువు రోజుల్లో మరి అది కొనాలంటే కష్టమే కదా" అన్నాడు సుదర్శనం.

అక్కడినుంచి మా కాలనీ కెళ్ళడానికి ఏ బస్ ఎక్కాలా అని డయిరీ చూశాడు శాయిరామ్. టెలివిజన్ కంపెనీల బస్ ఎక్కాలని రాసి ఉందందులో.

అరగంటసేపు ఎదురుచూసినా టెలివిజన్ కాదుగదా రేడియో బస్ కూడా రాలేదు. ఇక లాభం లేదని ఆటో ఎక్కాం. నలుగురం-కొంత ఎక్స్‌ట్రాఛార్జ్ ఇచ్చేట్టు మాట్లాడి.

కొంతదూరం వెళ్ళాక ఆటోడ్రైవర్ వెనక్కి తిరిగి "సుఖమైన బసకూ, సొంత ఇంటివసతులకూ-హోటల్ ఛత్రపతిలోనే దిగండి! అనురాగంతో మిమ్మల్ని సేవిస్తుంది హోటల్ ఛత్రపతి" అన్నాడు చిరునవ్వుతో.

మాకేం అర్థంకాలేదు. ఏదో చెప్పబోయి ఏదో చెప్పాడేమోలే అని సరిపెట్టుకున్నాం!

ఇంకాస్త దూరం వెళ్ళాక మళ్లీ వెనక్కి తిరిగి మళ్ళీ అదే మాట్లాడాడు.

"వీడెవడో పిచ్చాడులాగున్నాడు! మనం ఆటో దూకి పారిపోవడం మంచిది" అన్నాడు రంగారెడ్డి అనుమానంగా.

ఎలాగోలా ప్రాణాలు బిగపట్టుకుని కూర్చున్నాం కాలనీచేరేవరకూ! కాలనీలో దిగి ఛార్జి చెల్లించగానే మళ్ళీ మొదలు పెట్టాడు వాడు. సుఖమైన బసకూ—

● అచ్చం ఒకటిగా కనిపించే కవల సోదరులిద్దరు బార్‌కెళ్ళి విస్కీ ఆర్డర్ చేశారు. వాళ్ళకెదురుగ్గా, అప్పటికే బాటిల్ ఖాళీ చేసిన వ్యక్తి, వాళ్ళను చూశాక కాసేపు మళ్ళీ మళ్ళీ కళ్ళు నులుముకుని చూసి చివరకు మరో బాటిల్ ఆర్డర్ చేశాడు.

కవల సోదరుల్లో ఒకతను ఆ వ్యక్తి అవస్థ చూసి జాలిపడి "మేము ఒక్కటిగా కనబడుతున్నామని మీరూరికే హైరాన పడుతున్నట్లున్నారు— మేము కవల పిల్లలం లెండి! అన్నాడు చిరునవ్వుతో.

ఆ వ్యక్తి మరింత ఆశ్చర్యపోయాడు—

"ఏమిటి? మీ నలుగురూ కవల పిల్లలేనా?"

సొంత ఇంటివస్తువులకూ - హోటల్ ఛత్రపతిలోనే దిగండి! అనురాగంతో మిమ్మల్ని సేవిస్తుంది హోటల్ ఛత్రపతి" అన్నాడు మళ్ళీ!

"ఆ హోటల్ పేరెందుకు చెప్తున్నావ్?" అడిగాడు రెడ్డి అనుమానంగా.

"అలా చెప్తే వాళ్ళు నాకు డబ్బు ఇస్తారండీ! ప్రతిపాసింజర్‌కి పబ్లిసిటీ చేస్తూండాలి నేను. మర్చిపోకండి! అనురాగంతో మిమ్మల్ని సేవిస్తుంది హోటల్ ఛత్రపతి" అటూ కాలనీదగ్గరకూడి మీటర్‌ఛార్జిమీద ఎక్స్‌ట్రా తీసుకుని వెళ్ళిపోయాడతను

మేము ఎపకింటికి వాళ్ళు చేరుకున్నాము. తీరా మా యింటి ముందు తలుపులకు అడ్డంగా పెద్ద బోర్డులు కనిపించినయి. వాటిమీద పెద్ద తాటికాయంత అక్షరాలు. అక్షరాల మధ్యలో నుంచి ఇంట్లో కెళ్ళ డానికి చిన్న తలుపులు రెండు కనబడుతున్నాయి.

"సువేరా గాస్ స్టవ్‌లు— కూరగాయలను కసిగా తరిగే ఏకైక గాస్ స్టవ్ సువేరా! "గా" అనే అక్షరం మధ్య నుంచి దూరి వెళ్ళి లోపలకు వెళ్ళే సరికి మా ఆవిడ ఆనందంగా గులాబ్ జామున్ తింటోంది.

'బయట అడ్డంగా ఆబోర్డు ఎవరు పెట్టారు' చిరాకుగా అడిగాను.

"అయ్యో! అదేంటండీ! వాళ్ళ బోర్డులు మన కాలనీలో అందరిళ్ళకు ముందు తగిలించారుగా!"

"అదేనేనడిగేది! ఎందుకు పెట్టారు అని"

"అవి అలా పెట్టనిచ్చినందుకు మనకు పెద్ద గులాబ్ జామ్ పాకెట్ ఉచితంగా ఇచ్చారండీ! అలా నెలకొకటి ఇస్తారట!"

పిల్లలు ఆనందంగా గులాబ్ జామ్ తింటుంటే చూసి ఏమీ మాట్లాడలేక పోయాను. ఆ బోర్డులో నుంచి 'గా' అనే అక్షరం మధ్య నుంచే వెళ్ళటం. రెండుమూడు సార్లు ప్రాక్టీస్ చేశాను!

రాత్రి పది గంటలకు కాలనీ బయట ఎవరో అరుస్తూండటం వినిపించి కిటికీ తెరిచి చూశాను

శ్యాంప్రలావ్‌గారు, వాళ్ళావిడతో సహా కాలనీ అంతా తిరుగుతూ "రాత్రిళ్ళ పడు పనే ముందు— మీరందరూ "వేపిక్స్" సేవించండి అలసటను పోగొట్టి, ఆత్రుతను లేపగొడుతుంది. మర్చిపోకండి "వేపిక్స్-వేపిక్స్-వేపిక్స్" అని అరుస్తున్నారు.

నాకు అర్థమయింది. ఆ కంపెనీవారు శ్యామప్రలావ్ ద్వారా చేయిస్తున్న మరో పబ్లిసిటీ వ్యవహారం ఇది.


నిద్రపోవడానికి ఉపక్రమించి లైటార్పు బోయేసరికి ఎదురుగ్గా గోడ మీద పెద్ద వెల్తురు కనిపించి అదిరిపడి లేచి కూర్చున్నాను.

"నిరోధ్ వాడండి! సర్వకాల సర్వావస్థలయందు ఉపయోగపడుతుంది నిరోధ్!" అని చెప్తోంది అమ్మాయి గోడ మీద నిలబడి.

ఆ తర్వాత తక్షణ మాయమయి పోయింది.

ఆ తరువాత నేను నిద్రకుపక్రమించాను. అర్థరాత్రి మా ఆవిడ నన్ను భయం భయంగా లేపింది. లేచి "ఏమిటి సంగతి" అని అడిగాను.

"చవపండి వెంటనే చవవంతి. హ్యామ రాజీ! మీ జీర్ణశక్తి అభివృద్ధికి హ్యామ రాజీ" అంటున్నారండీ అంది కళ్ళ నీళ్ళు పెట్టుకుంటూ.



ఎన్నిసార్లు తిన్నా యింకా,యింకా
తినాలనిపిస్తుంది
CRANE
SUGANDHI SUPARI
CRANE
BETEL NUT POWDER
SPECIAL
TASTES COOL AND NICE
ENJOYED BY
MILLIONS OF PEOPLE
25P
క్రేన్
వక్కపొడి
దీనికి సాటి మరొకటి లేదు.

ప్రతాప రవిశంకర్

వలను మింగిన చేప



గది తలుపులు తెరిచి లోపలకు వెళుతున్నప్పుడు వచ్చాడు అతను. అతనంటే పెద్దమనిషి కాదు. పదకొండేళ్ళ వాడు. వాడి పేరు సూర్యం. సెవెంత్ క్లాసు చదువుతున్నాడు.

రమక్క ఇప్పుడు మీ ఇంట్లో ఉందా!" అడిగాను వాడిని.

"లేదు. ఇంతకు ముందే ఇంటికి వెళ్ళిపోయింది. ఎందుకు?" అనగిగాడు వాడు అదోలా చూస్తూ.

"నేనో వారపత్రిక ఇస్తాను. దాన్ని రమకు ఇస్తావా?"

"ఇవ్వండి. ఇప్పుడే ఇచ్చి వస్తాను"

వెంటనే టేబిల్ సొరుగులోంచి ఓ వారపత్రికను తీసి దానిమీద నా పూర్తిపేరు రాసి వాడికి ఇచ్చాను. దానితోపాటు చందమామన్ను కూడా ఇచ్చి "రేపు ఉదయం దీని నువ్వు తప్పకుండా ఇవ్వాలి. ఇక ఈ పత్రికలో నేను రాసిన ఓ కథఉందని రమకు చెప్పు" అన్నాను

తలవూపి వాడు సంతోషంతో బయటకు ఒక్క పరుగు తీశాడు.

నాకూ్కడా సంతోషమనిపించింది ఆ వారం ఓ వార పత్రికలో నేను రాసిన కథ అచ్చయ్యింది. ఇప్పుడు ఆ కథను రమ చదువుతుంది. ఆమె దృష్టిలో ఓ రచయితగా నా వాల్యూ పెరుగుతుంది. అప్పుడు రమతో ప్రేమాయణం జరపటానికి ఎక్కువ టైము తీసుకోదు.

ఇదీ నా ఆలోచన.

రమ బియ్యే సెకండియర్ చదువుతోంది. చురుకయిన ఆమె కళ్ళు చూసినప్పుడల్లా ఆ కళ్ళలో నాకు నక్షత్రాల వెలుగు కన

పడుతుంది.
ఆమెకు త్వరగా దగ్గర కావాలనే ఆరాటం నాలో కలుగుతోంది. అమ్మాయిల్లో రచయితల పట్ల ఎలాంటి క్రేజ్ వుంటుందో నాకు తెలుసు. అందుకే ఆ మార్గంలోనే రమకు ఎరవేయాలని నా ఉద్దేశం-
కాబట్టే నా కథ అచ్చయిన కరపత్రికను సూర్యంగాడికి ఇచ్చి ఆమెకు పంపించాను.
దీని రిజల్టు ఎలా వుంటుందో??
ఆ రాత్రంతా ఈ ఆలోచనలతోనే గడిపాను. ఎలాగో తెల్లవారింది.
ఉదయమే. ఆ వీధి చివరవున్న హోటల్లో టిఫిన్ చేసి వస్తున్నాను...
దార్లో నా పీక్లి తీసుకుని వస్తున్న రమ కలిసింది. ఇంట్లోనించి బయటకువచ్చి-
"మీ కథ బావుంది చాలా బాగా రాశారు..." అన్నది రమ.
"థాంక్స్ .." అన్నాను చిరునవ్వుతో.
"మీరు కథలు రాస్తారని నాకు తెలీదు."
"ఈ మధ్యనే ఈ వీధిలోకి వచ్చానుకదా! అందువల్ల ఎవరికీ తెలియదు."
"మీరెక్కడ వర్క్ చేస్తున్నారు?" అడిగింది.
చెప్పాను ఓ ప్రభుత్వ కార్యాలయంలో అని—అప్పటికి ఇద్దరం సూర్యం వాళ్ళ ఇంటిముందుకు వచ్చాము.
"ఇంకా మీరురాసినకథలువున్నాయా?" ఆ వారపత్రికను నాకు ఇస్తూఅడిగింది.
"చాలా-ఉన్నాయి. రండి తీసుకెళ్దురుగాని" అన్నాను చనువుగా-
రమ తనంతట తానుగా నాతో మాట్లాడినప్పుడే నాకు ఆమె గురించిన సైకాలజీ తెలిసిపోయింది. ఆ అమ్మాయికు రచయితలపట్ల క్రేజ్ బాగానే ఉన్నది.
కాబట్టి నావెంట గదిలోకి వస్తుందనే అనుకున్నాను,
అనుకున్నట్టుగానే వచ్చింది.
"కూర్చోండి."
"ఫర్వాలేదులెండి" అన్నది నిల్చునే
"నా కథలు నిజానికి ఓ పదికి మించి అచ్చుకాలేదు. వాటినే ఆ వారపత్రికల నించి కట్‌చేసి నీట్‌గా బైండ్‌చేయించాను."
ఆ బుక్‌నే రమకు ఇచ్చి "ఇంకా ఇలాంటి వాల్యూమ్స్ చాలా వున్నాయి. నా ఫ్రెండ్స్ చదివి ఇస్తామని తీసేసుకున్నారు. ముందు ఈ కథలను చదవండి." అని చెప్పాను.
రమ కొంచెంసేపు పేజీలు తిప్పి "మీరు కథల్ని రాత్రిటైమ్‌లో రాస్తారా? పగలు రాస్తారా?" అని అడిగింది.
నవ్వి "రాత్రి వేళలోనే ఎక్కువగా రాస్తాను. ఎందుకంటే నైట్‌టైమ్ మంచి ఆలోచనలు వస్తూ వుంటాయి" అన్నాను.
"ఎక్కువగా మీరు ఎలాంటి కథలు రాస్తూ ఉంటారు?"
"వయసులోవున్న పెళ్ళికాని కుర్రవాడ్ని ఎలాంటి కథలు రాస్తాను? ఈ వయసు కథలే. లవ్‌స్టోరీస్" మళ్ళీ నవ్వాను.
రమ కూడా నవ్వింది.
"ఎందుకు ఈ ప్రశ్నలన్నీ అడుగుతున్నారు? మీ క్కూడా అర్జంటుగా కథలు రాసేసి అచ్చులో మీ పేరును చూసుకోవాలని వుంది కదూ!" అన్నాను మెల్లగా ఆ అమ్మాయిని నా లైనులోకి తీసుకురావాలని
నవ్వుతూ తల వూపింది రమ.

"నాకు తెలుసు. కథలు రాయటమన్నేది నిజంగా దేవుడిచ్చిన వరం. అది అందరికీ సాధ్యంకాదు. నాలాంటి ఏ కొద్దిమందికో అది సాధ్యమవుతుంది. మీ కోసం నేను ఓ పని చేస్తాను. ఏమిటంటే ఓ కథ రాసి దానికి మీ పేరుపెట్టి ఏదో పత్రిక్కి పంపుతాను. సరేనంటారా" అన్నాను.
రమ మళ్ళీ తల ఊపింది.
"ఆ కథ పడిన తర్వాత ప్రతిఫలంగా నాకేం ఇస్తారో చెప్పండి" చిలిపిగా అడిగాను.
"ఆ కథకు పత్రికవాళ్ళు పంపించే డబ్బును మీరే తీసుకోండి" అన్నది వెంటనే.
"ముష్టి డబ్బు...ఎవడిక్కావాలి? నేను డబ్బుని లెక్కచేసే మనిషిని కాదు. ఐతే మీరు ప్రతిఫలంగా ఇంకేమీ ఇవ్వలేరా" అన్నాను ఈసారి కొంటెగా.
"సర్లెండి ముందు ఆ కథను రాయండి" అని ముసి ముసిగా నవ్వుకుంటూ వెళ్ళిపోయింది రమ.
వెంటనే కుర్చీలో కూలబడి పోయేను.
నా అదృష్టం. రమ లైన్లోకి వస్తోంది. రాక ఏం చేస్తుంది? నేను చూపిన ఎర అలాంటిది! నేను విసిరిన వల అలాంటిది. అప్పటికప్పుడే ఓ మంచి ప్లాటు గురించి ఆలోచించాలని అనుకున్నాను.
టైము చూశాను. తొమ్మిదిగంటలు దాటుతోన్నది.
అరగంటలో స్నానంచేసి డ్రెస్ చేసుకున్నాను.
గదికి తాళంవేసి ఆఫీసుకు బయల్దేరే ప్రయత్నంలో ఉన్నాను సరిగా అప్పుడే వచ్చాడు సూర్యం.
వాడు ఓ నవలను నా చేతికిచ్చి "దీన్ని రమక్క మీకు ఇవ్వమని చెప్పింది" అని వెళ్ళిపోయాడు.
ఆ నవల పేరు చూశాను "నీలిరాగాలు" ఆ నవల ఓ ఆర్నెల్ల క్రితం మూడు నెలల పాటు ఓ ప్రముఖ వార పత్రికలో సీరియల్గా వచ్చింది. దాన్ని "మయూరి" అనే ఆమె ఎవరో రాసింది.
ఈ నవల నుంచి రమ నా కెందుకు పంపించింది! అనుకుంటూ దాన్ని వెనక్కు తిప్పి చూసిన నాకు గుండె ఆగినంత పనయ్యింది. వెనుకవైపు రమ ఫోటో ఉన్నది. అందులో రమ నవ్వుతోంది. ఫోటోకింద వున్న మేటర్ని చదివి ఉలిక్కిపడ్డాను.
"మయూరి" పేరుతో ఎన్నో కథలు నవలలు రాస్తున్నది రమే. నా కళ్ళు తిరిగాయి. నా చెయ్యి కూడా కొంచెం వణికింది. రమ ముందు ఎన్ని కోతలు కోశాను?
ఇంతలో ఆ నవల్లోనించి ఓ చిన్న కాయితం కింద పడింది. దాన్ని తీసుకున్నాను ఆత్రంగా. అందులో ఇలా వుంది.
ఓ రచయితగారూ!
కథలు రాయడం దేవుడిచ్చిన వరమే. ఇందుకు నేను కూడా ఒప్పుకుంటాను. కాని, ఆ వరంతో అందమైన అమాయకులైన అమ్మాయిలకు వల విసిరి వాళ్ళ జీవితాలను శాపంగా మార్చకండి. నిజానికి ఈ సమాజంపట్ల ఎక్కువ బాధ్యత కలిగిన మనిషి రచయితే-ఇకనైనా మీరు ఏ అమ్మాయినీ "నీ పేరుతో కథ రాసి పంపినందుకు ప్రతిఫలంగా నాకేమిస్తావు" అని అడగరనుకుంటాను."

— రమ

ప్రేమ

ఏ పని నా పదిసార్లు ప్రయత్నించినా ఫలితం దక్కకపోతే విసుగుచెంది విడిచిపెట్టడం మానవ నైజం. ఎంతటి త్యాగంచేసినా ఒక ప్రోత్సాహపు-పలుకైనా పలుకనివారికోసం విడువకుండా త్యాగం చేసేవారు అరుదు. తన కుమారులను మంచిమార్గంలో పెట్టాలని ఎంతో ప్రయత్నించి, ఫలితం పొంగలేక విసిగి వేసారి వారిని విడిచి దేశాంతరం వెళ్ళాలని తలచిన ఒక వ్యక్తితో దేవుడు ఒక కలద్వారా మాట్లాడాడు. కలలో ఆ వ్యక్తి ఒక బరువైన సుత్తితో ఒక పెద్ద బండరాయిని బద్దలు కొడుతున్నాడు. ఎంత ప్రయత్నించినా చిన్న పెచ్చుకూడా ఊడి పడడం లేదు. కొట్టికొట్టి చేతులు నెప్పి పెడుతున్నాయి, 'ఆంక నా చేతకాదు, ఈ పని నే చేయలేను" అని విరమించుకొని పోయే సమయంలో ఒక గంభీర స్వరం విని పించింది. "బాధ్యతగల ఈ పని దేవునిచేత నీ కప్పగింప బడినదని నీకు తెలియదా?" "నాకు తెలుసు" బదులిచ్చాడు ఆ వ్యక్తి "అయితే దీనినుండి విరమించుకొని పోదామని ఎందుకు ఆలోచిస్తున్నావు?" "ఎంత కొట్టినా ఫలితం శూన్యం. ఈ బండరాయి బద్దలవ్వదు" అన్నాడా వ్యక్తి నిరాశతో "పనిచేయటం నీ కర్తవ్యం ఫలితం దైవోచితం" -విసుగుతో తిరిగి ఆ బండరాయిని సుత్తితో కొట్టడం ప్రారంభించాడు. ఉన్నట్టుండి ఆ బండరాయి వెయ్యి ముక్కలైంది. దుష్టులైన ఆ కుమారులను వదిలి దూరదేశం వెళ్ళాలన్న ఆలోచన పక్కకునెట్టి తిరిగి వారిని మంచిమార్గంలో పెట్టటానికి పట్టుదలతో ప్రయత్నించాడు. ఆ దుష్టులైన కుమారులు తండ్రి ఓర్పునూ, సహనాన్నీ గుర్తించి మార్పుచెంది మంచి మార్గములో నడిచి జీవితాంతమువరకు ఆయనకు సేవ చేశారు, ప్రేమ దీర్ఘకాలం సహించును. దయ చూపించును. స్వప్రయోజనము నాశించదు. అన్నిటినీ ఓర్చును. ఓర్పు. ప్రేమ శాశ్వత కాలముండనని పరిశుద్ధ పౌలు సెలవిచ్చాడు. నిజముగా ఈ ప్రేమ మనసులో ఉంటే జయం మనదేకదా! ఇది క్రీస్తు ప్రేమ. ఆ ప్రేమను గూర్చి తెలుసుకున్నారా!

డా. ఏన్. జాన్ డేవిడ్,
పోస్టు బాక్సు నెం. 14,
చిలకలూరిపేట
గుంటూరు జిల్లా.


GOSPEL MESSAGE.

అక్షర విలాపం

ని సీరియల్ కోసం ప్లాటు ఆలోచిద్దామని ప్రొద్దున్నే
గవర్నమెంటు లైబ్రరీ కెళ్ళాను. ఎడిటయా! గ్రంధాలయం
రచయిత్రుల సీరియల్ నవలల్తో తళతళ లాడుతోంది.
ఆలోచనలు మెదడు ఒడిలో అల్లారు ముద్దుగా
ఆడుకొంటున్నాయి. అప్పుడు-

నేనొక షెల్ఫు కడ చిల్చి చివాలున పేపరుతీసి
పెన్నానెడు నంతలోన మాటలన్నియు జాలిగ నోళ్ళువిప్పి
'మా ప్రాణము తీతువా' యనుచు బావురుమన్నవి
క్రుంగిపోతి- నా మానస మందేదో తళుకు మన్నది
అక్షర విలాప కావ్యమై-
"ఎందుకయ్యా మా స్వేచ్ఛా జీవనానికడ్డు వస్తావు? మేం
నీకేం అపకారం చేసాం"?
'పదములను గౌరవింతుము అర్థమును చేర్చి, మమ్మాశ్రయించు
వాక్యాలకు విందుసేసెదము కమ్మని పలుకుల,
మిము బోంట్లు వీపలకు హాయి గూర్తుము స్వాతంత్రుల
మమ్ము స్వార్థబుద్ధి తో నవలను రాయబోకు
తల్లికి బిడ్డను వేరుసేతువే"
ఇంతలో ఓ అక్షరబాల ముఖమంతా ఎర్రగా జేసుకొని
ఇలా అన్నది ఎడిటరూ!
"ఊర్ధ్వ లోకాలనంటు పాత్రల కూవిరిపోసి
పనికి మాలిన ఘట్టాల గుచ్చికూర్చి
రాసుకొందురు మమ్ము సీరియల్స్‌గా
అక్కటా ఎంత దయలేనివారు మీ ఆడువారు"
ఓ రచయితా!
"సిద్ధకవుల కోవలో పుట్టినావు
సహజమగు రసధార నీలోన చచ్చెనేమొ
సీరియల్సును రాయు పాతకుండ
మైలపడిపోయె నోదునీయ పురుషజన్మ"

'కరుణశ్రీ' గారికి క్షమాపణలతో... రాజా



అదొక్కటి వద్దు!

ఫా.వి.శర్మ

'డాడీ...'

—రాత్రి ఎనిమిదింటికి ఇద్దరం భోజనాలు చేశాక నా గదిలోకి వచ్చిన చిరంజీవి పిలుపు. ఆర్తిగా అలసిపోయిన కళ్ళల్లోంచి గుండె లోలోతుల్లోంచి పిలవలేని అరుపు. వాడిచేతుల్లో నాలుగువైపులా పసుపు పూసిన శుభలేఖ!

తీసుకుని తెరిచి చూశాను.

—"శ్రీలక్ష్మిని ప్రభాకరరావు ఐ.ఏ.ఎస్ కి ఇచ్చి..." ఆ తర్వాత అక్షరాలు అలసిపోయినట్టు...బాబు కళ్ళలోకి చూశాను.

"శ్రీలక్ష్మి నన్ను చీట్ చేసింది డాడీ... నన్నూ నా మనసునీ కేరేపిన్‌గా వదిలేసి యిన్నాళ్ళ మా షికార్లనీ కబుర్లనీ గాలికొదిలేసి మానసికమైన అనుభూతుల్నీ—అంతకుమించిన దగ్గరితనపు అనుభవాల్నీ 'జానేదేవ్' అని ఈ చిన్నిస్లిప్‌తో ఈ వెడ్డింగ్ కార్డ్‌కి పిన్ చేసి దులిపేసకుంది—" అంటూనే రిబ్బన్ ముక్కలాంటి రంగు కాగితాన్ని నాచేతిలో పెట్టి దుఃఖోద్వేగాన్ని తట్టుకోలేక చివాల్న లోపలకి వెళ్ళిపోయాడు.

లేత నీలిరంగు కాగితంమీద గుండ్రని ముత్యాల్లాంటి అక్షరాలు... ఎంతో పొందిగ్గా—

"డియర్...నువ్వడిగిన వాటిని ఏరోజూ కాదనలేదు. పెళ్ళి అనే-ఆదొక్కటీతప్ప. నా మ్యారేజ్ ...కోపగించుకోకు.

లవింగ్‌లీ
"సిరి"



కళ్ళజోడు సర్దుకుని మరోమారు చదివాను. నా నేత్రం పొరపాటు పడలేదు కదా అని మళ్ళీ మళ్ళీ చదివాను. కానీ, కళ్ళెదుటి నిజం కాదనుకుంటే మాత్రం కాకపోదుగా!

ఒకరోజు ఏదో మీటింగ్ నుంచి రావడం ఆలస్యం అయ్యేసరికి...వాడు...గదిలో శ్రీలక్ష్మితో... ఒక్క క్షణంపాటు నా బి.పి. రెట్టింపయింది. కానీ...ఎలా... నాగరికత! ఫ్రెండ్లీగా వాడ్ని తల్లిలోటు లేకుండా చిన్నప్పటి నుంచీ పెంచిన ఇంటిమసీ...అడ్డొచ్చి ఆపేశాయి.

అరగంట తర్వాత హాల్లోకొచ్చిన ఇద్దరూ అరక్షణంలో అరక్షణం పాటు తొట్రు పడ్డారు....

"జస్ట్...యిద్దరం....సరదా...గా..." నాకు తెలుసు—వయసు పొంగు సరదా అలేనని ...గట్లు ఒరుసుకు ప్రవహించే వరదగోదారని...వువ్వెత్తునుంచి క్రిందికి దూకే జలపాతపు హోరని...ఆ హోరు తాలూకు బీభత్సం—ఆ వరద తాలూకు ఉద్రేకం...చల్లారి ఇద్దరి ముఖాలూ తేటగా...కానీ ఇప్పుడు...

"అదొక్కటీ వద్దు-" అట! దేనికి ఇది ఆ సరిహద్దు? జీవంలేని నవ్వొకటి చలనం లేని జడంలాంటి శరీరాన్ని నిశ్శబ్దంగా కుదిపి వేసింది.

'అదొక్కటీ....' సరిగ్గా పాతికేళ్ళ క్రితం విన్నమాట—మరో రూపంలో మరోమారు పరిహసించి నన్ను సవాల్ చేసింది!

○ ○ ○ ○

పాతికేళ్ళ క్రితం

-నిక్కర్లు పొడుగు పాంట్స్‌లోకి మారుతున్న రోజులవి! పదోక్లాసు ఫస్టున పాసైన తర్వాతి వేసంగి సెలవులవి

మెల్లిగా తలుపులు దగ్గరగావేసి నాన్నారి గడ్డంపెట్టెలోంచి రేజర్ తీసి బ్లేడు బిగిస్తూంటే....శరీరం మర్డర్ చేస్తూన్నంత

ఎక్సయిటింగా వణికింది. ఉత్తరంవేపు కిటికీలో పెద్ద అద్దం పెట్టుకుని గీసుకుంటూంటే సర్రున తెగి రక్తం బిందువు కెవ్వుమంటూ పైకి పొంగింది. సరీగ్గా అదే సమయానికి వీధితలుపు చప్పుడవటంతో ఆ ఖంగారులో మీసం పూర్తిగా తెగి బోసిగా నవ్వింది. క్షణాల్లో సబ్బు నురగను తువ్వాలుతో తుడిచేసి అన్నీ సర్దేసి కిటికీలోంచిచూశా వచ్చింది పద్మ!

"ఓయ్ ఓయ్...ఒక్క డివి ఏంచేస్తున్నావ్ లోపల..."

కడుపులోమాట గొంతులో అరనిముషం గిలగిల్లాడి బయటికి తన్నుకొచ్చింది.


"నిద్ర...నిద్దరొస్తోంది" అంటూ.

"ఆపవ్పుడేం పడకవు హరికథకు మా అమ్మా నాన్నా యిందాకే వెళ్ళారు... పద...మనమూ పోదాం..." చొరవగా లోపలికి తోసుకొచ్చేసింది

తువ్వాలుతో మూతిని కప్పేసుకుని "చెప్తే నీక్కాదూ...నాకు నిద్రొస్తోంది. కావాలంటే నువ్వు పో" అని చెయ్యి విదిలించేసుకున్నాను.

ఓ క్షణం బుంగమూతి పెట్టి అమాంతం దుశ్శాసనుడి ఫోజులో నా తువాలు లాగేసి ముఖం చూసిందల్లా ఫెళ్ళున నవ్వింది. అంత చిన్న వయసులోనూ ఉక్రోషంతో కోపంతో ఒళ్ళు మండి ఏం చెయ్యాలో తోచక "నిన్నూ" అంటూ దగ్గరగాలాగి బుగ్గ పట్టుకున్నాను అయినా వరద పొంగులా తెరలు తెరలుగా ఆ నవ్వు తన్నుకుంటూనే వస్తోంది. కచ్చపుట్టి బుగ్గమీద కసుక్కున కొరికేశా...

నవ్వాపి కెవ్వుమంది



కళ్ళలో నీళ్ళు సుళ్ళు తిరిగినయ్!

తెల్లని కొబ్బరి మీగడలాంటి బుగ్గమీద పంటినొక్కు ఎర్రగా తేలింది.

"రాక్షసుడా...." అంటూ నా మీదపడి అందిన చోటల్లా ఎడాపెడా కొట్టింది. ఆ వేగన్ని తట్టుకోలేక రెండు చేతుల్లో నడుము చుట్టేసి చేతుల్ని బిగించేశాను. విడిపించుకుందామని తను రేగిన కొద్దీ నా చేతులు మరింత బలంగా బిగుసుకున్నయ్.

జుట్టు రగిపోయింది ... ఓణీ జారిపోయింది...అంత పోట్లాటలోనూ చేతుల క్రింది మెత్తని స్పర్శకి శరీరం అదోలా అయిపోయింది. పట్టు విడవకుండా అలానే మళ్ళీ బిగించేశా...నా చేతులు క్రిందికి జారాయి.

అలా ఐదు నిముషాలు గడిచాక నా చేతి మీద కరచేసి 'థూ' అంటూ పరిగెట్టుకెళ్ళిపోయింది.

ఆ తర్వాత మళ్ళీ పట్నంలో కాలేజీలో నాకు సీటొచ్చిందని నాన్నారు చెపితే నేను సద్దుకుని మువ్వల ఎడ్ల బండిలో

● రాజ్, అనితా పార్క్‌లో కలుసుకున్నారు షెడ్యూల్ ప్రకారం.

"నేను రాత్రంతా మన గురించి ఆలోచించి ఓ నిర్ణయానికొచ్చాను అనితా!" అన్నాడు రాజ్.

"ఏమిటది?" ఆత్రుతగా అడిగింది అనిత.

"మనిద్దరం కలసి కొన్నిరోజులు ఎక్కడయినా గడుపుదాం! ఒకవేళ అప్పుడు మనకు సరిపడదనీ, పొరబాటు చేశామనీ అనుకుంటే— ఎవర్దారినవాళ్ళు వెళ్ళిపోవచ్చు...." అన్నాడు రాజ్ ఆవేశంగా.

అయిడియా బాగానే ఉందిగానీ, ఆ తరువాత ఆ పొరబాటు నెవరు పెంచుకుంటారు?" అనుమానంగా అడిగింది అనిత.

ఎక్కేసేదాకా పద్మ నన్ను పలకరించనే లేదు ఎదురుపడితే ముఖం తిప్పుకునేది

మీసం తెగిన సంగతి తెలియనీకుండా కాటుకతో సన్నని గీతలా పూసుకుంటే మంటెక్కేది. తొమ్మిదో రోజులదాకా గుమ్మం దాటలేదు ఊరెళ్ళేనాటికి సన్నని మీసం నూనూగుగా మొలిచింది.

ఆ సాయంత్రం—రేపు పట్నం వెళ్తామనగా—

గొడ్ల సావిడిలో నీళ్ళతొట్టి నింపుతూ కన్పించింది పద్మ ఇక ఉండబట్టలేక నేనే పిలవబోతూంటే తనే రమ్మని చేయూపింది.

నాలుగడుగుల దూరంలో నిలబడ్డాను. "సా...రీ" నసిగినట్టు నా గొంతు నాకే వింతగా ధ్వనించింది

'ఎందుకు?'

చివ్వున ఆశ్చర్యంతో తలెత్తాను! పద్మ ఆ విషయాన్ని తెచ్చి ఛడా మడా వాయించేస్తుందనుకున్నాను. కానీ ఈ మాటతో భయం పొర కొద్ది కొద్దిగా జారిపోయింది.

"అబ్బాయిగారి పట్నం చదువుతో మేం గుర్తుంటామో ..."

"ఎందుకుండవు ...అసలు నిన్నెలా మరిచిపోగలను..." గుండెలో మాట పెదవి దాటలేదు.

"అప్పుడే పోజుకొట్టకు...రంగురంగుల బట్టల్లో వయ్యారి భామల్లా అలంకరించుకు వస్తారు కాబోలు .... వాళ్ళని చూసిన కళ్ళకి ఈ పల్లెటూరోళ్ళు..."

అప్రయత్నంగా నేనా చేయి పద్మ పెదాల్ని మూసేసింది.

పరీక్షగా చూశాను. చాలా చవకరకం పూల పరికిణీ, ఓణీల్లో ఆరోగ్యంతో మిసమిసలాడే స్నిగ్ధ సౌందర్యం..."

"ఏంటా చూపు..." చిరు అలకతో మూతిని సున్నాలా చుట్టి అలవోకగా జడ విసిరింది

"వస్తా..."

ఏదో చేయాలన్నా ఏదీ చేయలేని బెరుకుదనంలో నేను వెనక్కి తిరగ్గానే కిసుక్కున నవ్వింది.

క్షణం గడిచేలోగా ఒక్కసారిగా ఆమె నన్ను వెనుకనుంచి ఉక్కిరి బిక్కిరి చేసి...

నిముషంపాటు గుండె హోరుమంది!


"సెబాష్ రేఖా, నీది మహ చక్కని సృష్టి... నీ డ్రెస్ పైనే అందరిదీ యీత దృష్టి!"
'అమ్మ చేతిలోని
కళతో మెరిసే
కొత్తదనం!'
హై పవర్ సర్ఫ్
అమిత తెల్లగా ఉతుకుతుంది
...అమిత తెల్లగా, కనువిందుగా!
తెల్ల బట్టలకి సెబాష్ తెలుపు,
రంగు బట్టలకి సెబాష్ గెలుపు
High Power
Surf
washes whitest
...and it shows!

పెవాల్ని తుడుచుకుంటూ "గొప్ప... మగాడివే..." పైగా తనే అనేసి అల వోగ్గాచూసి తూనీలాగా ఇంట్లోకిదూసుకు పోయింది.

మర్నాడు మువ్వల బండి కదిలేదాకా పక్కింటి వైపు పద్మకోసం ఎదురు చూస్తూనే ఉన్నాను.

నిరాశగా నా ముఖం వాడిపోయింది.

బండి బాయల్దేరిన నిముషానికి ప్రెసిడెంటుగారి మేడమించి చెయూపుతూ కన్పించింది. మనసు హుషారుగా 'హుర్రా' అంది!

● ● ●

నాలుగేళ్ళకాలం నాలుగు క్షణాల్లా దొర్లిపోయింది. ఇంటర్ అయి డిగ్రీ ఫైనల్‌లోకి కూడా వచ్చేసాను.

అన్ని వ్యసనాల్లోనూ బలమైంది ప్రేమించడం. అది ఒకసారి మొదలు పెడితే మాగ్నెట్‌లా లాక్కుపోతూనే ఉంటుంది, అయినా చదువు శ్రద్ధగానే సాగుతోంది.

దీపావళికి రమ్మని అమ్మ మరీమరీ రాయడంతో రెండ్రోజులు ముందుగానే వచ్చేసాను. ఆ సాయంత్రం గుడికివెళ్ళాను. గుడి గంటలు గంగున ప్రతిధ్వనిస్తున్నయ్.

లోపలికి వెళ్ళి బొట్టుపెట్టుకుని తీర్థం తీసుకుని పద్మని నావాన్ని చెయ్యపయ్యా పరమాత్మా అని మొక్కుకున్నాను.

బయటకు వస్తూ ఎందుకో అనుమానం వచ్చి తలెత్తాను. చాలా పాతకాలంనాటి గుడి అది. చుట్టూ ఎత్తయిన ప్రాకారం ...పైకి మెట్లు-ఓ కోటలా ఉంటుంది.

అనుమానంగా చూసిన కళ్ళకి అది అనుమానం కాదు-నిజమే అని తెలియడానికి రెండే రెండు నిముషాలు పట్టింది మెట్లు దిగుతున్న పద్మ - ఎవరో... ముప్పయ్ ఏళ్ళ యువకుడు!

ఎందుకో మనస్సు కలుక్కుమంది. తప్పించుకుందామన్నా అవకాశంలేదు. పద్మ చూడనే చూసింది.

"బావున్నావా... ఇతను శంకరం ... వాళ్ళ ఊళ్ళోనే మేము ఇదివరకు ఉండేవాళ్ళం...ఆఁ...ఈయన శేఖరంగారు ...ఈ ఊళ్ళోనే డాక్టరుగా కొత్తగా వచ్చారు"

పరిచయంలోనే నామట్టూ సరిహద్దు గీత గీసేసింది!

ఎవరో ఫ్రెండుకోసం ఆ ఊరొచ్చానని అబద్ధమాడి తప్పించుకుని వచ్చేసాను. ఆ రాత్రి నాకే తెలియకుండా కళ్ళు చెమర్చాయి.


గుండె ఖాళీగా అయిపోయింది. భరించలేని వాక్యూమ్!

మర్నాడు మధ్యాహ్నం లైబ్రరీకి వెళ్ళి వచ్చేసరికి గుమ్మంలో ఎదురైంది పద్మ, పలకరింపుగా విష్ చేసి నా గదిలోకి వెళ్ళిపోయాను. కనీసం మాట్లాడటానికి కూడా మనసు అంగీకరించలేదు.

● ఓ పెద్దమనిషి ఇన్స్యూరెన్స్ ఏజంట్ దగ్గర కొచ్చాడు.

"ఉదాహరణకి నేను ఇవాళ మా ఆవిడ పేరున యాభయ్ వేలకు ఒకపాలసీ తీసుకున్నాననుకోండి! రేపు మా ఆవిడ చచ్చిపోతే నాకేమి వస్తుంది?"

"యావజ్జీవం"



సాయంత్రం చెల్లాయీ పద్మ ముఖాలు కడిగి నీటుగా ముస్తాబయి గదిలోకి వచ్చారు.

రాజుగారి తోటకి వెళ్దామని...

తప్పని సరిగానే బయలుదేరాను.

అక్కడ ఇద్దర్నీ ఒంటరిగా వదిలేసి చెల్లాయి మరో ఫ్రెండుతో ఆడుకోవటం అనే నెపంతో దూరంగా వెళ్ళిపోయింది.

నిజంగా ఈ ఆడపిల్లలకి ఈ సమయస్ఫూర్తి ఎలా వస్తుందో!

ఇద్దరికీమధ్య నిశ్శబ్దంగా దొర్లిపోతూన్న క్షణాలు...

ఇవన్నీ ఎవరి సొత్తు—

నువ్వు నా సొత్తు అన్నంత ధీమాగా ఆ రోజు కవ్వించిన పద్మేనా...

"చెప్పు..."

నా చేతిమీద మల్లెచెండులాంటి మెత్తటి స్పర్శ...ఆ చేతిలో సన్నని వణుకు...,

"శంకర్...మా నాన్న నాకు పెళ్ళిసంబంధాలు చూస్తున్నాడు. కానీ కోరినంత కట్నం పోసి ఆయన నా పెళ్ళి చేయలేడు. ఈ స్థితిలో డాక్టరు శేఖరంగారు నన్ను పెళ్ళి చేసుకుంటానని [illegible]గా కబురు చేశారు. బామ్మ మంచం పట్టింది. ఈ కార్తీకంలోనే లగ్నాలు పెట్టాలని గొడవ చేస్తోంది అందుకని..."

ఒక్కసారిగా వెచ్చని వేసవి వడగాడ్పు కొట్టినట్టు అచేతనంగా ఉండిపోయాను.

ఎంత నిక్కచ్చిగా, మరెంత ప్రాక్టికల్‌గా మాట్లాడుతోంది. కానీ...కానీ

"కానీ...."అదే అనబోయాను.

"ఇక కానీల ప్రసక్తి వద్దు శంకరం. ఊహలకు భాషరాని వయసులో ఏవేవో అనుకుంటాం. అవన్నీ జీవితానికి బాసటగా నిలవగలవని నేననుకోను."

అన్యాపదేశంగా తన భావాన్ని ధ్వనిస్తోంది.

"కానీ...నా...మన...ప్రేమ"గుండెలో బాధ గొంతులో కొట్టుకుంది.

'కాదనను...నిన్ను నేనూ కోరుకున్నాను. కానీ...జీవితంవేరు...ప్రేమ వేరు...నీ ఫైనల్ ఇయర్ అవాలి... ఉద్యోగం రావాలి అప్పుడు...అప్పుడు పరిస్థితులను నువ్వే ఎలా చెప్పగలవు"

దెబ్బతిన్న నా కళ్ళు చెమర్చనుకూడా లేదు.

అతి సున్నితమయిన ఏమూలో ములుకుల్లా తగిలాయామాటలు.

భర్త: ఇది అన్యాయం! మన వివాహ వేదికమీద నన్నెప్పుడూ ప్రేమిస్తానని, గౌరవిస్తాననీ, నేను చెప్పినట్లు చేస్తాననీ ప్రామిస్ చేశావ్! మర్చిపోయావా?

భార్య: అప్పుడు అందరి ఎదురుగ్గా వాదనలు పెట్టుకోవడం బాగుండదని అలా చెప్పాను.

వచ్చేముందు నా ముంజేతిని మెత్తగా ముద్దు పెట్టుకుని వదిలేసింది.

ఇంటికి వచ్చేసరికి ఏడు దాటింది. చీకటి పడిందని అమ్మ కోప్పడింది.

ఈ పూట పద్మ ఇక్కడే వుంటుందని పాలేరు కుర్రాడితో కబురు చేయించింది అమ్మ.

భోజనాలయ్యాక డాబామీద మంచం వాల్చుకు పడుకున్నాను. ఆకాశంనిండా నక్షత్రాలు—పక్కన పరిహసిస్తున్నట్టు మధ్యలో చక్కని చందమామ....చుట్టూ గిరిగీసినట్టు కాంతి వలయం....

రూపాయి కాసంత చంచలమైన ఆడది! బొమ్మాబొరుసుల్లా తనలో ద్వంద్వ ప్రకృతిని నిబిడీకృతం చేసుకున్నఆడది. ఓవైపు ఏముందో మరోవైపు చచ్చినా తెలియనీయని మందమైన అడ్డుగోడలా చిక్కని అంతరంగం...అవకాశాన్ని అర్హతని బేరీజు వేసుకుని గంతులేసే పరవళ్ళు...

భగవంతుడా ఎందుకు నేర్పావీ 'ప్రేమని!

ఆలోచనల్తో ఏ రాత్రికో మాగన్నుగా నిద్రపట్టిందేమో

మెత్తటి స్పర్శకి కళ్ళు తెరిచిచూశాను. రాత్రి ఎంతయిందో తెలీదు. మంచంలో పక్కనే కూర్చుంది పద్మ!

దిగ్గున లేచాను,

"పద్మా..." ఆశ్చర్యం కన్నా భయమే నా గొంతులో నాకే వినిపించింది.

"ష్! గట్టిగా అరవకు...అందరూ నిద్రపోతున్నారు..."

"ఎందుకు వచ్చా..."

చూపుడు వేలితో నానోరు మూసేసింది. తెల్లని పూలచీర...చందమామ వెలుగులో ధవళకాంతులీనుతోంది. జడలో మల్లెపూలు గుప్పు మంటున్నాయి. క్షణం పాటు వివశుణ్ణి అయాను. నాలుగు చేతుల సంకెల బిగుసుకుంది.

ఒకే ఒక్క క్షణం...స్ప్లిట్ సెకండ్....

"శంకర్...నువ్వంటే నాకు చచ్చేంత యిష్టం...కానీ పెద్దాళ్ళమాట కాదనలేను... నీ మనసు బాధ పెట్టలేను.... ఈ ఒక్కసారికీ నీమనసు తీర్చుకో. నీకు అన్యాయం చేస్తున్నాననే భావనని నా లోంచి తొలగిపోనీ"...

ఛెళ్ళన కొరడాతో కొట్టినట్టు వెనక్కి జరిగాను.


"అర్థం చేసుకో శంకరం... పెళ్ళి అనే అదొక్కటీ వద్దు...ఇంకేమైనా అడుగు కావాలంటే..."

"గెట్ లాస్ట్ సమ్‌వేర్... యూ డెవిల్"

ఎలా అరిచానో నాకే తెలియదు. నరాలు విచ్చుకత్తుల్లా ఎగిసెగిసి పడ్డాయి. పద్మ వెళ్ళిపోయింది.

నీకు అనుభవం కావాలి-నాకు అనుభూతి





కావాలి.

రెండూ రెండు దారులు.

నా దారివెంట విడిపోయాక ఆ రాత్రే పద్మని ఆఖరిసారిగా చూశాను.

ఆ తర్వాత—

జీవితం నాకు విలువల్ని నేర్పింది.

నాలో పద్మ మీది కసిని పుస్తకాలమీద చూపించాను.

లెక్చరర్ని అయ్యాను. పెళ్ళి చేసుకున్నాను.

ఏడాది తిరక్కుండానే చిరంజీవిని ప్రసవించి వాణ్ని 'చిరంజీవ' అని దీవించకుండానే వెళ్ళిపోయింది శారద.

తల్లిలేని పిల్లాణ్ని నా గుండెల మీద మోశాను. వాడివాళ గుండె బ్రద్దలయేలా ఏడుస్తున్నాడు.

ఎలా ఓదార్చను?

ఏమని వాడిబాధ చల్లార్చను?

o o o

పెళ్ళి పందిరి సువాసనలతో నిండుగా ఉంది. ఆహూతులంతా కార్లూ స్కూటర్ల స్థాయికి తగ్గని వాళ్ళే!

ఓ కుర్చీలో కూర్చున్నాను. చేతిలో శుభలేఖవేపు చూశాను.

పెళ్ళి పీటలమీద ప్రభాకరరావు ఐ. ఏ. యస్. కూర్చున్నాడు. ప్రక్కనే శ్రీ లక్ష్మి నవ వధువులా ముస్తాబయి ఉంది.

నన్ను చూడగానే లక్ష్మి ఒక్కక్షణం... అందులో సగకాలంపాటు ఆ అమ్మాయి ముఖం కళ తప్పింది.

"నీ పెళ్ళికి మావాడి తరపున నాకానుక" అందించాను.

-అందులో ఉన్నవి తను చిరంజీవికి రాసిన ఉత్తరాలూ, వాడితో తీయించుకున్న ఫోటోలూనూ! తన మనోవైపు జీవితంలా ఆడది ఏనాడూ వాటిని భర్త కంట పడనీయదు!

రిక్షా దిగుతూంటే డాబా మీద నిల్చుని ఎదురుచూస్తూ కన్పించాడు చిరంజీవి.

ఆ కళ్ళలో అర్థం కాని ఆశ...చూపుల్లో వ్యక్తం కాని ఆర్తి!

నాలో తండ్రి మనసు బాధగా నిట్టూర్చింది.

"పిచ్చినా నా వయసు వచ్చేదాకా నీకు నేనివాళ చేసిన పని నచ్చక పోవచ్చు—అందుకేరా నీకు చెప్పటం లేదు!" ●

ఈ కథ జ్యోతి కార్యాలయంలో పెద్ద సంచలనాన్ని రేపింది.

ప్రచురించవద్దని ఉద్యోగినులు, ప్రచురించాలని ఉద్యోగులు రెండుగా విడిపోయారు. ప్రచురణకి ముందే ఇంత సంచలనాన్ని రేపిన ఈ కథ మీద మీ అభిప్రాయాల్ని రచయితకే డైరెక్టుగా తెలపండి.

ఎ. వి. శర్మ.
3-1-210, సోమసుందరం స్ట్రీట్
సికింద్రాబాదు-3

హిప్నాటైజింగ్ ...వీరబాబు

● నాగరాజు ఓ ఎమ్యూజ్‌మెంట్ పార్క్‌కెళ్ళాడు. అక్కడ ఓ బోర్డుముందు నిలబడి జూదం ఆడబోతూంటే ఓ గొంతు అతని చెవిలో వినబడింది.

"ఒరే నాగరాజూ! నేను నీ ఫ్రెండ్ పరాత్పర్రావ్ ఆత్మను. నువ్వు ఓ వందరూపాయాలు ఆ పచ్చరంగు మీద ఆడు"— అందాగొంత.

నాగరాజు వందరూపాయలుకాశాడు. దాంతో వెయ్యి రూపాయలు వచ్చిందతనికి.

"ఈసారి ఎరుపుమీద ఆడు .." అంది పరాత్పర్రావ్ ఆత్మ.

దాంతో పదివేల రూపాయలు వచ్చిందతనికి.

"ఈసారి" బ్లూరంగు మీద కాసెయ్!" అంది గొంతు.

లక్షరూపాయలు వచ్చింది నాగరాజుకి.


"ఇప్పుడు దేనిమీద కాయమంటావ్?" అడిగాడతను.

"తెలుపు—" అంది గొంతు—

అంతే—అంతా మట్టికొట్టుకు పోయింది.

"అరెరె! నాకూ ఇలాగే ఆఖర్లో తంతేనే—వళ్ళుమండి ఆత్మహత్య చేసుకున్నాను .." అందిగొంత. ★




యర్రంశెట్టి
శాయి
రైల్వే జంక్షన్

సిగ్నల్ దాటిన కథ:

చంద్రకళకు రెండు రోజుల్లో అమెరికా డాక్టర్ జస్వంత్‌తో వివాహం జరుగబోతోంది... ఆమె అర్జంటుగా ఢిల్లీకి వెళ్లాలి.

విజయవాడ డివిజనల్ మేనేజర్ రావ్ చాలాకాలం చంద్రకళను చూసి వివాహం చేసుకోవాలనుకున్నాడు. ముఖ్యంగా తల్లిలేని తన కూతురు సుస్మిత కోసం!!! సీనియర్ డివిజనల్ ఆపరేటింగ్ సూపరింటెండెంట్ మహీధర్ రైల్వే స్టేషన్లో తులసిని కలుసుకుంటాడు. తన భార్య ఎలాగూ పుట్టింటికి వెళ్ళింది. ఆమెను తన క్వార్టర్స్‌కి తీసుకెళ్ళి తను చాలా ధైర్యవంతుడినని ఋజువు చేయాలనుకున్నాడు.

అందరికోరికలకీ అడ్డుగా సైక్లోన్!!! ఎటు చూసినా వర్షం-వర్షం-వర్షం.. స్టేషన్ సూపరింటెండెంట్ రంగనాయకులుకు మతిమరపు అన్న సంగతి కూడా గుర్తులేనంత మతిమరపు.

సైక్లోన్‌లో మహీధర్ కోరినట్లు స్టేషన్‌కొచ్చాడుగానీ, ఎందుకొచ్చాడో మర్చిపోయాడు.

జనరల్ మేనేజర్ పాయ్ డిసిప్లిన్ విషయంలో రాక్షసుడు, సైక్లోన్ సమయంలో ప్రయాణీకుల సౌకర్యాలు సరిగ్గా చూడలేకపోయినట్లయితే కఠినమైన చర్య తీసుకుంటానని డి.ఆర్.ఎమ్. రావ్‌ని హెచ్చరించాడు.

ఇక చదవండి

ఇంకేమయినా మాట్లాడాల్సి ఉందా?'

"ఇంకేం లేదండీ! గుడ్‌నైట్!"

"గుడ్‌నైట్ మిస్టర్ రావ్!"

ఫోన్ డిస్కనెక్ట్ చేసి-అంత చలిలోనూ నుదుటిమీద పేరుకున్న స్వేద బిందువులను తుడుచుకున్నాడు రావ్.

o o o o

"మా ట్రైన్ ఎందుకాగిపోయిందండీ ఇక్కడ?" నైట్ డ్రస్‌లో రూమ్‌లోకొస్తూ అడిగాడు ఓ వ్యక్తి.

రంగనాయకులు ఆలోచనల్లోనుంచి బయట పడ్డాడు.

"ఏమన్నారు?"

"మా ట్రైన్ ఇక్కడినుంచి కదలందేమిటి? అడుగుతున్నాను!"

"ఏ ట్రైన్?"

"అదే! హైదరాబాద్-మద్రాస్ ఎక్స్‌ప్రెస్!"

"ఓ! అదా!" అన్నాడు రంగనాయకులు అయితే ఆ బండి ఎందుకు పోవటంలేదో ఎంత ఆలోచించినా గుర్తు రావటంలేదు తనకి!

"ఎందుకు వెళ్లదు? వెళ్తుంది!" అన్నాడు ఇంకేం మాట్లాడాలో తెలీక!
"కానీ అది ఇక్కడే రెగ్యులేట్ అయిందనీ, అంచేత వెళ్లదనీ ఎనౌన్స్‌మెంట్ ఇస్తున్నారెందుకు?"
"ఎనౌన్స్‌మెంట్ ఇస్తున్నారా?"
"యస్-యస్-యస్!" అసహనంగా అన్నాడా వ్యక్తి.
"ఓ! ఐసీ! ఎనౌన్స్‌మెంట్ ఇస్తున్నారా! అయితే ఏదో ప్రాబ్లెమ్ ఉండి ఉంటుంది"
"అదే ఏమిటి అనడుగుతున్నాను"
రంగనాయకులు మళ్ళీ ఆలోచనలో పడ్డాడు. అవును! ఏమిటా ప్రాబ్లెమ్?
ఏమిటా ప్రాబ్లెమ్? ఏమిటా ప్రాబ్లెమ్?
అవును! ఏ ఎస్సెమ్ నడిగితే తెలుస్తుంది.
టేబుల్ మీదున్న ఫోన్లో ఏ ఎస్సెమ్ నంబర్ డయల్ చేశాడతను.
"హలో-నేను స్టేషన్ సూపరింటెండెంట్ మాట్లాడుతున్నాను! ట్రైన్స్ ఎందుకు రెగ్యులేట్ చేశారు!"
"మాకు తెలీదు సార్! ఇది రైల్వే పోలీస్ ఆఫీసు!"
"రైల్వే పోలీస్ ఆఫీసా? నేను ఏఎస్సెమ్‌కి రింగ్‌చేస్తే మీకెలా వచ్చింది?"
"తెలీదు సార్!"
రంగనాయకులు ఆశ్చర్యపోయాడు. తను ఏఎస్సెమ్‌కి రింగ్‌చేస్తే-అది పోలీస్‌కెలా వెళ్ళింది? "వండర్‌ఫుల్ ఫోన్స్" అనుకున్నాడతను. ఒకవేళ అది పోలీస్ నెంబరు అయినట్లయితే ఏఎస్సెమ్ నెంబరెంత అయ్యుంటుంది? ఎంతసేపు ఆలోచించినా గుర్తురాక పోయేసరికి డ్రాయర్‌లోనుంచి డైరక్టరీ తీశాడు. అందులో నెంబర్ కోసం వెతకడానికి రెండు నిమిషాలు పట్టింది. దొరగ్గానే తక్షణ రింగ్ చేశాడు.
"హలో-ఏ.ఎస్.ఎం హియర్;" అంది అవతలి గొంతు.
"యస్ యస్ హియర్!" అన్నాడు రంగనాయకులు.
"యస్సార్! ఏం కావాలి!"
రంగనాయకులకు గుర్తుకి రాలేదు. నిజమే! ఏం కావాలని ఫోన్ చేశాడు తను? ఏమి అడగాలనుకున్నాడు? ఏమి తెలుసుకోవాలనుకున్నాడు?
ఏమిటి? ఏమిటి? ఏమిటి?
ఏమాత్రం గుర్తు రావటం లేదు.
"హలో.... . అసహనంగా అన్నాడు ఏఎస్సెమ్.
"ఓకే-ఏమీ లేదులే!" అనేసి ఫోన్ పెట్టేశాడు రంగనాయకులు
"మతిమరుపు మరీ ఎక్కువయిపోయింది" అనుకున్నాడతను. దీనికేదైనా ట్రీట్‌మెంట్ ఉందేమో కనుక్కోవాలి! ఇలా కనుక్కోవాలి అని, రెండేళ్ళుగా అనుకుంటున్నాడు. తీరా డాక్టర్ దగ్గరకెళ్ళేసరికి తనెందుకెళ్ళిందీ మర్చిపోతున్నాడు.
హౌ టు సాల్వ్ దిస్ ప్రాబ్లెమ్?
ఎదురుగా నిలబడ్డ వ్యక్తి అసహనంగా దగ్గాడు.

అతనివంక చిరాకుగా చూశాడు రంగనాయకులు. ఎవరితను? తన రూమ్ కెందుకు కొచ్చాడు? వచ్చినవాడు అలా గట్టిగా దగ్గటం, తుమ్మటం- వాటీజ్ దిస్ నాన్సెన్స్

“యస్-మీకేం కావాలి?” అతని నడిగాడు చిరాకుగా.

“నాకేం కావాలా? అంటే ఇంతకుముందు నేనడిగిందంతా గాలికి పోయిందన్న మాట!” కోపంగా అన్నాడతను.

“ఇంతకుముందు అడిగారా?”

“అవును!”

“ఏమడిగారు?”

“మా ట్రెయిన్ ఇక్కడెందుకు ఆగిపోయిందని?”

‘ఆగిపోయిందా?”

“అవును!”

“ఎందుకు?”

అతను నెత్తి కొట్టుకున్నాడు.

“అది తెలుసుకోడానికే ఇక్కడికొచ్చాను మహానుభావా!”

“ఏది తెలుసుకోడానికి?” రంగనాయకులు కేమీ అర్థం కావటంలేదు.

“అదేనండీ! మద్రాస్ ఎక్స్‌ప్రెస్ ఎందుకాగిపోయిందీ అని!”

“ఆగిపోయిందా?”

“అవును!”

“ఎందుకు?”


అతను చాలా వేగంగా బయటకు నడుస్తూ వెళ్ళిపోయాడు.

రంగనాయకులుకి ఆశ్చర్యంగా ఉంది. అతనెందుకు వచ్చాడో, ఎందుకు వెళ్ళిపోతున్నాడో తెలీటంలేదు. “విచిత్ర మనస్తత్వాలు కొందరివి” అనుకున్నాడతను.

ఇలా చాలామంది తన రూమ్ కొచ్చి, పిచ్చివాళ్ళలా గట్టిగా అరుచుకుంటూ వెళ్ళిపోవటం ఎక్కువయిపోయిందీ మధ్య!

హఠాత్తుగా అతనికి తన స్వంత సమస్య గుర్తుకొచ్చేసింది!

“అవును-తనెందుకొచ్చినట్లు-స్టేషన్‌కి?”



జనాభా లెక్కల అధికారి ఇంటావిడను ఆశ్చర్యంగా ప్రశ్నించాడు.

“అదేమిటి? మీ భర్త చనిపోయి ఎనిమిదేళ్ళని చెప్పారు. మరి మీ ఆఖరి కొడుకు వయసు రెండేళ్ళెలా అవుతుంది?”

“చనిపోయింది మా ఆయన; నేనుకాదు...” చిరాగ్గా అందావిడ.

రావ్ లేచి నిలబడి ఓసారి కంట్రోల్ ఆఫీసంతా కలియజూశాడు. కంట్రోల్ ఆఫీస్‌లో సాధారణంగా కనిపించే హడావుడి అంతా తగ్గిపోయింది. కోర్స్ అప్సెడెడ్ అయిపోవడంతో కంట్రోలర్స్ అందరూ హెడ్‌సెట్స్ తీసేసి కబుర్లు చెప్పుకుంటూ కూర్చున్నారు.

ఇప్పుడిక కంట్రోల్ ఆఫీస్‌లో ఉండి కూడా చేయగలిగిందేమీ లేదు.

స్టేషన్‌కెళ్ళి అర్జంట్‌గా చేయాల్సిన ఏర్పాట్లు చాలా ఉన్నయ్. మహీధర్ ఆటో ఫోన్‌లో మాట్లాడుతున్నవాడల్లా ఠక్కున మాట్లాడటం ఆపి రావ్ వేపు తిరిగాడు.

"విజయవాడ ఏఎస్సెమ్ మాట్లాడుతున్నాడండీ! అన్నివేపులా కమ్యూనికేషన్స్ కటాఫ్ అయిపోయాయట!"

"మైగాడ్! మనం ముందు స్టేషన్ చేరుకోవటం మంచిది..."

మహీధర్ నిరుత్సాహ పడిపోయాడు స్టేషన్ కెళితే ఇక రాత్రికి ఇంటికి చేరే అవకాశమేలేదు మరి తులసి......

"స్టేషన్‌కా?" భారంగా అడిగాడు.

"ఏ యస్.ఎమ్. తో ఇక్కడినుంచి మాట్లాడవచ్చు కదండీ!" అన్నాడు వెంటనే.

"మహీధర్! స్పాట్‌లో ఉండి చేయాల్సిన పనులు చాలా ఉన్నయ్. వాటి విషయం మనం పూర్తిగా మర్చిపోతూం! లెటజ్‌గో నౌ-" అంటూ బయటకు నడిచాడు రావ్.

"నేను ఓసారి ఇంటికెళ్ళి ఓ అరగంటలో స్టేషన్‌కొస్తాను సార్;" అని చెప్పాలనుకున్నాడు మహీధర్. కాని నోటివరకూ వచ్చినమాట బయటకు రాకుండానే మాయమయింది.

ఎలా చెప్పగలడా మాట? తనకంటె పెద్ద అధికారి, ఇల్లూ, నిద్రా వదలి స్టేషన్ కెళ్ళి చాలా వ్యవహారాలు చూడాలని అంటూంటే తను ఇంటికెళ్తాననటం-ఎంత సిల్లీగా ఉంటుంది?

అయిష్టంగానే రావ్‌ని వెంబడించాడు మహీధర్.

"రాధాకృష్ణ ఏరీ?" డిప్యూటీ కంట్రోలర్ గణేష్ నడిగాడు రావ్.

"ఆయన ఛాంబర్‌లో ఉన్నారు సార్!"


"త్వరగా పిలవండి! మేము స్టేషన్ కెళ్ళాలి!"

"అలాగేసార్!" గణేష్ డి. ఇ యస్ (డివిజనల్ ఇంజనీర్) రూమ్ వేపు పరుగెత్తాడు.

రావ్ మహీధర్ మెట్లదగ్గరకొచ్చి నిలబడ్డారు. గాలి భయంకరంగా వీస్తోంది. అంతా అంధకారం! ఎవరయినా రోడ్డుమీద కెళితే తప్పక ఎగిరిపోవటం ఖాయమని తెలిసిపోతోంది గాలి ఉధృతం చూస్తూంటే.

డి. ఇ యస్. జీప్ డ్రైవర్ కన్నారావ్. స్టాఫ్ కార్ డ్రైవర్ ఖాదర్ ఓ మూల కూర్చుని మాట్లాడకుంటున్నారు.

రావ్‌ని చూడగానే ఇద్దరూ చేతిలోని సిగరెట్లు అవతల పారేసి లేచి నిలబడ్డారు
"ఖాదర్! మనం స్టేషన్‌కెళ్ళాలి!" అన్నాడు రావ్ గట్టిగా వినిపించేలా అరుస్తూ
"అలాగే సార్!"
పరుగుతో వచ్చి డోర్ తెరిచి పట్టుకున్నాడతను. ఒక్కసారిగా వర్షపుజల్లు వేగంగా కార్లోకి జొరబడి సీట్లు తడిపేసింది.
ఫ్రంట్ సీట్లో రావ్ కూర్చోగానే రాధాకృష్ణ వచ్చి కారు దగ్గర నిలబడ్డాడు
"నన్ను పిలిచారా?" అడిగాడితను.
"మనం వెంటనే స్టేషన్ కెళ్ళాలి! పదండి!" అన్నాడు రావ్.
"సారీసార్! నేను రావటం లేదు!"
రావ్‌తోపాటు మహీధర్ కూడా ఆశ్చర్యపోయాడు. డి ఆర్. ఎమ్. చెప్పినట్లు చేయడమేకాని ఇలా మాటాడిన ఆఫీసరెవర్నీ తను చూడలేదు. అధైర్యం ఆ తెగింపూ తనకుంటే ఎంత బావుండేది? ఈ పాటికి వెచ్చటి తులసి కౌగిట్లో-యుగయుగాలుగా పేరుకుపోయిన కోరికను అవిరి చేస్తూ-
"మిష్టర్ రాధాకృష్ణా! డిసీజ్ ఎమర్జెన్సీ! నాకు మీ సహాయం చాలా అవసరం! మీరు రాకపోతే ఎలా?" అడిగాడు రావ్ శాంతంగా.
"అయామ్‌సారీ! ఇది మీ స్వంత పని అయినట్లయితే అయామ్ రెడీ! అఫీషియల్-నో!" ఖచ్చితంగా చెప్పాడతను
రావ్‌కి అర్థమయింది.
రాధాకృష్ణ సికింద్రాబాద్ డివిజన్‌లో డివిజనల్ ఇంజనీర్‌గా పని చేస్తున్నప్పుడు అతనికీ ఛీఫ్ ఇంజనీర్ బాలసుబ్రమణ్యానికి రైల్వే కంట్రాక్ట్స్ విషయంలో చాలా పెద్ద గొడవ జరిగింది.
ఆ ఛీఫ్ ఇంజనీర్ చాలా అవినీతిపరుడని ప్రసిద్ధి. తన అధికారంతో మిగతా ఇంజనీరింగ్ అధికారులను లోబరుచుకుని లక్షలకు లక్షలు గడించటం అందరికీ తెలుసు. అయితే అది ప్రశ్నించే ధైర్యం ఎవరికీ లేదు. ఎందుకంటే అతనికి రైల్వే బోర్డులో చాలా ఇన్‌ఫ్లుయన్స్ ఉంది. తనతో పేచీ పెట్టుకున్న ఓ జనరల్ మేనేజర్ని అతను నార్త్ ఫ్రాంటియర్ రైల్వేకి బదిలీ చేయించాడు. దాంతో అతనికి అడ్డనేది లేకుండా పోయింది.
ఆ పరిస్థితిలో రాధాకృష్ణ సికింద్రాబాద్ వచ్చాడు. జాయినయిన కొద్ది రోజులకే ఛీఫ్ ఇంజనీర్‌తో పేచీ మొదలయింది.
"నీకు వారం రోజుల్లో ట్రాన్స్‌ఫర్ ఆర్డర్స్ ఇస్తాయి! జాగ్రత్త" అంటూ బెదిరించాడు ఛీఫ్ ఇంజనీర్.
"అయ్‌డోంట్ కేర్!" అన్నాడు రాధాకృష్ణ.
ఆ తరువాత కార్యక్రమం చాలా త్వరత్వరగా జరిగింది సంవత్సరంలో ఆరు ట్రాన్స్‌ఫర్లు-రావలసిన ప్రమోషన్ రాకపోవటం-ఇంక్రిమెంట్స్ ఆగిపోవటం-లాంటి వాటిని ఎంతో అవమానంతో భరించాల్సి వచ్చింది.



జరిగిన అన్యాయాల్ని జనరల్ మేనేజర్ దృష్టికి తీసుకెళ్ళాడు.

"సారీ రాధాకృష్ణా! బాలసుబ్రమణ్యం ఎంత అవినీతిపరుడో నాకు తెలుసు అంతే కాదు. రైల్వేబోర్డులో ఎంత ఇన్‌ఫ్లుయెన్స్ కలవాడో కూడా నాకు బాగా తెలుసు! అంచేత నేను జోక్యం చేసుకుని-కాంప్లికేషన్స్‌లో ఇరుక్కోవటం నాకిష్టం లేదు. నా కెరియర్ నాకు చాలా ముఖ్యం" అన్నాడు జనరల్ మేనేజర్.

అక్కడ మొదలయింది అతని కసి!

ఆరోజు నుంచీ అతను మారిపోయాడు. అది వరలా రైల్వే పనులు చొరవ తీసుకుని చూడటం మానేశాడు. కంట్రాక్టర్ల మోసాన్ని, రైల్వే వర్క్సుకి సంబంధించిన అక్రమాల్ని గాలికి వదిలేశాడు. ఆఫీస్‌కి సరిగ్గా వెళ్ళడం కూడా లేదు. దానికితోడు తాగుడు!

తనకు జరిగిన పరాభవాన్ని, పరాజయాన్ని-మరిపింపజేసే ఆయుధం అదొక్కటే! రావ్‌కి ఏం చెయ్యాలో తోచటం లేదు.

డివిజన్‌కి ఉన్నతాధికారిగా రాధాకృష్ణ మీద చర్య తీసుకోవచ్చు. తనకా అధికారాలున్నాయ్. కానీ దానివల్ల ప్రస్తుతం ఎలాంటి ఉపయోగమూ లేదు. ఈ సైక్లోన్‌లో తనకు అతని సహాయం చాలా అవసరం! రాధాకృష్ణ మిగతా అందరిలాంటి ఇంజనీర్ కాదు. అతని మెదడు తెలివితేటలతో క్రిక్కిరిసిన పాకెట్ లాంటిది.

అనేక సందర్భాలలో తనా విషయం గమనించేడు.

అతనినిప్పుడు ఎలా కన్‌విన్స్ చేయాలా అని కొద్ది క్షణాలు ఆలోచించాడు రావ్. బెదిరించటం వల్ల అతను మరింత రెచ్చిపోయే అవకాశం ఉంది గానీ సహకరించే

ప్రశ్నే లేదు. కేవలం అతని మానవత్వాన్ని సునిశితంగా తట్టి లేపటమే మిగిలిన మార్గం!

"రాధాకృష్ణా" పిలిచాడు రావ్.

"యస్సార్!"

"నీకు ఎంత మంది పిల్లలు?"

రావ్ డిసిప్లినరీ యాక్షన్ గురించి మాట్లాడుతాడనుకున్నాడు రాధాకృష్ణ. అలా మాట్లాడితే ఎలా రిటార్ట్ చేయాల్సింది ముందే ప్రిపేర్ అయిపోయాడు.

కానీ ఒక్కసారిగా విషయం కుటుంబం మీదకు మళ్ళేసరికి అతను తడబడక తప్పలేదు.

"ఇద్దరు పిల్లలు సార్!"

"ఏం చదువుతున్నారు?"

"టెన్త్-సెవెన్త్-"

"నాకూ ఓ పాప ఉంది రాధాకృష్ణా! పిల్లలందరినీ మనం ప్రేమగా, ఆప్యాయంగా చూడాలికదూ?"

రాధాకృష్ణకేమీ అర్థం కావటంలేదు.

"మన పిల్లలాంటి పిల్లలు అనేకమంది వాళ్ళ తల్లిదండ్రులతోబాటు ఈ సైక్లోన్‌వల్ల రైల్వేస్టేషన్లో ఎటూ కదలకుండా ఇరుక్కుపోయారు. ప్లాట్‌ఫారంమీద ఈ గాలిలో ఈ వర్షంలో వాళ్ళలా ఎంత ఇబ్బంది పడతారో కొంచెం ఆలోచించండి! ఇలాంటి పరిస్థితిలో మనం వాళ్ళకు సహాయం చేసి వీలయినంత త్వరలో ట్రైన్స్ నడిపి ఎవరింటికి వాళ్ళను పంపటం మన బాధ్యత కాదంటారా?"

రాధాకృష్ణలో చలనం కనిపించింది.

ఓ క్షణం రావ్‌వేపు చూశాడు.

తర్వాత మాట్లాడకుండా కార్ బాక్‌డోర్ తెరచుకుని లోపల కూర్చుని డోర్ వేశాడు.

"థాంక్యూ!" అన్నాడు రావ్ అతనివంక చూడకుండానే.



● ఆఫీసరు వస్తూనే గుమాస్తా రామనాథాన్ని పిలిచాడు.

"చూడు రామనాథం! నిన్న ఈ అల్మారా సొరుగులో వంద రూపాయలు ఆఫీస్ డబ్బు పెట్టాను. ఇప్పుడు చూస్తే అది కాస్తామాయమయింది. ఈ అల్మారా తాళం చేతులు మనిద్దరి దగ్గరే ఉన్నాయ్! ఏమంటావ్ మరి?"

రామనాథం ఓ క్షణం ఆలోచించాడు.

"ఇంకేం చేస్తామండీ! ఇద్దరం చెరో యాభయ్ వేసుకుందాం!"



మహీధర్ కూడా కారు ఎక్కగానే కారు ముందుకి కదిలింది నెమ్మదిగా!

● ● ●

తలాకిట్లో మిగతా పిల్లలందరూ ఆడుతోంటే ఎనిమిదేళ్ళ సుహాసిని మాత్రం ముడుచుకుని కూర్చుంది.

ఇంట్లోనుంచి బయటికొచ్చి సుహాసిని కోసం వెతికిన రాధకు, సుహాసిని ఒంటరిగా ముడుచుకుని కూర్చోవటం కనిపించేసరికి గుండెలు జల్లుమన్నాయ్. ఒక్క పరుగుతో ఆ పాపను చేరుకుందామె.

"ఏమయిందమ్మా! ఎందుకలా కూర్చున్నావ్!" ఆత్రుతగా అడిగిందామె సుహాసినిని ఎత్తుకుంటూ.

"ఊరికే!" అంది సుహాసిని.

"మరి ఆ పిల్లలతో ఆడుకోవేం?"

సుహాసిని జవాబివ్వలేదు.

"జ్వరమొచ్చినట్లుందా?"

లేదన్నట్లు తలూపిందామె.

"ఆయాసంగా ఉందా?"

"లేదు-"

"లోపల పడుకుంటావామ్మా?"

"ఊఁ!"


రాధ ఆ పాపను లోపలకు తీసుకెళ్ళి మంచంమీద పడుకోబెట్టింది.

"కొంచెం పాలు తెచ్చివ్వనా?"

"వద్దు!"

రాధకు కాళ్ళూ చేతులూ ఆడటంలేదు. కళ్ళల్లో నీళ్లు నిండి రాలిపోతున్నాయ్ తన

ప్రమేయం లేకుండానే.
చలపతి త్వరగా ఆఫీస్‌నుంచి ఇంటికి వచ్చేస్తే బావుండుననుకుంది. బయటికొచ్చి రోడ్‌వేపు చూసింది. అతన్జాడ కనిపించలేదు.
మొదటిసారి ఈ జబ్బు వచ్చినప్పుడు ఇలాగే మంచంమీద పడుకుని బిగ్గరగా ఏడ్చేసింది సుహాసిని.
తనూ చలపతే ఖంగారుపడి అప్పటికప్పుడు స్కూటర్‌మీద డాక్టర్ దగ్గరకు తీసుకెళ్ళారు.
"కంజెనిటల్ ఎబ్‌నార్మాలిటీ ఆఫ్ హార్ట్" అన్నాడు డాక్టర్ పరీక్షించి కొద్దిసేపట్లో పాప నవ్వుతూ లేచి నిలబడింది,
అది గుండెకు సంబంధించిన భయంకరమయిన వ్యాధి అని తెలిసేసరికి తనింక దుఃఖం ఆపుకోలేకపోయింది.
"డాక్టరుగారూ! ఎలాగయినా నా పాపను రక్షించండి! ఎంత డబ్బు ఖర్చుచేయమన్నా చేస్తాము-"
"ఇప్పుడు నేను చేయగలిగిందేమీ లేదమ్మా! హార్ట్ స్పెషలిస్ట్ దగ్గరి కెళ్ళాలి! ఆయన వీలునిబట్టి సంవత్సరం లోపుగా ఆపరేషన్ డేట్ ఇస్తారు. అంతవరకూ వేచి ఉండటమే!"
"ఒకవేళ ఈ లోపల మళ్ళీ ప్రమాదం వస్తే ఎలాగండి?" ఆవేదనతో అడిగాడు చలపతి.
"హార్ట్ డికంపెన్సేషన్ అయితే ఎమర్జెన్సీ ఆపరేషన్ చేస్తారు! అంతవరకూ ఎలాంటి భయమూలేదు! అయితే ముంచుకొచ్చినప్పుడు మాత్రం నిర్లక్ష్యం చేయకండి! వెంటనే హాస్పిటల్లో ఎడ్మిట్ చేయండి!" అంతవరకూ పాపను గాజుబొమ్మలా చూచుకోవాలి!"
ఇంటికి తిరిగివచ్చారు.
ఆ తరువాత వారంరోజుల వరకూ ఇద్దరూ మామూలు మనుషులు కాలేకపోయారు. చలపతి చిన్నపిల్లాడికంటె అన్యాయం అయిపోయాడు సుహాసినిని తనపక్కనే పడుకోబెట్టుకుని ఆమె చూడకుండా ఏడ్చేస్తూండేవాడు. తనే ధైర్యం చెప్పేంది తనికి.
ఆరోజునుంచీ సుహాసినిని నిజంగా గాజుబొమ్మలాగానే కాపాడుతున్నారిద్దరూ.
ఆమె కోరిందల్లా నెరవేర్చటం! అడిగినవన్నీ కొనివ్వటం-
రెండుమూడుసార్లు జ్వరం వస్తే డాక్టర్ దగ్గరకు పరుగెత్తారు గానీ ఆయన జ్వరానికీ పాపకున్న గుండెజబ్బుకీ ఏమీసంబంధం లేదని చెప్పాక అప్పుడు ఊరటచెందారు.
స్కూల్లోకూడా టీచర్లకూ, హెడ్మాస్టర్లకూ అందరికీ సుహాసిని 'జబ్బు' గురించి తెలుసు. అంచేత ఆమెకు ఎలాంటి ఇబ్బందీ, అలసటా కలుగకుండా, ఆమె ఏం పొరబాటు చేసినా కేకలేయకుండా జాగ్రత్తగా కనిపెట్టి ఉంటారు. ముఖ్యంగా



సుహాసిని క్లాస్ టీచర్ స్వప్న సుహాసినిని ఎంతో ప్రేమగా చూచుకుంటుంది.
దూరంగా చలపతి స్కూటర్‌మీద వస్తూ కనిపించాడు రాధకి.
అతనిని చూడగానే ఆమెకు కొండంత ధైర్యం వచ్చింది.
లోపలికు వెళ్ళి సుహాసినికోసం చూసింది.
సుహాసిని మంచంమీద కనిపించలేదు. భయం మళ్ళీ నరాల్లోంచి పాకింది.
"సుహాసినీ..." చుట్టూ చూస్తూ పిలిచిందామె.
''మ్యావ్..."అంటూ మంచంకిందనుంచీ వినిపించింది.
చటుక్కున కూర్చుండిపోయి, వేగంగా కొట్టుకుంటున్న గుండెలతో మంచంకింద చూసింది.
సుహాసిని నవ్వుతూ బయటికొచ్చింది.
''భయపడిపోయావ్ కదమ్మా!" రాధ మెడచుట్టూ చేతులువేసి అడిగింది.
"అవునమ్మా! నిజంగానే భయపడ్డాను-"
"నేను తలుపుచాటున దాక్కుని డాడీ రాగానే "భౌ" అంటూ దడిపిస్తాను. అమ్మా! నువ్వు డాడీతో చెప్పకే "
"చెప్పనులే! పద-డాడీ వస్తున్నారు మరి!''
సుహాసిని పరుగున వెళ్ళి తలుపుచాటున నక్కింది. అప్పుడే చంపతి లోపలికొస్తూ సుహాసిని భౌ మంటూ బయటికొచ్చి 'బాబోయ్' అంటూ భయపడినట్లు యాక్షన్ చేసి ఆమె నెత్తుకుని ముద్దు పెట్టుకున్నాడు.
"టీ" తాగుతోంటే రాధ సుహాసిని విషయం మాట్లాడిందతన్తో.



రైల్వే అధికారులకు ఓ పెద్దమనిషి దగ్గర్నుంచి ఉత్తరం వచ్చింది.

"అయ్యా! ఈ నెల పద్దెనిమిదో తారీఖున సికింద్రాబాద్-బొలారం స్టేషన్లమధ్య తెల్లారుజామున పెద్దగా కూతపెడుతూ అందరికీ నిద్రాభంగం కలిగించిన 8-40 లోకల్ డ్రైవర్ పేరు దయచేసి తెలుపగలరని ఆశిస్తున్నాము. ఎందుకంటే పాపాయిలందరికీ అతనిపేరే పెట్టాలిగనుక."

"ఇందాక ఎందుకో డల్‌గా ఓమూల కూర్చుందండీ! నాకు భయంవేసింది కాలోగా మళ్ళీ కోలుకుంది!"

"అందుకే దీనిని ఎక్స్‌కర్షన్ పంపటం నాకిష్టంలేదు-కానీ పంపకపోతే మొండిపట్టుపట్టి ఏడుస్తూ కూర్చుంటుందేమోనని భయం! అలా స్ట్రెయిన్ అయినాగాని మంచిది కాదుగదా..."

"స్వప్న టీచర్ తనే జాగ్రత్తగా తీసుకెళ్ళి-మళ్ళీ మనకు అప్పజెప్తానందికదండీ! ఆ అమ్మాయికి సుహాసినంటే ఎందుకో మరి ప్రాణం!"

"ఆ మాట నిజమేననుకో" అన్నాడేగానీ చలపతికి సుహాసినిని ఎక్స్‌కర్షన్ పంపటానికి మనసు అంగీకరించటంలేదు. ఏదో భయం-దిగులు-

"అమ్మా! నాసూట్ కేస్‌లో బట్టలు సర్దేయ్! మా టీచరొచ్చేస్తుందమ్మా-" హడావిడిగా వచ్చింది సుహాసిని.

రాధ చిన్న సూట్‌కేస్ తీసుకొచ్చి సుహాసిని ఫ్రాక్‌లు అందులో ఉంచింది. సుహాసిని రెండు రోజులపాటు తనకు కనబడదు అనుకుంటూంటే మనసు బరువెక్కిపోతోంది. మొదటి రోజు ధవళేశ్వరం - రెండోరోజు సింహాచలం-అప్పుడుగాని ఇంటికిరారు.

"అమ్మా! మా స్వప్నా టీచరు వచ్చేసింది..."ఆనందంగా అరుస్తూలోపలికొచ్చింది సుహాసిని.

○ ○ ○ ○

కారు విజయవాడ రైల్వే స్టేషన్ చేరుకుంది. రావ్, శశిధర్, రాధాకృష్ణ కారుదిగి వెయిటింగ్ హాల్ వైపెళ్ళసాగారు. వెళ్ళేలోగానే ముగ్గురూ చాలా వరకూ తడిసిపోయారు విసిరికొట్టే జల్లుకి.

వెయిటింగ్ హాలంతా జనంతో క్రిక్కిరిసిపోయి ఉంది. సాయంత్రంనుంచీ రైళ్ళల్లో దిగిన ప్రయాణికులూ, ప్రయాణం చేయడానికి చేరుకున్న ప్రయాణీకులూ పోగవడంతో లోపలకు నడిచేందుకు దారికూడా లేకుండా పోయింది.

అందరినీ తోసుకుంటూ, మధ్య నుంచి దారిచేసుకుంటూ ప్లాట్‌ఫారంవైపు నడవసాగారు.

గేట్ దగ్గర టికెట్ కలెక్టర్స్ ఎవరూ లేరు.
1-ఏ ప్లాట్‌ఫారం కూడా జనంతో క్రిక్కిరిసి ఉంది బ్రిడ్జిమీద నుంచీ మెయిన్ ప్లాట్‌ఫారం చేరుకోవడం చాలా కష్టమయిపోయింది. ఉండుండి పక్కనున్న కమ్మీలు పట్టుకోపోతే బాలెన్స్ తప్పేంత వేగంగా వీస్తోంది గాలి. బ్రిడ్జి దిగేసరికి పూర్తిగా తడిసిపోక తప్పలేదు,
స్టేషన్ మాస్టర్ ఆఫీస్ దగ్గర మరీ దారుణంగా ఉంది పరిస్థితి. జనం విపరీతంగు గుమికూడిపోయారు.
అందరి మొఖాల్లోనూ ఆందోళన, ఆత్రుత.
స్టేషన్ మాస్టర్‌ని చేరుకోవడానికి ముగ్గురూ ప్రయత్నించారుగానీ లోపలకు జొరబడడం సాధ్యం కావటంలేదు. ఎవరి హడావిడి వాళ్ళది. ఎవరి గొడవ వాళ్ళది.
"మెడ్రాస్ డైరెక్షన్ ట్రైన్స్ నడుస్తాయా?"
"సైక్లోన్ ఎప్పటికి తగ్గుతుందండీ?"
"హైద్రాబాద్ వేపు రైళ్ళు వెళ్తాయా?"
"ఢిల్లీ ట్రైన్స్‌కా క్యా హాలత్ హై భయ్యా?"
ప్రశ్నల సైక్లోన్‌లో ఇరుక్కుపోయారు స్టేషన్ స్టాఫ్
ఏ.ఎస్.ఎం వెంకటేశ్వరరావ్ ఓపిగ్గా జవాబు లిస్తున్నాడు అందరికీ. గంటల కొద్దీ అలా జవాబులు చెప్పాలంటే విసుగ్గా ఉందనికి. అక్కడి నుంచి కాసేపు పారిపోవాలనుంది.

నిజానికి తనకే పరిస్థితేమిటో సరిగ్గా తెలీదు.
ఏయే ట్రైన్స్ ఎంత సేపు ఆగి ఉంటాయో, ఏయే ట్రైన్స్ కాన్సిల్ అవుతాయో-రాకపోకలు ఎప్పుడు మొదలవుతాయో-ఇవన్నీ ఎవరికీ తెలీదు.
అయినా తను వాళ్ళను సమాధానపర్చడానికి "వేగ్"గా సమాధానాలిస్తూ వస్తున్నాడు.
హఠాత్తుగా అతని దృష్టి జనం మధ్య నుంచీ తన ఆఫీస్‌లోకి తోసుకుంటూ రావడానికి ప్రయత్నిస్తున్న మహీధర్ మీద పడింది. అతని వెనుకే డి. ఆర్. ఎం. రావ్ కూడా కనిపించేసరికి ఛటుక్కున లేచి వెళ్ళి అందరినీ పక్కకు జరిపి వాళ్ళకు విష్ చేస్తూ లోపలకు ఆహ్వానించాడు
వారిని చూడగానే అక్కడకూర్చున్న ఇతర రైల్వే ఉద్యోగులు కూడా నిలబడి విష్ చేశారు వినయంగా.
"కూర్చోండి సార్!" అన్నాడు వెంకటేశ్వర్రావ్ మర్యాదగా.
ముగ్గురూ కుర్చీలో కూర్చున్నారు.
"ఇంతవరకూ ఏమేం ట్రైన్స్ రెగ్యులేట్ అయినాయో చెప్పండి!" జేబులోనుంచి కర్చీఫ్ తీసి మొఖం, తలా తుడుచుకుంటూ అడిగాడు రావ్.
"వన్-ఏ లో తిరుమల ఎక్స్‌ప్రెస్ ఉంది సార్! నెంబర్ 'వన్' లో తిరుపతి పూరి-నెంబర్ టూ ప్లాట్‌ఫారంమీద కాకినాడ పాసింజర్ - నెంబర్ త్రీలో ఢిల్లీ మద్రాస్ జనతా, నెంబర్ ఫోర్‌లో నర్సాపూర్-హైద్రాబాద్ ఎక్స్‌ప్రెస్, నెంబర్ ఫైవ్‌లో హైద్రాబాద్-మద్రాస్, నెంబర్ 'సిక్స్' లో 8 డౌన్ గోదావరి-"
గడగడ ఎక్కాలు అప్పజెప్పినట్లు చెప్పాడతను.
"సిగ్నల్స్ దగ్గర ఏమయినా ట్రైన్స్ ఉన్నాయా?"
"అవున్సార్! ఢిల్లీ-మద్రాస్ జి. టి. వెస్ట్‌కాబిన్ దగ్గరుంది." రావ్ కొద్దిక్షణాలు ఆలోచించాడు "వేరీజ్ ఎస్. ఎస్?"
"ఇప్పుడే ఆయన రూము వేపు వెళ్ళారండీ? రింగ్ చేయమంటారా?"
"వద్దులే! మేమే అక్కడికి వెళ్తాం!"


విజయవాడ నుంచి బందరు వెళ్ళే రైలు అతి నెమ్మదిగా పోవడం ప్రయాణీకులకు విసుగు కలిగించింది.

బండి వెళ్తూండగానే ఓ ప్రయాణీకుడు దిగి ఇంజన్ దగ్గరకెళ్ళి దాన్తోపాటే నడుస్తూ డ్రైవర్‌మీద మండిపడ్డాడు.



"ఏమయ్యా! ఇంతకంటె వేగంగా వెళ్ళడం చేతకాదా?"

"ఎందుకు వెళ్ళలేనయ్యా! కానీ వెధవది రూల్స్‌ప్రకారం నేను ఇంజన్‌తోపాటే వెళ్ళాలి...." చిరాగ్గా అన్నాడు డ్రైవర్.



రావ్ లేచి నిలబడ్డాడు.
అ తవరకూ వారిని గమనిస్తోన్న ప్రయాణీకులకు రావ్ చాలా పెద్ద రైల్వే అధికారి అన్న విషయం తెలిసిపోయింది.
దాంతో ఒక్కొక్కమ్మడిగా రావ్‌ని చుట్టుముట్టేశారు.
"ట్రైన్స్ ఎప్పుడు నడుస్తాయ్?"
"వాటీజ్ ద యాక్చువల్ పొజిషన్ సార్?"
"ఈజ్ ది సైక్లోన్ సో సివియర్?"
"ప్లీజ్ అస్క్ ది స్టేషన్ మాస్టర్..." అని జవాబిస్తూ అక్కడినుంచి బయట పడ్డాడు రావ్.
ముగ్గురూ స్టేషన్ సూపరింటెండెంట్ రూమ్‌కి చేరుకున్నారు. లోపల రంగనాయకులు కనిపించకపోయేసరికి రావ్‌కి చిరాకు కలిగింది.
"ఎస్.ఎస్. ఎక్కడికెళ్ళినట్లు?" వాచీ చూసుకుంటూ స్వగతంగా అన్నాడతను.
"ప్లాట్‌ఫారం మీదెక్కడయినా ఉన్నాడేమో చూసి వస్తానండీ-" అంటూ బయటికి వెళ్ళాడు మహీధర్.
"రాధాకృష్ణా! మైక్రోవేవ్‌లో డి.ఆర్.ఎం., సికింద్రాబాద్ రెసిడెన్స్ దొరుకుతుందేమో ప్రయత్నించండి!" అన్నాడు రావ్.
రాధాకృష్ణ టేబుల్ మీదేవున్న రైల్వే డైరెక్టరీ తీసుకుని నంబరుకోసం వెతకసాగాడు
రంగనాయకులు ఆ పాపను వాళ్ళ తల్లిదండ్రులకు అప్పజెప్పి తిరిగి తన రూమ్‌కి చేరుకున్నాడు
తీరా రూంకి అడుగుపెట్టి తన టేబుల్ కెదురుగ్గా కూర్చున్న రావ్‌ని, రాధాకృష్ణని

చూసేసరికి - వాళ్ళని అంతకు ముందెక్కడో చూసినట్లనిపించింది.
ముఖ్యంగా రావ్ ముఖం చాలా పరిచితంగా కనబడుతోంది.
ఎవరయి ఉంటారు వాళ్లు? రైల్వే అధికారులేనా? ఏమో అయివుండవచ్చు! అంతలోనే రంగనాయకులుకు అనుమానమొచ్చింది.
ఒకవేళ వీళ్ళు ఏ కోడిగుడ్ల వ్యాపారస్తులో, ముక్కుపొడుం కంపెనీ సేల్స్‌మన్లో కాదుగదా! అందరూ తనకెందుకనో పాత పరిచయస్తుల లాగానే కనబడతారు పాతికేళ్ళనుంచీ అన్నీ జంక్షన్ స్టేషన్లలోనే పనిచేయటంవల్ల ఎవరి ముఖం చూసినా అంతకు ముందెక్కడో చూసినట్లూ బాగా తెలిసినట్లూ అనిపిస్తుంది. అందాకా ఎందుకు? తను ఇప్పటికిప్పుడే రెండుసార్లు ఎవర్నో చూసి రైల్వే అధికారులనుకుని నానా చాకిరీ చేశాక - వాళ్ళకూ రైల్వేకి ఎలాంటి సంబంధం లేదని తెలిసింది. కనుక తను ఇకనుంచీ చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని నిర్ణయించుకున్నాడు. ఎవరైనాసరే - ప్రశ్నలతో ముంచెత్తి నిజం బయటకు లాగి అప్పుడుగాని సేవలు చేయకూడదు.
"మీరెవరో తెలుసుకోవచ్చా?" రెండుచేతులూ నడుముమీద పెట్టుకుని ఠీవిగా అడిగాడు రావ్‌వంక చూస్తూ.
రావ్‌కి ఒళ్ళుమండిపోయింది.
తనకు "విష్" చేయకపోగా, ఎవరో ప్రయాణీకుల్ని ప్రశ్నించినట్లు ప్రశ్నించటం

మరీచికాకు కలిగించింది.

రాధాకృష్ణ ఆశ్చర్యంగా డి.ఆర్.ఎమ్ ముఖంలోకి చూశాడు.

"యస్. మిస్టర్—వాట్ ఎబౌట్ యూ-హూ ఆర్ యూ?" ఈసారి ఇంకొంచెం దబాయిస్తూ రాధాకృష్ణనడిగాడతను.

రాధాకృష్ణకు నవ్వొచ్చింది.

"అయితే మీకు మీ డివిజన్ అధికారులకే తెలీదన్నమాట! హి ఈజ్ అవర్ డి.ఆర్.ఎమ్..." అన్నాడు రావ్‌ని చూపుతూ.

దాంతో రంగనాయకులు పై ప్రాణం పైనే ఎగిరిపోయింది, ఇంతసేపూ అడ్డమైనా కృకూ విష్ చేసి, తెగ మర్యాదలుచేసి తీరా డి ఆర్.ఎం. స్టేషన్‌కొచ్చేసరికి వెధవ పని చేసేశాడు


ఇక తన పని గోవిందా! తన ప్రమోషన్ గోవిందా!

"గుడీవినింగ్ సార్! ప్లీజ్ ఎక్స్‌క్యూజ్ మి! కొంచెం కంట్లో దుమ్ముపడి-అమ్‌పిన్ వర్షం-సరిగ్గా చూళ్ళేదు. అందుకని...ప్లీజ్ ఎక్స్‌క్యూజ్ మిసార్..." తడబడుతూ వినయంగా రావ్‌కి విన్నవించుకున్నాడు.

"ఇట్సాల్ రైట్-మీ కంటిచూపు బావుండలేదన్నారు కనుక-రేపే రైల్వే హాస్పిటల్లో *విజన్ టెస్ట్ చేయించుకోండి!" కటువుగా అన్నాడు రావ్.

రంగనాయకులు గుండెలవిసిపోయినయ్.

*విజన్ టెస్ట్ అంటే రైల్వేలో ఉద్యోగుల కంటిచూపుని పరీక్షించే విధానం. దీనిని ఉద్యోగులమీద కక్షసాధింపు చర్యగా ఎడ్మినిస్ట్రేషన్ తరచు ఉపయోగిస్తూంటుంది. ఎంత సర్వీసున్నా సరే-ఇందులో ఫెయిలయితే ఉద్యోగం కోల్పోవలసిందే! ప్రత్యా



న్యాయంగా-ఎన్నో నెలలు-సంవత్సరాలు-ఉద్యోగిని నానా అవస్థలూ పెట్టి ఇంకో చిన్న ఉద్యోగం ఇవ్వటం సర్వసాధారణంగా జరుగుతూంటుంది. ముఖ్యంగా ఈ టెస్ట్‌కి బలి అయ్యేవాళ్ళు స్టేషన్‌మాస్టర్లు, గార్డులు, డ్రైవర్లు]

"యస్సార్! అలాగే వెళ్తాను-" భయపడిపోయి, దీనంగా జవాబిచ్చాడు రంగనాయకులు

సరిగ్గా ఆ సమయంలోనే మహీధర్ లోపలికొచ్చేసరికి సాక్షాత్తూ దేవుడే తనను రక్షించడానికి ఆ రూపంలో వచ్చాడనిపించిందతనికి.

"గుడీవినింగ్‌సార్!" అంటూ ఎంతో వినయంగా విష్ చేశాడు.

"గుడీవినింగ్! వేర్ వర్ యూ? నేను మీకోసం ప్లాట్‌ఫారమంతా వెతికాను!" అన్నాడు మహీధర్ తనూ ఓ కుర్చీలో కూర్చుంటూ.

"సార్! డి.ఆర్.ఎం. సికింద్రాబాద్ ఫోన్లో వున్నారు-" అంటూ ఫోన్ రావ్‌కందించాడు రాధాకృష్ణ.

రావ్ ఫోన్ అందుకున్నాడు.

"హలో సుందరేశన రావ్ హియర్!"

"థాంక్‌గాడ్! మిమ్మల్ని కాంటాక్టు చేయమని సి.వో.పి.యస్ (చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంట్) ఇంతకుముందే చెప్పారు!"

"ఇప్పుడు ప్రాబ్లెమ్ ఏమిటంటే మా డివిజన్‌లో చాలా చోట్ల కమ్యూనికేషన్స్ పోయాయి. ట్రాక్ పొజిషన్ ఎలా వుందో తెలీదు. విజయవాడ స్టేషన్ కటాఫ్ అయిపోయింది. ప్రస్తుతం మెడ్రాస్, వైజాగ్ డైరక్షన్ ట్రాఫిక్ అంతా ఇక్కడే రెగ్యులేట్ చేస్తున్నాము. సో, మీరు ఢిల్లీ నుంచి సౌత్‌కి వెళ్ళే ట్రైన్స్ అన్నీ వయా సికింద్రాబాద్, వాడి డైవర్టు చేయవల్సి ఉంటుంది. జనరల్ మేనేజర్‌తో ఇంతకుముందే మాట్లాడాను...."

"ఆల్‌రైట్-రావ్! [illegible] విల్ మేక్ దోజ్ ఎరేంజ్‌మెంట్స్!"

"థాంక్‌యూ!"

"గుడ్‌నైట్-"

ఆ సంభాషణ వింటున్న మహీధర్ తేలికగా గాలి పీల్చుకున్నాడు. రావ్ చెప్పినట్లు ఢిల్లీ మెడ్రాస్ ట్రైన్స్ అన్నీ వాడి, గుంటకల్ మీదుగా మళ్ళిస్తే సగం తలనొప్పి తగ్గిపోతుంది.


"మహీధర్!" పిలిచాడు రావ్.

"యస్సార్!"

"ఇప్పుడు మనం ఒక పెద్ద చిక్కు నుంచి బయట పడాలి! అఫ్‌కోర్స్! కరెక్టుగా ప్లానుచేసుకుంటే అదేమంత కష్టం కాదనుకుంటాను-"

మహీధర్ అయోమయంగా చూశాడు అతనికేమీ అర్థం కాలేదు.

"యస్సార్." అన్నాడు వివరాల కోసం ఎదురు చూస్తూ.



"రేపు ఉదయానికల్లా ఇక్కడ సుమారు పది ఎక్స్‌ప్రెస్ ట్రైన్స్ రెగ్యులేట్ అవుతాయ్! అవునా?"

"అవునండీ!"

"అంటే ఈ పది ట్రైన్స్‌లో కలిసి సుమారు ఎంతమంది ప్రయాణీకు లుంటారు?"

మహీధర్ చకచక లెఖలు వేయసాగాడు.

యావరేజ్ మీద ఒక్కొక్క ట్రైన్‌కి పదహారు బోగీలుంటాయి. ఒక్కొక్క కోచ్‌కీ సుమారు 75 మంది ప్రయాణీకులు! అంటే ఒక్కొక్క ట్రైన్‌కి 1200 మంది–పది ట్రైళ్ళకూ కలిపి 12000 మంది–

సుమారు పన్నెండు వేల మంది ఉంటారండీ!"

"ఒకే! వీళ్ళు కాక - ట్రైన్స్ కాన్సిల్ అవటంచేత-బయటి ఊళ్ళకు వెళ్ళాల్సిన చాలా మంది మన స్టేషన్‌లోనే ఇరుక్కుపోయి వుంటారు. వీళ్ళందరూ కలిపి సుమారు మూడు వేల మంది అనుకో! అంటే మనయవాడ స్టేషన్లో రేపు ఉదయానికి ప్రయాణీకుల సంఖ్య సుమారు 15 వేల మంది - అవునా?"

ప్రయాణీకుల సంఖ్యతో ఇప్పుడేం పనిపడిందా అని ఆశ్చర్యపోతూ "అవునండీ! అన్నాడు మహీధర్.

"సో–మనం సుమారు పదిహేను వేల మందికి రేపు ఉదయం ఫలహారాలు - రేపు మధ్యాహ్నానికి భోజనం ఏర్పాట్లు చేయాలి!"

మహీధర్‌తోపాటు, రాధాకృష్ణ కూడా ఉలిక్కిపడ్డారు.

"మైగాడ్" అన్నాడు రాధాకృష్ణ.

"అఫ్‌కోర్స్! రేపు రాత్రికి ఈ సంఖ్య పదివేలకు తగ్గిపోతుంది కనుక ప్రాబ్లెమ్ ఉండదు-"

ఎవ్వరూ మాట్లాడలేదు.

అన్నివేల మందికి ఆ సెక్షన్‌లో అలాంటి భారీ ఏర్పాట్లు చేయటం ఎవరికి సాధ్యం!

"అదిచాలా కష్టం అవుతుందంటానండీ!" అన్నాడు మహీధర్.

"ఎంత కష్టమయినా, ఎన్ని ఇబ్బందులు పడాల్సి వచ్చినా-మనం ఆ ఏర్పాట్లు

చేయక తప్పదు. రెండేళ్ళ క్రితం సైక్లోన్ వచ్చినప్పుడు ప్రయాణీకులు రెండు రోజులు పాటు ఇదే స్టేషన్లో చిక్కుబడి పోవటం-వాళ్ళకి అవసరమయిన కాటరింగ్ ఏర్పాట్లు చేయలేక పోయినందుకు -డి.ఆర్.ఎం.తోసహా కొంతమంది సీనియర్ అధికారులను బదిలీ చేయటం మీకు తెలిసే ఉండి వుంటుంది."

ఆ మాటతో అందరి గుండెలూ బరువెక్కినయ్,

నిజమే! ఇలాంటి సందర్భాలలో రైల్వే మినిష్టర్, రైల్వేబోర్డ్, అందరి దృష్టి విజయవాడ స్టేషన్‌మీదే కేంద్రీకృతమై ఉంటుంది. న్యూస్ పేపర్లలో ఏమాత్రం విమర్శ వచ్చినా అందరికీ చుట్టుకుంటుందా పాపం!

"ఈ పరిస్థితిలో నేను మిమ్మల్ని కోరేదేమిటంటే—బాగా ఆలోచించి-ఏమయినా కన్‌స్ట్రక్టివ్ సజెషన్స్ ఇవ్వగలిగితే-నాకు చాలా సహాయం చేసినవారవుతారు-"

కొద్దిసేపు గదంతా నిశ్శబ్దంగా ఉంది.

అంతవరకూ నిలబడే ఉన్న రంగనాయకుల్ని చూచి "సిట్ డౌన్ రంగనాయకులూ" అన్నాడు రావ్.

దాంలో రంగనాయకులు మొఖం విప్పారింది.

"థాంక్‌గాడ్! డి.ఆర్.ఎం. కోపం తగ్గిపోయినట్లుంది" అనుకుని తన కుర్చీలో కూర్చున్నాడు

"సీనియర్ డి.సి.యస్ (డివిజనల్ కమర్షియల్ సూపరింటెండెంట్.) ని కంటాక్ట్ చేసి అర్జంటుగా స్టేషన్‌కి రమ్మని చెప్పండి! రంగనాయకులితో చెప్పాడు రావ్.

టేబుల్ మీదున్న ఆటోఫోన్ తన దగ్గరకు లాక్కుని రింగ్ చేయసాగాడతను.

మహీధర్ మనసంతా మళ్ళీ తులసిమీద కెళ్ళిపోయింది.

వాడిపోయిన మొఖంతో టైమ్ చూసుకున్నాడతను. రెండవడానికి కొద్దినిముషాలుందింకా!

స్వింగ్ డోర్స్ విసురుగా తెరచుకుని గాలి లోపలకు దూరబడి అంతలోనే వర్షపు జల్లు విసిరింది. టేబుల్ మీదున్న కాగితాలు కొన్ని గాలిపటాల్లా బయటికెగిరిపోయాయ్.

రంగనాయకులు వాటి వెంబడి బయటకు పరుగెత్తాడు.

మహీధర్‌లో అశాంతి క్షణక్షణానికి పెరిగిపోసాగింది.

తులసి తన గురించి ఏమనుకుంటోందో?

ఇంకేమనుకుంటుంది? ఆడదంటే ఆమడదూరం పరుగెత్తే పిరికివాడనుకుంటుంది అసలు తను మొగాడేనా అన్న అనుమానం కలిగినా కలగవచ్చు.

అతనికి రోషం పొంగు కొచ్చింది.

నో! అలా అనుకోడానికి వీల్లేదు. ఈ రాత్రి వృధా కావడానికి వీల్లేదు. తులసి తను దగ్గకుండా తనింటినుంచి బయటికెళ్ళకూడదు. తమ మధ్యఉన్న అనుబంధాన్ని బంధంగా మార్చి తీరాల్సిందే ఈ రాత్రి! ఈ అవకాశం చేజారితే—ఈ అదృష్టాన్ని

ఎవరో తలుపు తట్టేసరికి రంగరాజు వెళ్ళి తలుపు తెరచాడు.

"సార్! లెటర్స్ ఓపెన్‌చేసే మిషన్ కొంటారా?" అడిగాడు సేల్స్‌మన్

"కొనడమా? అదేం ఖర్మయ్యా? ఒకదానిని పెళ్ళి చేసుకుంటేనూ!"

వదులుకుంటే తన జీవితంలో ఇంక తీయని అనుభూతి అంటూ ఏమీ మిగలదు. ఇంక తులసి తనకు కనిపించదు. జీవితాంతం ఆమెమీద కోరికతో తపిస్తూ గడపా ల్సిందే!

ముందు ఒకసారి తులసికి ఫోన్‌చేసి మాట్లాడాలి. తను ఎలాగోలా ఇక్కడినుండి తప్పించుకురావడానికి ప్రయత్నిస్తానసీ, సైక్లోన్ ఎంత ఉధృతంగా ఉన్నా ప్రాణా లకే అపాయం అయినా తను లెఖ్ఖ చేయబోడని-ఇవన్నీ ఆమెకు తెలియాలి!

కానీ ఎలా ఫోన్ చేయటం?

ఇక్కడ అందరి ఎదురుగ్గా ఫోన్ చేసి-ఎలా మాట్లాడడం .

కాటరింగ్ మేనేజర్ రూంలో ఆటోఫోన్‌ఉన్న విషయం గుర్తుకొచ్చింది మహీధర్‌కి. అక్కడయితే తన మాటలు మరొకరు వినే అవకాశం కూడా లేదు.

నెమ్మదిగా లేచి జనంలోనుంచి తప్పించుకుంటూ-వర్షపు జల్లులో తడుస్తూ జారు తున్న నేలమీద జాగ్రత్తగా నడుస్తూ కాటరింగ్ మేనేజర్ రూంకి చేరుకున్నా డతను.

రింగ్ అవగానే తులసి ఫోన్ అందుకుంది..

"హలో తులసీ!"

"ఊఁ!"

"అయాం రియల్లీ సారీ తులసీ!"

నవ్వు-కసిగా, సెక్సీగా-నవ్వులోనే స్వర్గంచవిచూచేంత మధురంగా-స్వర్గంకంటె మధురంగా-

"అనుకోకుండా స్టేషన్‌కొచ్చి ఇక్కడ ఇరుక్కుపోయాను తులసీ!

మా బాస్‌కూడా ఇక్కడే ఉన్నారు. ఇంకొంచెంసేపు ఇక్కడ ఉండాల్సివస్తుంది- ఆ తరువాత..."

నవ్వు!

మళ్ళీ అదే నవ్వు!

ఛాలెంజ్‌చేస్తూ-కవ్విస్తూ-అవహేళనచేస్తూఎలా భరించటం అది?

"తులసీ! ఎందుకు నవ్వుతున్నావ్?"


"నీ టేప్‌రికార్డర్ ఆన్‌చేస్తే ఓ పాట వినిపించింది-"

"ఏమిటాపాట?"

"పాడి వినిపించనా?"

రహస్యంగా మాట్లాడుతున్నట్లు అడిగిందామె.
అబ్బ! కోరికలను పడగలు విప్పించగల స్వరం అది.
"వినిపించు–"
"వేళ చూడా-వెన్నెలాయె
లోనచూడ వెచ్చనాయె
ఎందుకోమరి తెలియాదాయె
రేయిమాత్రం గడచిపోయే-"
రికార్డ్ వింటున్నట్లే ఉంది మహీధర్‌కి.
అంతచలిలోనూ, అంతవర్షంలోనూ, అంత సైక్లోన్‌గాలిలోనూ ఒక్కసారిగా సేంత మత్తు కలిగిస్తోంది.
"నువ్వు ఇంత ఇదిగా పాడతావని నాకు తెలీదు-" అన్నాడు పాట పూర్తికాగానే ఆశ్చర్యంతో
"నాకిష్టమైంది పాటను పొగిడేవాళ్ళుకాదు-"
మహీధర్‌కి అర్థమయింది.
"సారీ తులసీ! తప్పకుండా వచ్చేస్తున్నాను-మహా అయితే ఇంకో గంట! అంతే!"
మళ్ళీ నవ్వు!
విపరీతంగా రెచ్చగొడుతోందా నవ్వు!
"తులసీ ప్లీజ్ డోంట్ లాఫ్!"
ఆమె మరింత విరగబడి నవ్వసాగింది.
రిసీవర్ తక్కిన ఫోన్ మీద పెట్టేశాడతను.
మనసంతా అదోలా అయిపోయింది.
ఒక్కసారిగా ఆవేశం ముంచుకొచ్చిందతనికి!
ఈ ఉద్యోగం, ఈ సైక్లోన్, ఈ వర్షం-వీటన్నిటినీ వదిలించి ఇంటికి పరుగెత్తుకు వెళ్ళిపోవాలని ఉంది. దారిలో ఏంజరిగినా ఫర్లేదు
తరువాత ఏం జరిగినా ఫర్లేదు.
విసురుగా నడిచి ఓవర్‌బ్రిడ్జిమీద కొచ్చాడతను.
స్ట్రెచర్‌మీద ఓ వ్యక్తిని అతి కష్టంమీద తీసుకొస్తూ కనిపించారు కొంతమంది.
"ఏం జరిగింది?" ఆతృతగా అడిగాడు మహీధర్.
"రోడ్డుమీద వస్తోంటే ఎక్కడిదో ఓ రేకు ఎగిరి వచ్చి నడుంమీద గుచ్చుకుంది. నడుము తెగిపోయింది..."
అంతలోనే తను బంతిలా ఎగిరిపోయేంత వేగంగా, బలంగా గాలి విసిరికొట్టింది. తూలి భయంగా ఇనుపకమ్మీ పట్టుకున్నాడు మహీధర్.
ఆ కమ్మీలు లేకపోతే తను ఎగిరి కిందపడినా ఆశ్చర్యపోనక్కరలేదు.

(సశేషం)



తప్పక చూడండి!
కృష్ణంరాజు
సమర్పించు
గోపీకృష్ణా మూవీస్
LAKSHMI PUBS
బొబ్బిలి బ్రహ్మన్న
A
దర్శకత్వం. కె.రాఘవేంద్రరావు B.A. నిర్మాత యు.వి.సూర్యనారాయణరాజు

ట్రాఫిక్

— నాగరాజు



తెలుగులో అబ్‌స్ట్రాక్ట్‌నెస్ వున్న కథలు చాలా తక్కువ.

ఈ కథలో దానితోపాటు కాసింత సెంటిమెంట్ - మానసిక విశ్లేషణ కూడా వున్నాయి, రచయిత నాగరాజు లబ్ధ ప్రతిష్టుడు కాడు కానీ, రాబోయే ఒక మంచి రచయితని ఇతడిలో చూడ గలుగుతోంది జ్యోతి. ఈ కథ మీద మీ అభిప్రాయాలు ఆశిస్తున్నాము.

రచయిత తన చిరునామా పంప వలసిందిగా మనవి,

ఎడిటర్

ఆ క్షణం మేము చచ్చిపోయామే అనుకున్నాము.

ట్రాఫిక్ పోలీస్ తికమక పడిపోయాడు. నిస్సహాయంగా నిలబడిపోయాడు. మర్నాడు పేపర్లో, సాయంకాలం ప్రాంతీయ వార్తల్లో కనిపించబోయే, వినిపించబోయే ప్రమాద వార్త తప్పిపోవటా

నికి శక్తీ, వ్యవధీ రెండూ లేవు.

నేను నేలకు కాలాన్చి సైకిల్ బ్రేక్ వేసి చూస్తున్నాను. సైకిల్ వెనక నుండి భద్రం దిగిపోయి ఫుట్‌పాత్‌మీద నిలబడ్డాడు. మా ప్రక్క లారీ స్లోగా కుడి నుంచీ, ఎదురు లారీ ఎడమ నుండి మా వైపుకు రాసాగాయి. ఒక్క క్షణం స్తంభన. ఈలోపుగా సూపర్ డీలక్స్ డ్రైవర్ అంత వేగంలోనూ మధ్యనుంచి జాగ్రత్తగా మేనేజ్ చెయ్యగలిగాడు. నిముషంలో అంతా సర్దుకుంది తర్వాత మా పని చూసుకొని తిరిగి వస్తుంటే భద్రం అన్నాడు, "ఏమోయ్, గొడవ అయిపోయాక ట్రాఫిక్ పోలీస్ మొహమెలా పెట్టాడంటావ్?" అని. మేము గొప్ప పొరపాటు చేశామనిపించింది అపును, అప్పటతగాడి ముఖకవళిక లేమిటో నేను చూడలేదు, భద్రం చూడలేదు. ఆ తర్వాత భద్రం ఏదో అన్నాడు కాని ఆ రణగొణ ధ్వనుల మధ్య నాకు వినబడలేదు.

నేను, భద్రం, సోమయాజి మిత్రులమయినా భద్రానిది తీవ్రధోరణి, నాది సౌమ్యరీతి, సోమయాజి సమన్వయవాది అని దివాకర్ అంటూండేవాడు అదీ నిజమే.

డిగ్రీ కాలేజీ హాస్టల్లో మా ముగ్గురిదీ ఒకే రూమ్. అంతేకాక అంతకుపూర్వం నించి మేం పరిచయస్థులమే.

సాయంకాలం నేను అడిగాను "భద్రం ఏమిటి ఉదయం నువ్వేదో చెప్పావు నాకు వినపడలేదు."

భద్రం నామాటకు కొద్దిగా మంచి యాతనే యిచ్చి, స్టూలు జరుపుకొని, సావధానంగా దానిమీద కూర్చొని ముగ్గురికీ ఉదయం గాథంతా చెప్పాడు, చెప్పి ఆఖరున

"చూడండి, ఎంత చిత్రమో, అక్కడ ఎవ్వరం ఎవ్వరికీ ఎవరెవరమో తెలియదు, కనీసం ముఖపరిచయమైనా శూన్యమే, పోనీ మాట్లాడుకొని లేదా సైగలద్వారానైనా నిర్ణయానికివచ్చే అవకాశం, వ్యవధి లేనేలేదు. అందరిమధ్యా కో-ఆర్డినేట్ చేసే పోలీసేమో కూలబడ్డాడు. అయినా చూసావా పరిస్థితి ఎంత చక్కగా స్వాధీనమయిందో" అని నవ్వి, జేబురుమాలుతో మొహంతుడుచుకుని "ఆ అవగాహన మనలో ఎందుకు కొరవడుతుంది? మనకి ముఖపరిచయముంది, స్నేహముంది, చాలినంత భావం, భాష రెండూ కూడ ఉన్నాయి. అయినా..." అని నిట్టూర్చి వెళ్ళిపోయి బెడ్ మీద కూర్చున్నాడు.

సోమయాజి మాత్రం తేలిగ్గా నవ్వేసి "ఒరే భద్రం, ఈసారి నువ్వు సైకిల్ నడుపు, నేను వెనక కూర్చుంటాను పోనీ, నువ్వొక్కడవే కాలో, చెయ్యో విరగకుండా రూమ్‌కి మాత్రం రా చూద్దాం" అన్నాడు నాకొంచెం కష్టమేసింది. భద్రానికి సైకిల్ తొక్కడం అంతగా రాదు, అంతగా ఏమిటి రానేరాదు. వాడికి లోకంపట్లే కాదు, బ్రతుకుపట్లే గొప్ప నిర్లక్ష్యం! స్వభావం మంచిది, గొప్ప జీనియస్. మంచి అల్లరి చేస్తాడు. అయితేనేం బ్రతకటానికి చంటిపిల్లాడే.

"ఏంరా, మాట్లాడవ్?" అన్నాడు సోమయాజి

సోమయాజి, భద్రం చాలా విషయాల్లో



ఏకీభవిస్తారు, కాని బ్రతకటం విషయంలో మాత్రం సోమయాజిది మాక్జిమమ్ బెనిఫిట్ విత్ మినిమమ్ డిస్కంఫర్ట్! భద్రానిది వైస్‌వెర్సా.

భద్రం ఏదో చెప్పేంతలోపే తలుపు తోసుకుంటూ అటెండర్ వచ్చి భద్రాన్ని ప్రిన్సిపాల్ పిలుస్తున్నారన్నాడు. భద్రం లేవకుండానే "ఏం, కొంపలేమాత్రం అంటుకున్నాయ్?" అన్నాడు వొళ్ళు విరుచుకుంటూ. లేచి చెప్పులేసుకొంటూ "పద, వస్తున్నాను" అని అటెండర్ని పంపేసాడు. దివాకర్ నాకేసి ప్రశ్నార్థకంగా చూశాడు. నేను భద్రాన్నే అడిగాను.

"నాకు వివరాలు తెలియవుగాని చాలా పెద్ద గొడవే" అని వాడు వెళ్ళిపోయాడు.

సోమయాజి పెదవులపై వంకరగా తిరిగిన గూఢమైన చిరునవ్వు నాకు కనిపించకపోలేదు.

అంతలో సోమయాజే అందుకొని "పోనియ్, వాడి జన్మకు బాగుపడలేడు అసలు గొడవలేని రోజెప్పుడు ఆ మహాశయుడికి?" అన్నాడు బాధగా.

సోమయాజి వేదన నాకు తెలుసు అతనికి భద్రంమీద ప్రేమ లేకకాదు, జీవితంలో కాస్త కూడా ఎడ్జస్ట్ కాలేదని నిరాశ.

"ట్రాఫిక్ అవగాహన ఉండం టే ఎందుకు ఉండదు? ఏమాత్రం తప్పటడుగు పడ్డా మొత్తం స్మేష్. అతని స్వభావం మంచిదే. పువ్వుకన్న సెన్సిటివ్ అయిన మనస్సు, కాని సమస్యల్లా ఎవర్నీ అర్థంచేసుకోడు. పైగా తన్నర్థంచేసుకోటం లేదంటాడు" అని దివాకర్ అన్నాడు.

నేను ఆలోచనల్లో పడ్డాను మనసుకీ, మెదడుకీమధ్య చాలా గ్యాప్ ఉన్నట్టుంది. నా ఆలోచనని చీలుస్తూ దివాకర్, "పాట పాడవూ" అనడిగాడు. నా పాటమీద నాకంత నమ్మకం లేకున్నా, చాలా బాగా పాడతాననీ, గొంతు చాలా మధురమనీ అందరూ అంటారు. సోమయాజికి నా స్వరం ప్రాణమే. ఎంత ఇష్టమంటే నన్నేమన్నా పట్టించుకోడు కానీ, నా పాటగురించి అసలు మాట్లాడటానికికూడ ఒప్పుకోడు. నేను గొంతు సవరించుకుని పాట అందుకొన్నాను.

వాక్స్వాతంత్ర్యమూ రాజ్యాంగ బద్ధమే...

పూర్తయ్యేంతలో, నిర్లక్ష్యంగా లోపలకు వచ్చాడు భద్రం. పాట ఆపేశాను నేను. వచ్చి జోళ్ళు ఓ మూలకి తోసేస్తూ నిశ్శబ్దంగా అటు కేసే చూస్తున్న మమ్మల్ని చూసి, "నీ పాట బాగుంటుంది కాని చాలా బాగుంటుందనటం అవివేకం, దాన్ని సమర్థించుకోవటం మూర్ఖత్వమే" అన్నాడు గొప్ప తేలిగ్గా

నవ్వుతూ.

"తప్పురా, కళ్ళుపోతాయ్" అన్నాడు దివాకర్.

"ఉన్నమాట చెప్తేనే కళ్ళు పోతాయా? ఈ పాపం చెవులదీ, నోటిదను, కళ్ళది కాదు" అన్నాడు భద్రం వాడి మూడ్ నవ్వులో పెన్సివ్‌గా వుంది.

అంతవరకూ భద్రం నిర్లక్ష్యంగా పారేసిన జోళ్ళనే చూస్తున్న సోమయాజి నెమ్మదిగా లేచి ఆ జోళ్ళని స్కేలుతో బయటకి నెట్టి పారేసి, యిటు తిరిగి, "ఒరే భద్రం, యింకొక్క మాటకూడా ఆ పాట గురించి వాగకు-తెలిసిందా" అన్నాడు గంభీరంగా కొంత కోపాన్ని జతచేసి.

'వాక్స్వాతంత్ర్యము రాజ్యాంగ బద్ధమే' ఒక్కొక్క అక్షరాన్నే విడిగా స్ట్రెస్‌తో స్ఫుటంగా పలికేడు భద్రం.

"రాజ్యాంగం సంగతి నాకుతెలీదు. నేన్నీకన్నా బలవంతుణ్ణి. ఈడ్చిపెట్టి ఒక్కటేస్తే చాలురా దురహంకారీ" గట్టిగానే అన్నాడు సోమయాజి. ఆఖరిమాట భద్రాన్ని రెచ్చగొడుతుందని నాకు తెలుసు. నేను వారించేంతలోనే భద్రం చెంగున దూకి సోమయాజి కాలరు పట్టుకొని సోమయాజి చెంప ఛెడీల్మనిపించాడ. సోమయాజి మెల్లిగా కదిలి ఒక్క వూపులో భద్రాన్ని కిందపడేసి మీదకూర్చున్నాడు.

ఈ గొడవకు ముందు తెల్లబోయిన నేను. దివాకర్ తేరుకొని "ఓసమన్వయ వాదీ" అని అరిచాడు.

"ఉండరా, వీడికి బుద్ధి చెప్పేవాళ్ళేలేరు. ఆపుణ్యం నేను దక్కించుకొంటాను"



అంటూంటే కోపంగా నేనతన్ని లాగి సోమయాజీ, అతనికి రాకపోతేమానె, తొక్కడం నీకయినావచ్చుగా' అన్నాను సోమయాజి నవ్వుతూ లేచిపోయాడు. భద్రం మాట్లాడకుండా లేచి తిన్నగా పోయి దుప్పటి ముసుగుపెట్టి నిద్రపోయాడు. ఆ రాత్రి ఉపవాసమే. బ్రేక్ మిలాడి ప్రయోజనంలేదు. నిశ్శబ్దంగా నేనూ అతని పక్కనే కూర్చొని రాత్రిగడిపేసాను. ఓరాత్రివేళ దుప్పట్లో నుండి భద్రం ఏడుపు నాకు స్పష్టంగా వినబడింది. అతని తల నా వొళ్ళోపెట్టుకొని కన్నీరు తుడిచాను. కళ్ళు తెరచి 'సువ్వా' అని మళ్ళీ నిద్రలోకి జారిపోతూ, "ఏదీ యింకొకటి పాటపాడు' అన్నాడు.

నాకు ఏడుపొచ్చింది.ఏడుస్తూ తెల్లారింది.

○ ○ ○


నేను తయారయి టిఫిన్‌కి వెళ్ళేప్పటికి మెస్‌నిండా, హాస్టలు వరండాలో కేంపస్‌లో భద్రాన్ని గురించిన వాదోపవాదనల వేడిగాలి నన్నుక్కిరిబిక్కిరి

చేసింది. ఆ కలకలం క్రితంరోజు బజార్లో విన్న రణగొణ ధ్వనిని గుర్తుకు తెచ్చింది.

నాకు గాభరా పుట్టి, రూమ్‌కి వెళ్ళి "భద్రం, భద్రం' అని లేపాను.భద్రం కళ్ళు తెరిచి 'ఏమిటి!' అని ముఖం చిట్లించాడు "ఏమిటి రాత్రేం జరిగింది? ప్రిన్సిపాల్ ఏమన్నాడు, నువ్వేంచేసావు కాలేజీ అంతా నీ గురించే హడావిడి" అన్నాను ఆత్రుతతో. రాత్రంతా ఏడ్చి ఉబ్బిన కళ్ళలో మెరుపు, పెదాలమీద చిన్న నవ్వు కదుల్తుండగా "ఓస్ అందుకేనా నా బంగారంలాంటి నిద్ర చెడగొట్టావు పో, పోయి అసెంబ్లీ బెల్ కి లేపు" అన్నాడు-ఆనిర్లక్ష్యానికి నాకు మతిపోయింది.

అసెంబ్లీ ప్రేయర్ మార్చింగ్ బేండ్‌లా తుఫాను ఉరుముల్లా అన్పించింది నాకు అది పూర్తికాగానే ప్రిన్సిపాల్...... "ఈ రోజును ఈవిధంగా ప్రారంభించటం నా దురదృష్టం, అయినా తప్పదు, ఇ.వి.ఎస్ వీరభద్రం ముందుకు రావలిసింది" అన్నాడు. గ్రహణం పట్టి చంద్రుణ్ణి చూసే వాళ్ళలా తక్కిన కళ్ళన్నీ అటు తిరిగాయి. అంతవరకూ నేలకేసి చూస్తూ కాలితో గీత గీస్తున్న భద్రం ముందుకు వచ్చేడు. అతన్ని చూసేక ప్రిన్సిపాల్ వివాదాన్ని విపులంగా గంభీరంగా వెల్లడించాడు దాని సారాంశమేమంటే-

క్రితం రాత్రికాక ముందు రాత్రి ఒకవేళప్పుడు మంచినీళ్లు త్రాగుదామని నిద్రలో కిచెన్‌కు లేచి వెళ్లిన భద్రానికి వార్డెనూ, కుక్స్ కన్పించారుట. ఇంత రాత్రివేళ ఇక్కడెందుకున్నారు అని వెళితే ఉదయం ఇచ్చే పాలల్లో కుక్స్



నీళ్ళు కలుపుతూ ఉండటం, వార్డెన్ పర్యవేక్షించడంచూసి "ఇదేం న్యాయం" అని అడిగాడట. వార్డెన్ తెల్లబోయి 'నీకెందుకు, బయటకి నడు' అన్నాడట మాటామాటా పెరిగి వార్డెన్ భద్రంమీద చెయ్యిచేసుకొన్నాడట. భద్రం రెచ్చిపోయి ప్రిన్సిపాలు నోటీసుకితెస్తానని, ఏజిటేషన్ లేవదీస్తానని అరవటంతో మరోదారిలేక వార్డెన్ 'దొంగ, దొంగ' అని అరిచాడుట. భద్రం వెటనే కోపంగా పాలబిందె పంచేసి తెలివిగా పరుగున రూమ్‌కి వచ్చేసాడుట. ఈ విషయం రహస్యంగానే జరిగినా క్రితం రాత్రి ప్రిన్సిపాలు యెదుట వాగ్యుద్ధమే అయిందట.

ప్రిన్సిపాల్ అంతా చెప్పి 'భద్రం దీనికి నువ్వేమంటావ్?' అన్నాడు భద్రం తల యెత్తిచూసి 'మీరు చెప్పేది అక్షరాల నిజం అంటాను' అన్నాడు అంతలో వార్డెన్ ముందుకు వచ్చి 'అక్షరాలా యిది అబద్ధం, కుక్స్ సాక్ష్యం ఉన్నారు. ప్రిన్సిపాల్‌గారికి రాంగ్ యిన్ఫర్మేషన్' అన్నాడు. 'మీరు చెప్పేది మాత్రం నిజమని ఎవరన్నారు అంతరాత్రివేళ మీకు అక్కడ ఏం పని?' అన్నాడు భద్రం తీవ్రంగా

కాసేపటిలో అసెంబ్లీ నడి బజారయిపోయింది వార్డెన్ స్టాఫ్‌నుద్దేశిస్తూ 'మీకేమైనా డిపార్ట్‌మెంటల్ సింపతీ, కో-ఫీలింగ్ అంటూ ఉంటే నిజాన్ని బలపర్చగలరు' అని, స్టూడెంట్స్ వైపు తిరిగి, "భద్రం స్వభావం మీకు తెలయంది కాదు, నేను చెప్పేది అక్షరాల నిజం. భద్రం నన్ను కొట్టాడు, నాపిల్లం మీద ఒట్టు, కొట్టేడని నేను సిగ్గు విడిచి చెప్తున్నాను, ఎవరయినా యిలా చెప్పుకొంటారా? న్యాయం కోసం చెప్పుకొంటున్నాను. భద్రం రాత్రికిచనులో దొంగతనానికి వచ్చాడు దొంగ, దొంగ, అని నేను అరచేంతలో నన్నుకొట్టి పారిపోతూ పాలబిందెని హడావిడిలో తన్నేసి పారిపోయాడు. నిజం మీరు చెప్పండి" అని ఆక్రోశించాడు.

వార్డెన్ ఆక్రోశం చాల పని చేసింది చెప్పలేని యీసడింపు విద్యార్థుల్లో భద్రం పట్ల రేకల రూపంలో వ్యక్తమయింది దివాకర్, శంకర్ మొహాలు ఎర్రబడ్డాయి. కాలేజిని కాల్చేసేట్టున్నారు. కాని భద్రం ఎవర్నీ చూట్టంలేదు. కాలు కొద్దిగా వొంచి "ఈజ్"గా

నించొని అంతా వింటున్నాడు.

నిస్సహాయంగా నిలబడ్డ ప్రిన్సిపాల్‌ని చూసిన నాకు ఏదో స్మృతి కలుక్కుమంది. ఎవరది? అవును నిన్న ట్రాఫిక్ పోలీసూ శక్తి వ్యాపధలేక కూలబడి పోయాడే- అలా వున్నాడు ప్రిన్సిపాల్. అటూ యిటూ చూస్తూ, స్టాపుకూడ మెజారిటీ భద్రందే తప్పని కేకలుపెడుతున్నారు అంతగోలలో భద్రం అటెన్షన్‌కి వచ్చి అతిశ్రద్ధగా, వినయంగా ఆర్డర్ తీసుకొంటున్నట్లు మొహంపెట్టాడు ఒకసారి గోలంతా మణిగి, అందరూ అతనికేసి కుతూహలంగా చూసారు నేను సరేసరి. చాలా నెమ్మదిగా అతనన్నాడు.

"ప్రిన్సిపాలుగారూ, అవగాహన లేని చోట వాదనకూడ అనవసరం. నాకు టి.సి. ఇచ్చిపంపేయండి వెళ్ళిపోతాను."

చీమ చిటుక్కుమనే నిశ్శబ్దం అప్పుడు ప్రిన్సిపాల్ ముఖంలో చూపించిన భావాన్ని యిప్పటికీ వ్యక్తం చెయ్యలేను. బహుశా నిన్న ట్రాఫిక్ పోలీసు మొహం చూసి ఉన్నా కూడా అంతేనేమో అని భద్రంతో చెప్పాలనిపించింది. అంతలో అసెంబ్లీ పూర్తయింది.

దివాకర్ నా దగ్గరకు వచ్చి, "ఇంతకీ నిన్న ఆ ట్రాఫిక్ కన్ఫ్యూజన్‌లో ముందుకి వెళ్ళారా? లేక వెనక్కి తిరిగి వచ్చేసారా?" అని అడిగాడు. అత్యంత సంబంధంలేని, సబ్జెక్టు అది కానీ నాకు అర్థమైంది. "ఏం ముందుకి వెళ్ళాం" అన్నాన్నేను.

"అయితే అదొక్కటే తేడా! నిన్నమీరు ముందుకు వెళ్ళారు. ఇవ్వాళ వీడు వెనక్కి వెళ్ళిపోతున్నాడు, 'అంతే'" అన్నాడు.

"పిడుకాడు వాడు" అన్నాడు ప్రిన్సిపాల్‌ని చూపిస్తూ.

గదిలో భద్రం బట్టలు సర్దుకొని వెళ్ళిపోతూ మా దగ్గరకు వచ్చి "వస్తున్నాను" అని చెప్పాడు. చేతనయి ఉండీ రక్షించుకోలేక నిన్ను పంపేసుకొంటున్నందుకు క్షమించమని అడుగుదామనుకొన్నాను అతను నా గుండెమీద చిటికెవేసి మయాజాలంతో, "యాజీ సైకిల్ నడపటం నేర్చుకోవాలని ఉందిరా। నువ్వు నేర్పుతాననుకొన్నాను. కుదరలేదు. నేనే నేర్చుకొంటాలే" అన్నాడు యాజీ కళ్ళలో నీళ్లు తిరిగాయి. ఒక్క నిమిషం ఆగమని చెప్పి వెళ్ళి నిన్న తాను బయటకి నెట్టేసిన చెప్పుల్ని చేత్తో తెచ్చి కాళ్ళ ముందు ఉంచాడు. వంగి అతని చేతిని ముద్దు పెట్టుకొంటుంటే జలజల రాలిన కన్నీళ్ళు నా ఎదలో నేటికీ పరుగెత్తే అతని జ్ఞాపకాల సెలయేళ్ళు భద్రం వెళ్ళిపోయాడు. చాలా రోజుల తరువాత మళ్ళీ ట్రాఫిక్ మధ్యలో చిక్కుపడి పోయాడు

అదుపు తప్పిన ట్రాఫిక్ పోలీసు డైరక్షన్స్‌ని గుర్తిస్తుందనుకోవటం భ్రమ. నాకు భద్రం మాటలే గుర్తొచ్చాయి.

"ఆ అవగాహన మనలో ఎందుకు కొరవడుతోంది? మనకి ముఖ పరిచయముంది. స్నేహముంది, చాలినంత భావం భాష ఉన్నాయి. అయినా..."

అవునుమరి? వార్డెన్‌కి పిల్లలు లేరన్న సంగతే, జోళ్లు తొడుగుతున్నప్పుడైనా భద్రం కాళ్ళకి దెబ్బ తగల్లేదన్న సంగతీ ట్రాఫిక్ కానిస్టేబుల్లాంటి ప్రిన్సిపాల్‌కి స్మరే...మా కెందుకు గుర్తురాలేదు?"



ఆంధ్ర) శ్రీసాయికంబైన్స్ నైజాం: శ్రీసాయికృష్ణ సీడెడ్ నవయుగ



ఆశ దురాశల కథ

'ఏమిట్రా ఏమైంది?'

"ఎవడో జేబు కొట్టేశాడు. వంద రూపాయలు."

"జేబు కత్తిరించాడా?"

"లేదు - వెనకాల జేబులో పెట్టుకున్నాను. ఎవడో లాగేశాడు."

సుందరం మొహం వర్షం వచ్చేముందు ఆకాశంలా, ఆందోళనగా, అశాంతిగా ఉంది....బస్‌స్టాండ్ రష్‌గావుంది.

"సార్...డబ్బులియ్యండి." కంట్రోలర్ అన్నాడు.

"కొంచెం ఆగండి...ఎవడో మావాడి జేబు కొట్టేశాడు."

హనమంతు చెప్పాడు.

"ఆ...పిక్‌పాకెట్టా— అదేంటిసార్... అంత అజాగ్రత్తగా ఎలా ఉన్నారు?" కంట్రోలర్ మాట్లాడుతుంటే పాతబస్ స్టార్టయినట్టుగా భయంకరంగా ఉంది. చాలా మందికి వినిపించింది.

జనం పోగయ్యారు.

కొందరు సానుభూతి చూపిస్తున్నారు. అందరూ ఇదే విషయం చర్చించుకుంటున్నారు. కొందరు పూర్వం తమకైన అనుభవాల గురించి చెప్తున్నారు. కొందరు తమకి తెల్సిన అనుభవాల గురించి చెప్తున్నారు.

'దొంగతనాలు, నివారణ, జాగ్రత్తలు' అనే విషయంమీద ఆలిండియా రేడియో వారు చర్చా కార్యక్రమం జరుపుతున్నట్టుగా ఉంది.

సుందరం మొహం ఎండాకాలంలో పచ్చిక బీడులా కళాకాంతులు లేకుండా ఉంది.

వంద రూపాయలు పోయాయి



వీరభద్రరావ్ పమ్మి

ఇంకా అక్కడి జనం సుందరం జేబు కొట్టెయ్యడం గురించే మాట్లాడుకుంటున్నారు.
సోడాలు అమ్మేవాళ్ళు, చక్రకేళీలమ్మే వాళ్ళు, పాలకోవా అమ్మేవాళ్లు చాలా హడావుడిగా బిజీగా ఉన్నారు.
సుందరం ఇంకా డబ్బుపోయిన షాక్ లోంచి తేరుకోలేదు.
నీడబ్బు పోయిందన్న దానికన్నా-నిన్నెవడో యీజీగా బుట్టలోవేసుకున్నాడన్నది ఎక్కువ బాధ.
పాలకోవా అమ్మే కుర్రాడొకడు-సుందరానికి కాస్త దూరంగా నిలబడి బెదురు చూపులుచూస్తున్నాడు. సుందరం ఆ కుర్రాణ్ని గమనించలేదు.
వాడే తటపటాయిస్తూ సుందరానికి దగ్గరగా వచ్చాడు. సుందరం అప్పుడు వాడికేసి చూశాడు.
పదిపన్నెండేళ్ళుంటాయివాడికి. నిక్కరు, చిరుగున్నచొక్కా తొడుక్కున్నాడు ...
చేతిలోపాలకోవా పాకెట్లున్న ట్రే ఉంది.
"సార్..." మెల్లిగా అన్నాడు వాడు.
"ఏమిటి?" అన్నట్టు చూశాడు సుందరం పాలకోవా కొనమంటాడేమోనని కోపం రాబోతోంది.
"మీదేకదా డబ్బు పోయింది!"
"అవును. నాదే..." సుందరానికి ఆశ్చర్యం కలిగింది.
"అదిగో-ఆ కిళ్ళీకొట్టు దగ్గర నిలబడ్డాడు. నీలం రంగు చొక్కా. ఆడే కొట్టేశాడు. నేను చూశాను. అడగండి....కానీ నేజెప్పినట్టనకండి-తర్వాత నన్ను కొడతాడు."
తొందర తొందరగా చెప్పేసి తుర్రుమని వెళ్ళిపోయాడు.

సుందరం నీలం చొక్కా-కేసి చూశాడు.

నీలం చొక్కా మంచి బట్టలు కట్టుకున్నాడు. షోగ్గా ఉన్నాడు. చూడ్డానికి దొంగలాకాక దొరలా ఉన్నాడు

సుందరం మెల్లిగా తను విన్న విషయం హనుమంతుకి చెప్పాడు అతను నీలం చొక్కా-కేసి తేరిపార చూశాడు.

వెంటనే "ఛా! వాడయ్యుండడు. చూడ్డానికి మనకన్నా ఉన్నవాడిలా ఉన్నాడు" అన్నాడు.

మళ్ళీ హనుమంతే "పోనీ కంట్రోలర్‌కి చెప్దాం" అన్నాడు.

సుందరం సరేనన్నాడు.

విషయం కంట్రోలర్‌కి చెప్పాడు.అతను నీలం చొక్కా-కేసి చూశాడు.

"మీకనుమానం ఉంటే అడుగుదాం!" అన్నాడు.

"మేం అడగలేం! తీరా అతను తియ్యకపోతే గొడవ చేస్తాడేమో? కానీ పాలకోవా కుర్రాడు అబద్ధం ఎందుకు చెప్తాడు" అన్నాడు హనుమంతు.

ఆ సమయానికి డ్రైవరు, కండక్టర్ హోటల్నుంచి వచ్చి అక్కడికి చేరుకున్నారు. చాలామంది ప్రయాణీకులు కూడా చల్లగాలికోసం బస్ బైటే నిలబడ్డారు.

కంట్రోలర్ బస్ డ్రైవర్‌ని పిలిచి ఏదో గుసగుసలాడాడు.

డ్రైవరు సుందరం దగ్గరకొచ్చి "అడుగుదామండీ-భయమెందుకు" అన్నాడు.

సుందరం సరేనన్నాడు.

అదిగాక పరిణామాలెలా వుంటాయోనన్న భయం కొద్దిగా ఉన్నా-ఎలాగూ బస్‌లో వెళ్ళిపోతాం కదానన్న ధైర్యం సుందరానికి కలిగింది

కంట్రోలర్ నీలం చొక్కాని దగ్గరికి పిలిచి "చూడు బాబూ! ఈయన జేబులోని వంద రూపాయలు పోయాయి. కాద-ఎవరో కొట్టేశారు ఆ పని నువ్వు చేసావని ఆయనకి అనుమానంగా ఉంది.- తీస్తే ఇచ్చెయ్" అని చాలా సౌమ్యంగా అన్నాడు.

నీలం చొక్కా ముందు ఖంగుతిన్నాడు. వెంటనే తేరుకుని "ఏంటండీ - ఏం మాట్లాడుతున్నారు. నేను కొట్టేసానా? ఏం నేను జేబులు కొట్టేవాళ్ళా కనబడుతున్నానా? కాస్త తెలుసుకుని మాట్లాడండి" అన్నాడు.

అతని మాటల్లో తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకోడం కన్నా దబాయింపు ఎక్కువగా కనబడింది.

కంట్రోలర్‌కి అనుమానం బలపడింది.

"నువ్వు తీసావని ఆయనకి అనుమానం. పోనీ జేబుతీసి చూపిస్తే పోతుందికదా!" అన్నాడు

డ్రైవర్ అతని మాటల్ని బలపరిచాడు.


"నేను ఏలూరు వెళదామని బస్‌కోసం నుంచున్నాను. బస్టాండులో ఇంతమంది ఉండగా నేనే తీసానని గారంటీ ఏవిటి!" నీలంచొక్కా గొంతు పెంచాడు.

ఈసారి డ్రైవరు కలుగజేసుకున్నాడు.

"ఆ మాటలన్నీ అనవసరం. జేబు తీసి చూపించు. ఆయనవి కొత్త పదిరూపాయల నోట్లు పైగా వరుస నంబర్లవి. నీ జేబులో లేకపోతే ఆయన పొరపాటు ఒప్పుకుని-నీకు క్షమాపణ చెప్తాడు" అన్నాడు.

సుందరం అందుకు వెంటనే ఒప్పుకున్నాడు

నీలంచొక్కా గొంతు చించుకుని గట్టిగా



మాట్లాడుతున్నాడు. వాదిస్తున్నాడు. అరుస్తున్నాడు. కాని జేబు చూపించడానికి ఒప్పుకోడంలేదు.

మాటా మాటా పెరిగింది.

పంతాలు పెరిగాయి. జనం వింత చూస్తున్నారు. "నువ్వు మర్యాదగా జేబు చూపిస్తావా-నన్నే జేబులో చెయ్యిపెట్టి వెతకమంటావా?" అనడిగాడు డ్రైవరు

"ఏంటి జేబులో చెయ్యిపెడతావా? పెట్టు చూస్తాను" నీలంచొక్కా- ఛాలెంజి విసిరాడు.

డ్రైవరు మౌనంగా ఛాలెంజి తీసుకున్నాడు.

నీలంచొక్కాని గట్టిగా పట్టుకుని "జేబు వెతకవయ్యా!" అన్నాడు.

నీలంచొక్కా-గుంజుకునే లోపల కంట్రోలర్ అతని ప్యాంటు జేబులో చెయ్యి పెట్టి గుప్పిట బయటకు తీశాడు.

కంట్రోలర్ గుప్పిట్లో చిన్న పాకెట్ దువ్వెన, మడతపెట్టిన జేబురుమాలు, అగ్గిపెట్టె, అన్నిటికింద...కొత్త వంద రూపాయల నోట్లు...ఉన్నాయి.

కంట్రోలర్ ఒక్కొక్కనోటు తీసిచూశాడు. అవి పదున్నాయి. పైగా వరుస నెంబర్లో ఉన్నాయి.

"తియ్యలేదంటావురా దొంగగాడిదా" నీలంచొక్కాని పట్టుకుని డ్రైవర్ నాలుగు బాదాడు.

కంట్రోలర్ మరో నాలుగుబాదాడు దొంగతనం చేసినట్టు అతను ఒప్పుకున్నాడు. చుట్టూ జనం...తలోమాట అంటున్నారు.

"గురుగారూ! వీణ్ని స్టేషన్లో అప్పజెప్పుతారా?" అనడిగాడు కంట్రోలర్.

"ఆ...పోలీసులచుట్టూ ఏం తిరుగుతాం లెండి! ప్రయాణం ఉంది కదా!" అన్నాడు సుందరం.

నీలంచొక్కాకి మరోనాలుగు తగిలించి. "పో వెధవా-" అని చేతులు దులుపుకున్నాడు కంట్రోలర్

సుందరం మనసు హాయిగా ఉంది. ఆనందంగా ఉంది. పోయిన వంద రూపాయలు దొరికాయి. పైగా ప్రయాణం హాయిగా చెయ్యొచ్చు. హైదరాబాద్ వెళ్ళగానే డబ్బుకి తడుముకోనక్కర లేదు.

బస్ బయలుదేరడానికి ఇంకా టైముంది కంట్రోలర్ మెల్లగా భుజం మీద చెయ్యేసి సుందరాన్ని బస్ అవతలి వైపుకి తీసికెళ్లాడు.

"నేను ఇక్కడికంట్రోలర్ని...హిహిహి వంద రూపాయలు దొరికాయి కదా! హి...హి...దేశమంతా దొంగవెధవలండీ...కష్టపడి సంపాయిద్దామని

ఒక్కడికీ లేదు...హి...హి...ఏదో మీ దయ...కాస్త టిఫిన్ తిని కాఫీ తాగుతాను...మీ ఇష్టం 'ఇంత' అని నే చెప్పను. హి...హి.. మీ ఇష్టం..."
ఆతనలా అడగడం సుందరానికి నచ్చక పోయినా...పోయిన డబ్బు దొరకడం వల్ల, అతనలా నిర్మొహమాటంగా అడగ డంవల్ల...కాదనలేకపోయాడు.
అయిదు రూపాయల నోటు తీసి అతని చేతిలో పెట్టాడు.
సుందరం, హనుమంతుతో కలిసి కిళ్లీ కొట్టు దగ్గరకెళ్ళి సోడా తాగాడు. కిళ్లీ వేసుకున్నాడు.
కొట్టునుంచి బయటి కొస్తుంటే డ్రైవరు కనపడ్డాడు.
"మీరు నిజంగా అదృష్టవంతులు, పోయిన డబ్బు, అందులోను, గూడెం బస్స్టాండులో దొరకడమంటే నిజంగా అదృష్టం...కళ్లుమూసి తెరిచేలోపున ఊళ్ళు ఊళ్లు దాటి వెళ్ళిపోతుంది... ఆ ఏంలేదు-ఆదొంగవెధవని నేనే గట్టిగా దబాయించానుకదా!...ఏదో మీ ఇష్టం, సిగరెట్లు కొనుక్కుంటాను" అన్నాడు డ్రైవరు.
సుందరం ఓ అయిదు నోటుతీసి డ్రైవరు చేతిలో పెట్టాడు.
కండెక్టర్ బస్సెక్కి ప్రయాణీకుల్ని ఎక్కమని గంట కొడుతున్నాడు-సుందరం హనుమంతు చెయ్యిపట్టుకుని "వెడతా౯నా" అని చెప్తున్నాడు-
"సార్..."
సుందరం తననే అనుకుని పక్కకి చూశాడు.
పాలకోవా కుర్రాడు.
తన డబ్బు ఎవరు కొట్టేసినదీ ఆ మాకీ వచ్చిన కుర్రాడు.
'అసలు వీడి విషయమే మర్చిపోయాం."
అనుకున్నాడు సుందరం.
సుందరం నవ్వుతూ ఏమిటన్నట్టుగా చూశాడు. "మీజేబు ఆడుకొట్టేశాడని నేనే చెప్పానుకదా!"
"అవును."
"మరి...మరి...మీ పందా దొరికాయి కదాసార్...ఓ పావలా పెట్టి పాలకోవా పాకెట్ కొనండిసార్!"
సుందరానికి నోట మాటరాలేదు.
కంట్రోలర్ నంగిమాటలు గుర్తొచ్చాయి. డ్రైవరు సన్నిహితం గుర్తొచ్చింది. కరకరలాడుతున్న కొత్త పదిరూపాయల నోట్లు జ్ఞాపకం వచ్చాయి. ఎకనామిక్స్ జ్ఞాపకం వచ్చింది. మనస్తత్వశాస్త్రం జ్ఞాపకమొచ్చింది. మార్క్స్ జ్ఞాపకం వచ్చాడు
పెట్టుబడిదారీ వ్యవస్థ జ్ఞాపకంవచ్చింది. భూమి, ఆకాశం, మనిషి, జన్మ, ఆకలి, అవసరం, ఆశ, నీతి, అవినీతి అన్నీ జ్ఞాపకం వచ్చాయి. "కష్టపడి సంపాయిద్దామని ఒక్కడికీ లేదు."
పాలకోవా కుర్రాడికేసి చూశాడు.
వాడి మొహంలో అమాయకత్వం, ఇంకా దురాశ డామినేట్ చెయ్యని పసితనం...
వాడి ట్రేలోనుంచి ఓ పాకెట్ తీసి విప్పి పాలకోవా బిళ్ళ నోట్లో వేసుకున్నాడు సుందరం.
జేబులోంచి కొత్త పదిరూపాయలనోటు తీసి వాడి ట్రేలో వేసి, వాడి జుట్టు నిమిరాడు. చిల్లర లెక్క పెడుతున్న కుర్రాడితో "ఉంచుకో" అని చెప్పి బస్సెక్కాడు.

ఎ. శ్యామలారాణి: దీపశిఖ

సీరియల్

జరిగిన కథ

మాషిమా దీపకి ముకుల్ గది చూపింది-గదిలో కవితాసుకుమారుడి భావ తరంగాల మధురనాదం మాషిమాకైతే తెలిసిందికాదుగానీ దీపని కవితా లోకంలో తిప్పింది...ఐతే ముకుల్ లో చిత్రకారుడిద్వారా తన చిత్రాన్ని చూడాలనుకుంది దీప. ప్రేమనీ, సౌందర్యాన్నీ రంగులమయం చేసేడు అతగాడు-అనూభా కొంటెతనం, చందన్ నగర్ విహారం, మాషిమా ప్రేమనీ, ముకుల్ మధుర భావాల్నీ-దేన్నీ వదలాలని లేదు దీపకయితే

ఇక చదవండి-

మరునాడే ప్రయాణం. ఎక్కడా ముకుల్ బాబు జాడలేదు. ఉదయాన అనూ, నేను మాషీమాతో చెప్పి వస్తామని వాళ్ళింటి కెళ్ళాం అతను ఇంట్లోనూ లేడు

"నిన్న కొత్త వర్షంలో తడిసినందుకు రాత్రి జ్వరం కూడా వచ్చింది వాడికి. తెల్లారకుండా లేచి మళ్ళీ ఎటు వెళ్ళాడో ఏమో! బొత్తిగా తన ఆరోగ్యం గురించి పట్టించుకోడు" బాధ పడిందావిడ.

"మాషీమా! ఈసారి పెళ్ళి చేసుకుంటేనే కాని ఊరు దాటనివ్వనన్నావట ముకుల్ దాని? నిజమేనా?" చిలిపిగా అడిగింది అనూ.

"వాడే చెప్పాడా తల్లీ అలాగని! అవునులే. అలసిపోయాను" ఆవిడ ఇంకా బాధగా అందామాట.

"అందుకే ఇప్పుడు బెనారస్ రావటంలేదని కూడా చెప్పేడు."

"నువ్వెలా నమ్మావు తల్లీ వాడి మాటలు? ఈ మధ్యంతా కురిసిన వర్షాలకి పెరటి పంచ జారిపోయిందిగా. అది బాగు చేయించి కాని వెళ్ళనులే అన్నాడు నాతో. నాకంతే తెలుసు. ఏదో పోటీలో గెల్చి నాలుగు డబ్బులు సంపాదించుకున్నాట్ట గదా! అప్పులవాళ్ళ బెడద కొంత వదుల్చుకొని ఈ పని చేయిస్తాననివుంటాడందుకే. నేను బ్రతికి ఉండగా వాడిని పెళ్లి కొడుకుగా చూడగలనంటావా?" సన్నని నీటి పొర మెరిసిందామె కళ్ళల్లో.

ఆవిడ దగ్గర వీడ్కోలు తీసుకున్నాం. "నిన్ను వెళ్ళనివ్వాలని లేదు. కాని తప్పదు. మేమంత అదృష్టవంతులమా!" కళ్ళొత్తుకుందామె.

స్టేషన్ చేరుకున్నాం. అతన్ని చూడకుండా వెళ్ళవలసి వచ్చినందుకు చాలా వెలితిగా ఉంది నాకు. అంతలోనే "ఓ,మా! ఏసేగచ్చి! బాబూ మొషాయ్! (అమ్మ! వచ్చేసాడు మహానుభావుడు!) అంది అనూభా కీచుగా.

నాలో చెప్పలేని సంతోషం.

"ఏం! ముకుల్ దా! మేము వచ్చిననాడు రెక్కలు కట్టుకుని వాలినవాడివి, ఈ రోజు పత్తాలేకుండా పోయావు?!" ఎకసక్కెం చేస్తూంది అనూ.
మామూలుగా అయితే ముకుల్‌బాబు "ఆరోజే చెప్పానుగా! సుఖీరామ్ పిల్లి ఎత్తు పోయించవని!" అనాలి. కాని అలా అనలేదు. "దుర్గాదేవిని ప్రతిష్ఠించిననాడు జనంలో ఉండే ఆనందోత్సాహాలు "విసర్జన" రోజున ఆమెను సాగనంపుతూంటే ఉంటాయా అనూ?" అన్నాడు. అతని కంఠం బరువుగా ఉంది.
"నేనైతే అలా సాగనంపి దుఃఖపడను. శాశ్వతంగా నా దగ్గరే ఉంచేసుకునే ప్రయత్నాలు చేస్తాను-ఏమో, నా సంగతి చెప్పేనంతే సుమా! ట్రెయిన్ వచ్చే వేళవుతూంది. అలా బుక్‌స్టాల్‌కి వెళ్ళి ఏవైనా పుస్తకాలు తెచ్చుకుని వస్తానుండు." అని తుర్రున పరుగెత్తింది అనూభా.
ముకుల్‌బాబు ఏదో అంటాడని, అనాలని నేనాశించాను. అతను జరీ నారతో కూర్చిన బొగడదండను తామరాకు పొట్లం విప్పి నా చేతుల్లో పెట్టేడు. నాకేసి దీర్ఘంగా చూసి, అదోలా, వేదాంతిలా నవ్వేడు. నేను నిరాశ చెందేను. నాలో సహనం అంతకంతకూ నశిస్తూంది.
"ఏమిటలా చూస్తున్నారు? నా ఉనికి మిమ్మల్ని ఏ అతీత స్థితికి తీసుకుపోతూంది? జాబిల్లి, హరివిల్లు, నేను అంతా ఒకటే కదా మీకు!" కసిగా అనాలనుకున్న మాటలు ఎలా అన్నానో కాని ముకుల్‌బాబు ముఖం ప్రసన్నంగా అయింది.
"అది సరే, నా ప్రశ్నకొకదానికి తరువాత సమాధానం చెప్తానన్నావు గుర్తుంద దీపా" అనడిగాడు.
"ఎందుకులేదు. బాగా గుర్తుంది. పిచ్చివాడినా? కళాకారుడినా? వేదాంతినా?" అదేగా ఆ ప్రశ్న! దానికి నా మనసులో ఇప్పటికెన్నిసార్లో జవాబు చెప్పేను కదా?

ఇప్పుడు ముకుల్ బాబు అడుగుతున్నాడు మళ్ళీ
"ముకుల్ బాబూ! నేను చాలా మామూలు మనిషిని. మీరెవరన్నది తేల్చి చెప్పేంత శక్తి నాకు లేదు. కాని ఒక్కటి చెప్పగలను, నేను వేదాంతినీ కాను, కళాకారిణినీ కాను కనుక మీలోని, మీరనుకుంటూన్న పిచ్చివాడినే నేను గుర్తించగలిగేను." తల దించుకునే అన్నాను.

ట్రెయిన్ ఝూమ్మని ఠావచేసుకొంటూ వచ్చింది. అనూభా వచ్చిందో పక్కనుండి. ఆ సందిగ్ధంలో ముకుల్ బాబు నోట ఏదో మాట వెలువడింది. నాకు వినపడలేదు. కాని "అదృష్టవంతుడిని" అన్నాడనిపించింది. ప్రపంచాన్ని జయించిన ఆనందం అతని ముఖంలో ప్రస్ఫుటమవుతూంది. నా కింకేం కావాలి?


బెనారస్ చేరుకున్నాం. అనూభాకి అంతా తెలిసింది. తన సలహా తీసుకుని ముకుల్ బాబు గురించి అంతా సవిస్తరంగా రాసి, నాన్నగారిని ఒప్పించి ఈ పెళ్ళి జరిపించే బాధ్యత తనదేనని అమ్మకి ఉత్తరం రాసేను. లోలోపల ఏదో ఆందోళనగానే ఉంది. ఒకవేళ ఇద్దరూ అంగీకరించకపోతే? ఆ ప్రశ్న ముందు ఆవగింజంతగా కనుపించి క్షణక్షణానికీ పెద్దదవసాగింది.

లెటరు పోస్ట్ చేద్దామని బయలుదేరుతూంటే అనూభా ఎదురొచ్చింది. "సారీ! దీనా! ఇంత మంచి మూడ్‌లో ఉన్న నీకు ఆందోళన కలిగించే కబురు" తెచ్చానంటూ "నాన్నగారికి హార్టెటాక్!"

నాకాళ్ళూ, చేతులూ చల్లబడి, కళ్ళు బైర్లుకమ్మేయి. పట్టి పట్టి మళ్ళీ చూసాను టెలిగ్రాం.

*

ప్లాట్‌ఫామ్ మీద బండి ఆగేసరికి మా చెల్లెలు బిందు, గుమస్తా రామలింగయ్యగారు



కనిపించారు. ఇందు నన్ను చూస్తూనె గాంభీరుమంది గాభరాలో నాకు ఊపిరి ఆడలేదు.

"నాన్నగారి కిలా ఉంది?" ఎలాగో గొంతు పెగుల్చుకున్నాను.

"ఫరవాలేదమ్మా! దేవుడి దయవలన గండం గడచి మరో జన్మ ఎత్తేరాయన." అన్నారు రామలింగయ్యగారు.

బెదిరిపోయిన ఇందుని నేనోదారుస్తున్నాను.

ఇంతలో సిటీగా డ్రెస్ చేసుకున్న ఒక యువకుడు నెమ్మదిగా మా దగ్గరకు వచ్చాడు. అతన్ని చూస్తూనే ఇందు చట్టున ఏడుపు మానేసింది.

"అక్కా! ఈయన డాక్టర్ కేదార్. నాన్నగారికిలా అయినందుకు, ఈయనుండబట్టి సరిపోయింది కాని......"అదేదో చెప్తూండే చేతులు జోడించాడతను.

"మీకు చాలా ఋణపడి ఉన్నాం డాక్టరుగారూ!" అంటూ నేనూ కృతజ్ఞతగా నమస్కరించాను.

"నో! నో! ఇందులో ఋణాల ప్రసక్తి లేదు. నేను డాక్టర్ని. నా విధి నేను నిర్వర్తించాను. ఆయన అదృష్టం బాగుంది దట్సాల్!" చిన్నగా నవ్వి "ఇందూ! ఇక వెళ్దామా?" అన్నాడతను.

"ఓ! పదండి, మన కారు ట్రబులిస్తె ఆయన కార్లోనే తీసుకొచ్చేరు డ్రాప్‌చేస్తారు కూడా పదవే అక్కా!" అంది ఇందు,

ఎవరీ డాక్టరు? అప్పుడే ఇందుకి ఇతనికి ఇంత చనువెలా ఏర్పడి పోయింది? 'ఇందూ' అనేంత చనువు అతనికి వచ్చిందంటే...వచ్చిందంటే...నేనేదో ఆలో చిస్తున్నాను.

మేమెక్కిన తెల్లని అంబాసిడర్ కారు స్టార్ట్ యింది. హాస్పిటల్‌కేసి జోరుగా సాగి పోతూంది.

"అక్కా! ఈయన్ని చూసావా! ఎంత మంచివారో తెలుసా? ఈయనీ వూరు రావడం మన అదృష్టమేననుకో. నాన్నగారికి చిన్ననాటి స్నేహితుడి కొడుకట. మూడేళ్ళు స్టేట్స్‌లో ఉండి ఈ మధ్యనే తిరిగి వచ్చేరు. ఈయన్ని చూస్తూంటే

● బందర్లో బాగా వర్షాలు కురుస్తూండగా పోలీస్ స్టేషన్లో ఓ రాత్రి ఫోన్ మోగింది.

"అయ్యా! మీరు వెంటనే వచ్చి నన్ను రక్షించాలి! మేమందరం రెండడుగుల లోతు నీళ్ళల్లో ఉన్నాం." అంది అవతలి గొంతు.

"రెండడుగుల లోతు నీళ్ళకే రక్షించాలా! చాల్చాలే! కనీసం అయిదారడుగులు నీళ్ళయినా వస్తేగాని "వరదల ఎమర్జెన్సీ" గా భావించడానికి రూల్లేదు."

"అయిదారడుగు లేమిటండీ బాబూ! నేను మా మేడమీద నుంచి మాట్లాడు తున్నాను."

నీకో సినిమా హీరో జ్ఞాపకం రావటం లేదూ?" నా చెవిలో గిపెడుతూంది ఇందు.. "అదేమోనే, నాకు తెలియదు. ముందు నాన్నగారిని చూస్తేకాని నా బుర పని చెయ్యటంలేదు." అన్నానసరే అది డాక్టర్ కేదార్ గురించి చెవిలో రొద పెడుతూనే ఉంది.

కారాగింది. స్పెషల్ వార్డులో నాన్నగారి బెడ్ దగ్గరకు చేరుకున్నాం. పక్కమీద నిస్సహాయంగా పడుకున్న ఆయనను చూస్తుంటే నా కళ్ళంట నీళ్ళు తిరిగాయి.

"దీపూ! ఛ...ఛ... కన్నీళ్ళెందుకురా? నేను బాగానే ఉన్నానుగా-నువ్వొచ్చేసావు నాకు మరింత ధైర్యంగా ఉంది. " ఆప్యాయంగా నా వెన్ను నిమిరి నన్నోదారుస్తున్నారాయన.

కేదార్ బయటకు వెళ్ళేడు. ఇందు అతని వెనుకే వెళ్ళింది. ఎవరో జూనియర్ లాయర్ వచ్చి నాన్నగారితో మాట్లాడుతున్నాడు నాదృష్టి వరండాలోకి మళ్ళింది. కేదార్ మెడలోని స్టెత్‌స్కోపు చేతిలోకి తీసుకుని అటూఇటూ ఊపుతూ ఇందు ఏమిటో తెగ మాట్లాడేస్తోంది అతనితో. నాకేమీ విన్పించటంలేదు. కాని ఇందు చాలా మారిపోయింది. అస్సలు మగాళ్ళతో మాట్లాడేదేకాదు అనుకొంటున్నాను.

జూనియర్ లాయర్ వెళ్ళిపోయాడు. నాన్నగారు తేలికగా సర్దుకుని పడుకొని నాకేసి సంతృప్తిగా చూశారు.

"దీపూ? విన్నాక నువ్వేమంటావో కాని, నీకో శుభవార్త చెప్పాలనుకుంటున్నానురా, నువ్వు నా నిశ్చయానికి కోపగించుకోనంటేనే సుమా అది శుభవార్త అయ్యేది!" నాచేయి నిమురుతూ. అన్నారాయన.

మళ్ళీ నాచూపులు వరండాలోకి వెళ్ళాయి. ఇందు ఎంత ఖుషీగా ఉంది! నాన్నగారు నాతో చెప్పబోయే మాటేమిటో నాకు ఇంచుమించుగా బోధపడింది. ఇందూ కేదార్ ఒకరొకరు ఇష్టపడి ఉంటారు. పెద్దదాన్ని నా పెళ్ళి నిశ్చయం కాకుండా వాళ్ళ పెళ్ళి గురించి చెప్పడానికి ఆయన జంకుతున్నారు. నేనేమనుకుంటానోనని ఆయనకి నేనూ ఓ శుభ వార్త చెప్పాలనుకుంటున్నానని ఆయకేం తెలుసు? ముకుల్ బాబు మనసులో మెదిలాడు.

● ఓ పెద్దమనిషి మధ్యాహ్నం మూడింటికి ఇన్సూరెన్స్ ఆఫీస్ కొచ్చాడు.

ఆఫీసులో చాలా సీట్లు ఖాళీగా ఉండడం చూచి "ఏమయ్యా! మధ్యాహ్నం పూట పని చేయరా? అంటూ ఆ పక్కనే కునికిపాట్లు పడుతున్న ప్యూన్‌ని అనుమానంగా అడిగాడు.

ప్యూన్ ఓసారి ఆవలించి "పనిచేయక పోవడం అనేది పొద్దున్నే జరుగుతుందండీ! మధ్యాహ్నం అసలెవ్వరూ రారు...." అన్నాడు మళ్ళీ నిద్రలోకి జారిపోతూ.

"మీరేం చెప్పబోతున్నారో నాకు తెలుసు నాన్నగారూ!" అంటే ఆశ్చర్యంగా చూసారాయన.
"డాక్టర్ కేదార్ గురించేగా?"
"అరె! పోల్చేసావే! అదేనా దీపూ! అదే కాని నీతో చెప్పానయినా లేదే అని..."
"ఏం ఫరవాలేదు నాన్నగారూ! మీ నిర్ణయానికెప్పుడూ తిరుగు ఉండదు. అమ్మ, ఇందు ఏమన్నారు?"
"వాళ్ళిద్దరూ కాదంటే నీ వరకూ వచ్చేదా ఈ మాట?" నవ్వేరాయన.
"మరింకేం? వాళ్ళిద్దరూ ఇష్టపడితే నాకు ఇష్టం కాకపోయిందా?" నాన్నగారి సంతోషం వర్ణనాతీతం.
"ముందు మీరు బాగా కోలుకుని ఇంటికి రావాలి. తరువాత ఎన్నెన్నో మంచి మంచి వార్తలు నేనూ మీకు చెప్తాను" నేను చెప్పబోయే వార్తకు ముందుగానే ఒక మార్గం ఏర్పరచి ఉంచాను.
"సరే. ఇంటికి వెళ్ళు పాపం. మీ అమ్మ వెయ్యి కళ్ళతో నీకోసం ఎదురు చూస్తూంటుంది. భోజనంచేసి హాయిగా విశ్రాంతి తీసుకో" అన్నారు.
నేను బయటకు వచ్చేసరికి ఇందు, కేదార్ యథాప్రకారం మాట్లాడుకుంటూ కని పించారు.
"డాక్టరుగారూ! నన్ను కాస్త తొందరగా ఇంటికి చేరవేస్తారా?" చనువుగా అడిగాను. అతను నా కాబోయే మరిది అనుకుంటూ ఆ దృష్టితో ఓ మారు అతన్ని ఆపాదమస్తకమూ పరికించాను కూడా
"ఓ.కే! ఐయామ్ ఎట్ యువర్ సర్వీస్!" హుషారుగా లేచాడతను సంగతంతా నాకు తెలిసిందిలే!" అన్నట్టు గుట్టుగా నవ్వాను నేను ఇందును చూసి. అదేం తక్కువదా! "మా అక్క మంచిది?" అంటూ నా భుజం చుట్టూ చేతు లేసింది.
నన్ను చూస్తూనే కన్నీళ్ళు ఆపుకోలేకపోయింది అమ్మ. నేనెంతో ధైర్యం చెప్పేక సర్దుకుంది. అంతే. ఆ తరువాత మొదలైంది-కేదార్ ప్రశంస. బ్రెయిన్ దిగిన దగ్గర్నుంచి ఒకటే మాట! కేదార్-కేదార్—కేదార్! వీళ్ళందరికీ ఇతను దేవుడై పోయాడనిపించింది. అమ్మ పొగడ్తలు వింటూ నేను ఓరకంట కేదార్నూ ఇందునూ గ..ిస్తూనే ఉన్నాను.
"అసలు విషయం ఇంకా నీకు చెప్పనేలేదుకదూ?" అంది అమ్మ.
"నాకంతా తెలుసమ్మా!" అమ్మ కంగారు చూస్తూనే నవ్వొచ్చింది నాకు
"ఏమి ఉల్కాపాతమే మీ నాన్నగారికి! బెడ్ మీద ఉన్నా నాతో పంతమే ఆయనకి నాకన్న ముందే నీకన్నీ చెప్పేసారన్నమాట!" అంటే నవ్వేసి ఊరుకున్నాన్నేను.
వాళ్ళిద్దరూ ఒకరిమీదొకరు పోటీలు చెప్పుకుంటూంటే భలే సరదాగా ఉంటుందినాకు.
"నేను వెళ్తానండీ ఇక." అన్నాడు కేదార్.
"అదేమిటి బాబూ! భోజనం వేళప్పుడు మాతోపాటు భోంచేయకుండా నువ్వలా వెళ్తే నేనూరుకుంటానా?" అమ్మమాటలకు వంతపాడుతూ ఇందుకూడా చాలా బల

వంతం చేస్తూంది. నేను లోనికి వెళ్ళి బట్టలు తీసుకుని స్నానానికి వెళ్ళబోతూంటే ఇందు హడావిడిగా వచ్చింది.
"అత్తా! నువ్వు గట్టిగా చెప్పవే ఆయనని భోజనానికి ఉండమని. అమ్మ, నేనూ ఎంత చెప్పినా వినటంలేడు!" అంది.
"నువ్వు చెప్తేనే వినకపోతే, నా మాటకేం విలువ ఉంటుందే" అన్నాను.
"ఓస్! గొప్పయిపోతున్నావు. చెప్పిచూడకూడదా?" బుంగమూతి పెట్టింది.
"సర్లే. ఏడవకుమరి! చెప్తాలే!" నవ్వుకుంటూ వెళ్ళేను.
"డాక్టరుగారూ! మిమ్మల్ని రిక్వెస్ట్ చేస్తున్నాను. దయచేసి మాతోపాటు భోజనం చేయండీ రోజు. మా ఇందు ఇంత ముచ్చటపడి అడుగుతూంటే మీరు కాదనటం భావ్యంకాదు." చనువుగా అన్నాను.
కొంటెగా నవ్వేడతను "ఇందు ముచ్చటే అయితే అసలుండను!"
అతను ఇందుకి తగినవాడే ననిపించింది నాకు
"పోనీ ఈ ఇంటికి పెద్దమ్మాయిగా చొరవ తీసుకుని శాసిస్తున్నాను. మీరు వెళ్ళడానికి వీల్లేదంతే!" అధికారంగా అన్నాను.
"అయితే ఆలోచించవలసిందే" అని అతనంటున్నాడో లేదో ఏ మూలనుండి పొంచి వింటోందో ఇందు చటుక్కున వచ్చింది.
"చూశావా ఈయనకి నేనంటే ఇప్పట్నించే బొత్తిగా ఖాతరు లేకుండా పోతూంది!" అతనిమీద సాధింపు ప్రారంభించింది.
వాళ్ళిద్దరినీ కాసేపు వాదులాడుకొమ్మని అక్కడవదిలేసి నేను స్నానానికి వెళ్ళేను.
వంటావిడ రత్నమ్మ సహాయంతో అమ్మ మా ముగ్గురికీ వడ్డిస్తూంది. కేదార్ మౌనంగా తింటున్నాడు. అతను ఇందులా వాగుడుకాయ కాదు. మితభాషి. నాకు చాలా నచ్చాడు. ఆడపిల్లలకు పెళ్ళిళ్ళయితే ఎలాంటి అల్లుళ్ళు వస్తారోనని తల్లి దండ్రులకు బెంగ. అమ్మనాన్నగారు అల్లుళ్ళ విషయంలో ఎలాంటి చింత పడ నవసరం లేదు నా ఆలోచనలు ముకుల్‌బాబు మీదికెళ్ళాయి. నా తలపులు ఇంకా చందన్ నగర్ వదిలి రావటంలేదు. ఇందుమాత్రం ఏదో గడగడ వాగుతూనేఉంది.
"ఇందూ కాసేపు మాటలాపి భోంచేయవే." అంటూంది అమ్మ. కేదార్ నన్నూ, ఇందూనీ మార్చి మార్చి చూస్తున్నాడు
"మా ఇందూ కాస్త మాటల పోగు! ఏమనుకోకండి డాక్టరుగారూ!" అన్నాను
అతను చిన్నగా నవ్వి ఊరుకున్నాడు
"నా సంగతాయన కెప్పుడో తెలిసిందిలేవే- ఇక ఏమైనా అనుకుంటే నీ గురించే అనుకోవాలి-ఆహా! ఈ దీపశిఖ ఎంత ముద్దరాలు! నోటమాట వస్తేనే ముత్యాలు రాలిపోతాయా?" అని అంది ఇందు నాటక ఫక్కీలో. అతను లోలోపలే నవ్వుకున్నాడు.
"ప్రస్తుతానికి కాస్త నోరుముయ్యవే?" నెమ్మదిగా దానికే వినిపించేలా కసిరాను ఏ కళ నుందో పిల్లిలా ఊరుకుంది.
(సశేషం)

అభిప్రాయం



వసుంధర

రమణి నా అభిమాన రచయిత్రి.

మన సమాజాన్ని పట్టి పీడిస్తున్న సమస్యల్లో సగానికి సగం స్త్రీలవి. వారి సమస్యలు పరిష్కరించబడితే సమాజం ముందుకు నడుస్తుంది.

రమణికి స్త్రీల సమస్యలు బాగా తెలుసు. ఆమె అవగాహన అద్భుతం. పాఠకుల మనసుల్లోకి సూటిగా దూసుకునిపోయే విధంగా సమస్యలను గ్రంథస్తం చేయడం ఆమె ప్రత్యేకత.

వరకట్నం సమస్యపై ఆమె రచన చదివినప్పుడు నాలో ఆవేశం పొంగిపొరలి ఆమె పేరిట ఉత్తరం రాసాను.

విశేషమేమిటంటే ఆమె నాకు వెంటనే జవాబు వ్రాసింది.

"రచనలుచేయడం నాకు దైవదత్తమైన శక్తి. ఇందులో నా గొప్పతనమేమీలేదు నేను చేస్తున్న కృషి ఏమీలేదు. నాఅలోచనల్ని పదిమంది పాఠకులతో పంచుకుంటున్నాను. నా అభిప్రాయాలతో మీరు ఏకీభవించినందు నాకు చాలా సంతోషంగా ఉన్నది"-అని ఎంతో వినయంగా వ్రాసిందామె.

వినయం గొప్పవారి లక్షణం. ఆ ఉత్తరం నాకు రమణిపై గౌరవాన్ని పెంచింది.

ఆమెను నేను అక్కా అని పిలవాలనుకున్నాను. అంగీకరించింది. ఆనాటి నుంచీ ఉత్తరాలతో మామధ్య అనుబంధం పెంపొందసాగింది. ఆమెకు అన్నలు, తమ్ముళ్ళులేరుట. అక్కా పిలిచి

నందుకు ఎంతో సంతోషించింది. అప్పు డప్పుడు ఉత్తరాలలో ఆమె భర్త కూడా నన్నడినట్లు రాస్తూండేది.

ఆమె ఉంటున్న ఊరు మా ఊరుకి వంద కిలో మీటర్ల దూరం. కానీ వెళ్ళి ఆమెను కలుసుకుని మాట్లాడాలంటే గుండెలో ఏదో బెరుకు. భయం.

ఆమె చాలా గొప్పది. ఆమె అభిప్రా యాలు గొప్పవి. ఆమె రచనలుగొప్పవి. ఆమె రచనలు చూస్తుంటే చాలా మంది రచయితల్లా ఏదో లాంఛన ప్రాయంగా రచనలు చేస్తున్నట్లు అనిపించదు. సమ స్యలామె హృదయాన్ని కదిలించగా అక్కడ మథనం జరిగి ఆవేదన నుండి పుట్టిన రచనలవి అనిపిస్తుంది.

ఆమెను నేను కలకుని మాట్లాడాలంటే ఏదైనా ఒక విశేషమైన పని చేయాలి. ఆమెకా విషయం గర్వంగా చెప్పు కోవాలి. అప్పుడామె నన్ను అభినందిం చాలి.

అందుకు అనువైనది నాపెళ్ళి ఒక్కటే. ఇంట్లో నాపెళ్ళి ప్రయత్నాలు జరుగు తున్నాయి. ఇలా బియ్యే పాస్కాగానే అలా బ్యాంకు ఉద్యోగం-అదీ ఉంటున్న ఊళ్లోనే వచ్చింది నాకు. అందుకని పిల్ల నిస్తామంటూ చాలా మంది మా యింటి చుట్టూ తిరుగుతున్నారు మానాన్నగారు నన్ను వేలంపాటకు పెట్టినట్లె!

అప్పుడు నాకు రమణి వ్రాసిన కథ గుర్తుకు వచ్చింది.

ఆ కథలో కట్నం తీసుకునే వాళ్ళుఎన్ని విధాలుగా తమ తప్పిదాన్ని సమర్థించు కుంటారో వివరించబడింది.

కట్నంకోసం ఒకరిని బాధించకూడదు కానీ వారు సంతోషంగా ఇస్తే పుచ్చుకో వచ్చునని కొందరంటారు. సంతోషంగా కట్నం. ఎవరివ్వగలరు? ఉన్నవారు మాత్రమే..అందే వరుడు సంతోషంగా కట్నమివ్వగల అత్తవారినే వెతుక్కోవాలి అందువల్ల లేనివారి గతి అంతే!

స్త్రీని స్త్రీగా మాత్రమే స్వీకరించడం మగతనం అనిపించుకుంటుంది. స్వశక్తితో తన కుటుంబాన్ని పోషించు కోగలవాడే మగవాడు అనిపించుకుం టాడు. అలాంటి మగవాళ్ళు లోపించడం వల్ల మన సమాజం మగతనంలేనిదైంది. ఇంత పవర్ ఫుల్గా రమణి తన కథల్లో చెప్పిన విషయాలు నా మీద ప్రభావం చూపించకపోతే నేనామె అభిమాని నెలా గౌతాను?

ఈ విషయమై ఇంట్లో నేను చాలా ఘర్షణ పడవలసి వచ్చింది. చివరకు నా పట్టుదల నెగ్గింది.

శుభలేఖలు అచ్చువేయించాక స్వయంగా నా అభిమాన రచయిత్రి కివ్వాలనుకుని ఒక ఆదివారంనాడు ఆమెఊరువెళ్ళాను నేను వెళ్ళేసరికి ఆమె ఇంట్లోనే ఉన్నది. నేను ఆమె ఇంటిని చూడడంలేదు. పరి సరాలను గమనించడంలేదు. ఆమెనే చూస్తున్నాను.


పత్రికల్లో ఆమె ఫొటోలు చాలాసార్లు చూశాను. ఆమె రూపంపై ఒక అభిప్రా యం ఏర్పడింది. కానీ స్వయంగాచూస్తే ఆ థ్రిల్ వేరు.

ఆమెలో రాచఠీవి ఉన్నది.

పచ్చని ఛాయ. ఎత్తయిన విగ్రహం, చిరు నవ్వుతోకూడిన ముఖం. తలపై కిరీటం లేదుకానీ ఆమె ఒకమహారాణిలాఉన్నది.

"ఎవరండీ మీరు?'' అన్నదామె.

"అక్కా!" అన్నాను అప్రయత్నంగా.



ఆమె ఆశ్చర్యంగా "మీరు....మీరు..."

నేను నవ్వాను. నా నవ్వుతో ఆమెకి అంతా అర్థమైంది. ఆమె మొహం వెయ్యి వోల్టుల బల్బులా వెలిగింది. నన్ను సాదరంగా లోపలకు ఆహ్వానించింది.

నన్నెంతో ఆప్యాయంగా, ఆత్మీయుడిలా ఆదరించింది. ఆరోజు భోజనం కూడా అక్కడే.

"అక్కా! మీకు నామీద ఎంత అభిమానం!" అన్నాను.

"నాకు తమ్ముళ్ళులేరు. అక్కగా నన్నభిమానించిన నీ రాకకోసం చాలాకాలంగా ఎదురుచూస్తున్నాను." అన్నదామె ఎంతో ఆప్యాయంగా తాంబూలం తెచ్చిఇస్తూ.

ఆరాత్రి ఆమెభర్తా, నేనూ, ఆమె వెన్నెల్లో కూర్చున్నాం.

ఆమెకు వచ్చిన పని చెప్పాను. ఆమె రచనలు నాపై ఏవిధంగా ప్రభావం చూపించినదీ చెప్పి- "అక్కా! నాపెళ్ళికి మీకుటుంబమంతా తప్పకుండా రావాలి" అన్నాను.

"నీ పెళ్ళికి రాకుండా నేనెలా ఉంటాను? నా జీవితంలో తీరనికోరిక మాత్రం ఒకటున్నదికదా" అంది నవ్వుతూ.

"ఏమిటక్కా" అన్నాను.


"నాకు తోడబుట్టిన వాళ్లులేరు. ఆడపడచుగా ఏ పెళ్ళికి వెళ్ళలేదు. ఏదో లాంఛన ప్రాయంగా అక్కా అని పిలవడంకాదు. నాకు ఆడపడుచు లాంఛనాలిప్పిస్తేనే నేను నీ పెళ్ళికి వస్తాను. అప్పుడేకదా-నేను అసలయిన ఆడపడచునౌతాను" అన్నదామె.

నేను తెల్లబోయి ఆమెవంక చూశాను. ఆమె ముఖంలో సరదాగా ఆ మాట అన్నానన్న భావన కనపడలేదు.

మరుసటి రోజు ఆమెకి లాంఛన ప్రాయంగా మరోమారు రమ్మనిచెప్పి మా ఊరు బయల్దేరాను. *



శ్రీనాథ్ మూవీస్
కాయ్ రాజా కాయ్
నిర్మాత
కోగంటి భాస్కరరావు
VAMSEEKRISHNA PUBS



కబుర్లూ - కాకరకాయలు

ఆదో వూరు. 'మందేవూరు?' అని అడిగినట్టు-మందే ఆవూరు. మనుషులంతా కలిసినా కలవకపోయినా, ఆ వూరి మధ్యవున్న నాలుగు రోడ్లు కలుస్తాయి. త్రివేణి సంగమంకంటె గొప్పగా వుంటుందని, 'ఆంధ్రుడు అన్నిటా తక్కినవాళ్ళకంటె పైన వుండాలా' అని ఆ వూరివాళ్లు దానికి చతుర్వీధి సంగమం అని ముచ్చటగా సంస్కృతంలో పేరు పెట్టుకొన్నారు. ఏదైనా విశేషం వచ్చినా, పండగా పబ్బం వచ్చినా, చతుర్వీధి సంగమంలోనే జరుగుతాయి.

ఆవాళ అక్కడ సాగుతున్న మీటింగు దేనికంటే తొట్టతొలి భారతీయుడు అంతరిక్షయాత్ర చేసి సురక్షితంగా తిరిగి వచ్చినందుకు వార్తాపత్రికల్లో వచ్చిన రాకేష్‌శర్మ బొమ్మని కత్తిరించి బల్లమీద పెట్టారు. బల్ల వెనకాల అధ్యక్షులవారు నిలబడివున్నారు.

"ఈ విధంగా భారతీయుడు కూడా అంతరిక్షయాత్రలు చెయ్యడం భారతదేశం గర్వించదగ్గ విషయం. భారతీయులు తక్కిన ఏదేశంవారికీ తీసిపోరనీ, త్వరలోనే చంద్రమండలానికి సూర్యమండలానికీ ఆ పైన నక్షత్రమండలాలకీ కూడా ఏదో ఒక దేశాన్ని బతిమాలి, వెళ్ళి, మనదేశానికి ఖ్యాతి తీసుకురాగలరనీ నేను నమ్ముతున్నాను." అన్నారు అధ్యక్షులవారు.

ప్రేక్షకులు కరతాళ ధ్వనులు చేస్తూ ఉండగా ఒకాయన లేచినిలబడి "సోదరులారా! భారతీయుడు, భారతీయుడు అని మనం అనడం మంచిదేగాని నిజానికి ఈ సభ మనం ఇక్కడ ఎందుకు చేస్తున్నామంటే రాకేష్‌శర్మ తెలుగువాడు గనక ఒక తెలుగువాడు ఈ ఘనకార్యం సాధించగలిగాడు గనక, ఇది తెలుగు జాతికే గర్వకారణం!" అన్నాడు తనే చప్పట్లు చరుస్తూ.

"కాదు కాదు! అతడు తెలుగువాడు కాదు" అన్నారు కొందరు సభలోంచి.

"అవును. అతనిది హైద్రాబాదు, అతని చిన్నతనం అక్కడ గడిచింది. అతని తలిదండ్రులు ఇప్పుడు అక్కడే ఉన్నారు. పైగా మనవూరి ప్లీడరుగారైన జగన్నాథశర్మగారి బావమర్ది రాజేశ్వరశర్మ ఏం చెప్పాడంటే, రాకేష్‌శర్మ స్వయానా ఆయనకి దగ్గర బంధువని.

రావికొండలరావు

ఇంతకన్న నిదర్శనాలేం కావాలి?"

"కాదులెండి. అతను తెలుగువాడుకాదు. అతని మాతృభాష తెలుగుకాదు. అందు కని భారతీయుడ్ని ప్రస్తుతానికి గర్వ పడదాం" అన్నారు అధ్యక్షులవారు.

"రాకేష్ శర్మ తెలుగువాడు కాదు—కాదు" అన్నారు సభాసదులు గోలగా.

ఇంకొకాయన లేచి నిలబడి "నాదొక మనవి. ఈసారి మళ్ళీ ఇంకొక భార తీయుడిని పైకి పంపిస్తామంటున్నారు. ఆ భారతీయుడైనా తెలుగువాడు కావ డానికి మనమంతా తీవ్రంగా కృషి చెయ్యాలి'' అన్నారు చప్పట్లుకొడుతూ.

"అవును - అవును! కృషి చెయ్యాలి! కృషి చెయ్యాలి!''అన్నారు సభాసదులు.

ఇంకొకాయన ఛటున లేచి-

"అవును! రేపాలి! అలజడి రేపాలి" అన్నాడు ఆపూపు అందుకుని, ముందు మాట్లాడుతున్న ఆయన "కాబట్టి, సమా వేశ సదులారా! అవసరమైతే అందుకు మనం రైళ్ళు ఆపాలి బస్సులు కొల్ల గొట్టాలి. ఊళ్లు తగల బెట్టాలి విద్యార్థు లందరూ బళ్ళూ కళాశాలలు మాని వెయ్యాలి. మన తెలుగువాడిని అంతరిక్షా నికి పంపేవరకూ, మనం విశ్రమించ కూడదు ఇవాళ రాకేష్ శర్మగారు, యావత్ప్రపంచ ఖ్యాతి ఎలా గాంచారో, అంతగా కాకపోయినా సగం ప్రపంచపు ఖ్యాతినైనా ఆంధ్రుడికిదక్కేలాగా మనం అలజడిని కలిగించాలని, సభాసదుల్ని కోరుతున్నాను"

చాలామంది చప్పట్లు కొట్టారు. అంతలో ఒక వృద్ధుడు అక్కడికక్కడే లేచి- "అవునూ-అంత- -యాత్రకి ఎందు కేళ్ ఇంత గొడవ? మా పెద్దబావ, రిక్షా ఏసుకుని గోదారి జిల్లాలు రెండూ రెం డ్రోజుల్లో తిరిగొచ్చాడు. అంత రిక్షా యాత్ర ఈడు సెయ్యలేదా మరి- ఆడి పోటో ఎట్టరేం-" అన్నాడు.

అందరూ నవ్వారు. అధ్యక్షులవారు "ఇది అంత-రిక్షా యాత్ర కాదు పెద్దయ్యా- అంతరిక్షయాత్ర అంటే ఆకాశంలోకి వెళ్ళడం, వెళ్ళితిరిగిరావడం!" అన్నారు ముందాయన "పెద్దలారా! నాదొకమనవి రేపటో అంతరిక్ష యాత్రికుడిగా తెలుగు వాడిని ఎన్నుకోవాలంటున్నారు. పాయింటే. కాని, ఏ తెలుగువాడిని ఎన్ను కుంటాం— అన్నది పాయింటు అంటే ఏజిల్లా వాడిని ఎన్నుకోవాలి? అందులో మళ్ళీ మధ్య జిల్లాల వాళ్ళకే ఆధిక్యత ఇచ్చే అవకాశం వుంది-ఆలోచించండి" అన్నాడు.

"నిజమే...నిజమే! సత్యం పలికాడు!" అన్నాయి కొన్ని కంచుకంఠాలు. ఇంకొ కాయనలేచి "మాది ఈ ఊరుకాకపోయినా ఈ మీటింగు చూడవచ్చినవాడిని. మాది బాగా వెనుకబడిన జిల్లా...

ఆ అవకాశం మా వెనుకబడిన జిల్లాకి ఇప్పించాలని నేను మనవి చేస్తున్నాను" "అవును కలిగించాలి" అన్నాయి కొన్ని గొంతులు.

"వదరదు! మా జిల్లాకే కలిగించాలి!'' అన్నాయి కొన్ని కంఠాలు.

అధ్యక్షులవారు లేచారు—"ఈ సభ మన ఊళ్ళో జరుగుతున్న సభ గనక, ఈ కోరిక మన దగ్గర్నుంచే వస్తోంది గనక మన జిల్లా వాడినే ఎన్నుకోడం సబబని నా అభిప్రాయం''

'గాంధారి

ఇల్లాలి కోరికలు దర్శకుడు
జి.రామమోహనరావు దర్శకత్వంలో
భక్త శిరియాళ" నిర్మాతలు
నిర్మించిన చిత్రం!



దేవుని యాపాలు

నిర్మాత: వై.మాధవయ్య దర్శకత్వం: జి.రామమోహనరావు

"అగంటి!' అంటూ ఇంకోకాయన లేచాడు "ఈ జిల్లావాడిని అంటే ఏ వూరు వాడిని' అది చెప్పండి ముందు. జిల్లా కేంద్రంలో ఉన్న వ్యక్తిని ఎన్నుకోవాలా–లేక..."

"కుదరదు–కుదరదు" అన్నారు కొందరు. అధ్యక్షులవారన్నారు "ఈ సభ ఇక్కడే చేస్తున్నాం గనుక, ఈ వూరి వాళ్ళలోనే ఎవర్నో ఎన్నుకోవాలి. వేరే ఊరు ఎందుకు?"

చప్పట్లు మిన్ను ముట్టాయి హాహాకారాలు అంతరిక్షం అందుకున్నాయి. "అయితే ఈ ఊళ్ళో అలాంటి వ్యక్తి ఎవరన్నది మనం ఆలోచించి ప్రభుత్వానికి నివేదించాలి" అన్నారు అధ్యక్షులు.

"అయ్యో! నాదొక మనవి!" అంటూ లేచాడు ఒకాయన. ఇవాళ అగ్రకులాల వాళ్ళే అన్నింటా ముందంజవేస్తున్నారు. అంచేత ఆ కులాల్లో కి సంబంధించిన వాళ్ళలోనే ఎవర్నో ఎన్నుకుంటే బావుంటుంది" అన్నాడు.

"డౌన్ డౌన్! తప్పు! కూచో" అని కొందరు ఉద్రేకంగా కేకలు వేశారు. ఆ కేకలకి గుండు దెబ్బకి పిట్ట కూలి పోయినట్టు–కూచుండి పోయాడతను.

"అన్ని అగ్రజాతులవాళ్ళకే కట్టబెట్టాలనుకోవడం అన్యాయం! అక్రమం! నిజానికి ఇది షెడ్యూల్డు తరగతుల వాళ్ళకి రిజర్వు చెయ్యాలి!" అన్నాడు ఇంకొకాయన.

అవునని కొందరూ, కాదని కొందరూ వాదించుకున్నారు.

"రిజర్వుడు విధానం వచ్చిన దగ్గర్నుంచి షెడ్యూల్డు తరగతులవాళ్లు బాగానే ఉంటున్నారు. ఇది మాత్రం వాళ్ళకి వెళ్ళకూడదు. ఇంకెవరికయినా వెళ్ళేలా చూడాలి!"

"అగ్రజాతుల వాళ్ళంటా ఎవరు? అందులో మళ్ళీ ఎవరికి? బ్రాహ్మణులకా క్షత్రియులకా?...అది తేల్చండి ముందు"

"బ్రాహ్మణులకే చెందాలి అతను బ్రహ్మ

తిరగబడితే శిరోజం, 10. పర్వతాల మధ్య మార్గము వీక్షించుము!, 11, సీతను వల్లించడంతో దుర్మార్గుడు, 13. వసతి ఏర్పాటుచేసే బస, 14. ముక్కాలు ఆకారం హ్రస్వమైతే శకలాలు, 16. మధ్యెంతో మొరపెట్టుకునేదేగాని దంచేదికాదు, 17. ముసళ్ళ పండగ చేసుకునే వయోవృద్ధులు? 19. ఎంచే ఇదే వినాలి, 20. పాము, తేలూ తదితరాల్లో సాలెపురుగు వుంది, 22. కాలం తలకొరికేదా, 24. రుక్మిణీ కల్యాణాన్ని అర్థగించినవాడు ముందే వున్నాడు.

	1 మ	2 హి	షి		3 ఫ	4 గ	5 శా	
6 బ	రు	వృ		7 రా		8 వి	డు	9 ప్ర
10 జా	గు		11 మా	ధ	12 వి		13 క	ట్టు
రు		14 ఛ	ని		15 సా	16 హా		క
	17 తా	జా		18 ం		19 ర	సం	
20 ప		21 సా	22 సా		23 ని	ధి		24 క్షో
25 సం	26 త		27 రి	28 ప్ర	బ		29 ఆ	శ
30 డు	ను	31 ము		ట		32 చి	త్ర	ము
	33 వృ	ర	స్ర		34 పి	త్త	ము	

నిబంధనలు

1 ప్రతి నెలా పూరించిన గళ్ళ నుడి కట్టు మా కార్యాలయానికి 20 వ తేదీకి చేరాలి.

2 సంచికలో గడినే వాడాలి. విడి కాయితాల పై గళ్లగీసి నింపరాదు.

3 గళ్ళ నుడిపై మీ చిరునామా రాయడం మరవకండి.

4 నుడి కట్టు పంపే కవరుపై "ఆరుద్ర గళ్ళ నుడి కట్టు" అని విధిగా రాయాలి.

జూన్ నెల ఆరుద్ర గళ్ళ నుడికట్టు విజేతలు:—

పి. రామలక్ష్మి పెద్దపాడు, ఇ. భవానీశంకర్ హైదరాబాద్-27, వరదా కామేశ్వరరావు తుని, సి.బి.ఆర్. కృష్ణమూర్తి శ్రీకాకుళం, ఆర్. లక్ష్మీనారాయణ గుంటూరు, జి.వి. రమణ నూజివీడు, యం. హెచ్ వి. సుబ్బారావు నరసరావుపేట, నరేంద్ర అమ్మాజీ గుంతకల్, ఎన్. కమలమ్మ హైద్రాబాద్-29, ఎమ్. ప్రభావతి హైద్రా

బాద్-762, ఇ.వి. గోపాలరావు హరిపూర్, పి. కుశకుమార్ పెల్వంచ, ఎ. మాధవి రాజమండ్రి-3, యం. ప్రకాశరావు విజయవాడ-12. పి. సరస్వతిరావు కె.జి.ఎఫ్. ఆర్. శ్రీనివాసమూర్తి విజయవాడ-11 జె..స్. నారాయణరావు హోస్‌పేట్, వి. శ్యామల మచిలీపట్నం, వి. విజయ హైదరాబాద్-330, ఐ. పుల్లప్ప ఖానాం, పి. మధుమతి వాత్తెరు-3, ఎ.ఎస్.ఎన్. ప్రసాద్ విజయవాడ-2, పీసపాటి అన్న పూర్ణరావు విజయనగరం-2, వై.వి. రావ్ కరీంనగర్, తోట చంద్రశేఖరెడ్డి కడప, డి. ప్రకాశరావు నాగరకర్నూల్, ఎన్.వి ఆర్. రమణ హైదరాబాద్-28 ఇ. శ్రీరామమూర్తి నరసరావుపేట, పి. వేణుగోపాలరావు పెల్వంచ, కె.ఎస్. రామారావు విజయవాడ-12, వింజమూరి కృష్ణమూర్తి హైదరాబాద్-29, టి, హరి ప్రసాద్ హైదరాబాద్-659, నేమాని ప్రసాద్ బొంబాయి-5, సి. కృష్ణదాస్ బొంబాయి-37, ఇ. టి. రామారావు శ్రీహరికోట, సి. విజయకుమార్ సికింద్రా బాద్-3, జి.పి. రాజ్యలక్ష్మి తిరుపతి, జి. జయలక్ష్మి హైదరాబాద్-36, పి. సర స్వతి మలికిపురం, మల్లా రఘునాథరావు విశాఖ-3, మొప్ప శ్రీ భాగ్యశర్మ కడప, ఎన్.వి.ఆర్. రెడ్డి హైదరాబాద్-16, పడాల వెంకటేశ్వర్లు హైదరాబాద్, పి. లక్ష్మి హైదరాబాద్-23, చిల్లర కుసుమకుమారి హైదరాబాద్-24, పి. ఇంద్రా వతి నిజామాబాద్, వి.కె. విశ్వనాథ్ కొత్తగూడెం, ఎస్. రేవతి హైదరాబాద్-29, పొన్నపల్లి లలితా పరమేశ్వర్ గుంటూరు-4, కోడుల సత్యప్రసాద్‌మూర్తి ఏలే శ్వరం, పి.యస్. వరప్రసాద్ గుంటూరు 4, కోనెనాగ వెంకట ఆంజనేయులు విశాఖ-1, అయ్యగారి వెంకటరమణ సికింద్రాబాద్-3, యం. రాధాదేవి బొంబే-60, ఎన్ రామశాస్త్రి హనుమకొండ, ఎ. వెంకటేశ్వర్లు ఒంగోలు, జి. రేవతికుమార్ నెల్లూరు 1, జి. హిమబిందు సారంగపూర్, కె. పురుషోత్తమ దైవశిఖామణి హైదరాబాద్-20, కోట వెంకట అప్పారావు పెల్వంచ, ఎ. వసుంధర నెల్లూరు-2. బి.యస్. రాజేశ్వరి సికింద్రాబాద్-3, వి. సీతారాం సేవాగ్రాం, ఎల్. విజయమోహన్‌రెడ్డి అనంతపురం, వి.ఎస్. షరీఫ్ డోన్నికల్, టి. వేణుగోపాల్ బెంగుళూరు-12, పి. వి భానుమతి రణస్థలం, కె. శ్రీదేవి హైదరాబాద్-20, డా॥ సి, హరిహరనాథ్ చీరాల, ఎస్. సర్వేశ్వరరావు తుని, బి.ఆర్.కె. కిషోర్ శ్రీకాకోలు, కె.వి సూర్యనారాయణ సికింద్రాబాద్-17, వి.కె. విశ్వనాథ్ కొత్తగూడెం, వి.వి. సత్యనారాయణమూర్తి హైదరాబాద్-20, ఎ. వి. చంద్రమౌళి హైదరాబాద్-48, దాశరధి విజయలక్ష్మి హైదరాబాద్-29, కోట వెంకట బుచ్చిబాపన్న కోరుకొండ, జి బి.పి రామయ్య విశాఖ-17, విజయార్క రాయ్ హైదరాబాద్-20, ఎల్.డి. సూర్యారావు రాజమండ్రి, వి.ఎన్. శోభన్‌బాబు బెంగుళూరు-12, వి.వి. సుబ్బారావు ఖమ్మం-4. అవసరాల సీతామహాలక్ష్మి కనిగిరి, మారెరాజు విజయా సంకర్షణ పాల్వంచ, జి వి. కృష్ణయ్య నెల్లూరు-2, ఎస్. రామమోహన్ హైదరాబాద్-13, డి. వసుంధర కావలి, పి. ఉషారాణి కాకినాడ-4, వి.యస్.వి. నాగభూషణరావు పాలకొల్లు. ●

ఒక వలపు విరిసింది



మీ కంగారు మీదేగాని మా సంగతి పట్టించుకోరుసార్!

నేను మూడవ స్టేషన్‌లో పలకరించ బోయేసరికి విసుక్కున్నట్టు నటించాడు త్రీటయిర్ కండక్టర్.

నేనింక అతని చేత ప్రయివేటు క్లాసులు పెట్టించుకోదలచుకోలేదు.

వెనక్కి తిరిగి వస్తుంటే, అతనే కాస్త తగ్గినట్టున్నాడు వెనక్కి పిలిచాడు.

"ఇంటర్వ్యూకా?... ఈ రోజుల్లో రిజర్వేషన్ లేకుండా రాత్రి ప్రయాణం .."

అతను ఇంకా ఏదో చెప్పబోతూ ఉండే నా టిక్కెట్టూ ఒక ఇరవైకాగితం అతని చేతిలో పెట్టాను.

"ఫార్టీనైన్ తీసుకోండి! పక్కనే ఫామిలీ, కాస్త కాలక్షేపంగా ఉంటుంది."

నేనెక్కడ చిల్లర అడుగుతానేమోనని ముందర కాళ్ళకు బంధంలా నామీద అపేక్ష ఒలకపోసే మాటలకి చిరునవ్వొకటి జోడించాడు. నేను నా బెర్త్ వెదుక్కు వెళ్ళి కింద సీట్లో కూలబడి సిగరెట్ వెలిగించాను.

"మళ్ళీ ఎప్పుడొస్తారు?"

"వెళ్ళకుండానే ఎలా చెప్పను?" ఛెళ్ళుమని చెంపకాయ కొట్టినట్టు చెప్పాను.

అలమేలు తలవంచుకొని వెళ్ళిపోయింది. దాని కళ్ళలో నీళ్లు తిరుగుతుంటే అదొక థ్రిల్.

మరోగంటతరువాత సూట్‌కేస్‌లో బట్టలు సర్దుతూ "రెండు జతలువేశా...గాలి తలగడా, దుప్పటి, రెండు లుంగీలు... తువ్వాలు... ఎక్కడయినా మరచిపోతారో ఏమో..."

"తోడు పెట్టుకుని వెళ్ళిన వాళ్ళనిబట్టి ఉంటుందే మరచిపోవడం వెర్రిమొహమా నీతో వెళితే మరుపు ప్రశ్నలేనేలేదు "

అనుకున్నా మనసులో.

-టెన్త్ చదువుకున్న అలమేలు జడలాగి బిగుతుగా వేసుకుని, మణికట్లో ఉద్ర దించుకొని కూచుని పెళ్ళిచూపుల్లో కళ్ళు కలిపే ప్రయత్నంచెయ్యకుండానే నాచేత తాళి కట్టించుకోవడానికి సిద్ధపడిపోయింది

"మాకు రఘు ఒక్కడే! మా మాటకి ఎదురాడవలసినవాడుకాదు, మాకుటుంబ సాంప్రదాయం అల్లాంటిదీ, ఇల్లాంటిదీ కాదు. వీలువెంట మీరు మాయింటి కొస్తే మిగిలిన విషయాలు మాటాడు కుందాం!"

నాన్నగారు వెంటనే చెప్పేసారు.

మాధవి గురించి అమ్మకి తెలుసునను కున్నా. నేను మాధవిని గురించి చెప్ప కుండానే ఆ సాయంత్రమే 'వాళ్ళు' మా యింటికొచ్చి నాన్నగారికి నచ్చినమేరకు ఒప్పందం చేసుకున్నారు.

నా పెళ్ళయిన మరో ఆర్నెల్లకి మాధవి పెళ్ళి అయింది. తనే స్వయంగా తన పెళ్లి కార్డు ఇచ్చింది మాధవి.ఒక్కక్షణ కాలం నా గుండె లయ తప్పింది

కళ్ళలో నీళ్లు తిరిగాయి. చటుక్కున నా కళ్ళు తుడిచి నా చేతిని నొక్కి లోపలకు వెళ్ళిపోయింది.

పెళ్ళయిపోయింది.

మాధవి దగ్గరనుంచి ఉత్తరంకోసం చూశాను. నా ఆశలు చివుళ్ళు తొడుగు తూనే ఉన్నాయి.

నా బ్రతుకులోంచి మాధవిని వెళ్ళ నివ్వను. మాధవిని చూడడానికి అవ కాశం వచ్చింది. హైదరాబాదులో వాళ్ళాయన ఆఫీసు నాకు తెలుసు ఇల్లు తెలుసుకోడమూ కష్టం కాదు.

ఏకాంతంగా ఒక్కక్షణం దొరికితేచాలు' ...నాచెయ్యి తాకుతున్న సిగరెట్టుముక్క చురుక్కుమని వేళ్ళ కంటుకుంటే ... నేల రాసి నేను లేచి నుంచోబోయాను. బండి వేగానికి ముందుకు తూలాను.

"అబ్బ! ఉండవే...పాలు కలుపాలికదా" ఎదురు బెర్త్‌లో ఓ ఆవిడ లేవగానేఏడుపు లంకించుకున్న బిడ్డతో అంటోంది.

గొంతు ఎక్కడో విన్నట్టుంది.

లేచి-తొక్కానికి వేలాడదీసిన ఫ్లాస్క్ అందుకుంది ఆవిడ. పాప కక్కటిల్లి పోతునట్టు ఏడుస్తోంది.

ఆవిడ ఫ్లాస్క్ పుచ్చుకుని తిరిగి వస్తుంటే నేను తల ఎత్తి చూశాను.

మాధవి!

"మా...." పిలవబోయాను. ఏకాక్షరం పాప ఏడుపులో బయటకు వినపడలేదు. ఎదురుగా నుంచున్నా మాధవి నన్ను గుర్తించే అవకాశం ఉన్నట్టు లేదు.

"ఏమండీ! ఏమండీ! డబ్బా మూత రావడంలేదు. తీసిపెట్టండి" ఆమె భర్తని లేపింది. అతను చటుక్కున దిగి పావలా కాసుతో డబ్బా మూత తీసి పాలు కలపడంలో భార్యకి సహాయం చేస్తున్నాడు.

పాప నోటికి పాల సీసా పీక అంద డంతో సద్దు మణిగింది.

రైలు రొద వినపడుతోంది.

ఆమె పక్కనే ఆయన కూర్చున్నాడు. పాప రెండు చేతులతోనూ సీసా పట్టు కుని పాలు తాగుతోంది.

"అబ్బ! గొప్ప పెంకిది బాబూ! డబ్బా మూత తీసేవరకూ ఆ గదేపని తోచకుండా గోల...అ అప్ప పోలికే" పాప వంకే చూస్తూ అంటున్న భార్య

చీర మార్చుకో సుశీ - మా మానేజరుకి ఇవాళ రావటానికి కుదరలేదు - రేపు తప్పకుండా వస్తామన్నారు! మనింటికి!



వంక కోపంగా చూస్తున్నాడతను. కడుపు తీపి అంటే ఇదేనేమో!

నా కళ్ళు గమనించటం చూశాడేమో!

"హలో! మీరు ఎక్కడ ఎక్కారు?"

నేనప్పుడు మాధవి కళ్ళలోకి చూస్తున్నాను "సామర్లకోటలో"

"నాకు నిద్ర ముంచుకు వచ్చేసింది. రైలు చూస్తే నిద్రే"! నేను మాధవి పలకరింత కోసం ఎదురు చూస్తున్నా.

"మీరు హైదరాబాదేనా?"

"ఆఁ!"

మాధవి పలకరించలేదు. పాప కళ్ళలోకి చూస్తోంది. పాప తదేకంగా తల్లిని పరీక్ష చేస్తోంది.

"ఎక్కడుంటారు హైదరాబాదులో!"

"ఊరికే చుట్టపు చూపుకేనండి-మీకు"

"బాలానగర్!"

మాధవి ఇంకా పాపవంకే చూస్తోంది. అతి భయంకరమైన సన్నివేశాన్ని ఎదుర్కోవడమెలా? భయం కేవలం మనసులో ఉంటుంది. సన్నివేశంలో కాదు.


"చూశారా? పాలు తాగడం అయిపోయిందిగా! సీసా ఎలా పడేసిందో?..."

మాధవికి లోకంలో రెండే రెండు జీవులతో సంబంధం ఉన్నట్టు అతగాడి కళ్ళలోకి చూస్తూ అంది.

అతను నవ్వేశాడు..

"రైలు సరిగ్గా టైమ్‌కు వెళుతున్నట్టుంది."

అతను ఎవరితో అన్నాడో నాకు తెలియదు.



"గుడ్ లక్! మనం అనుకోవి ఇరు సతాా ఉంటాయి."

నేను వేదాంతిలా గొణుక్కున్నాను.

మాధవి నా గొంతు వింది. నన్ను చూసనూ చూసింది. చూడడం చాలా సేపు చూసింది. అయినా కళ్ళలో నాకు తెలిసిన మాధవి కళ్ళవెలుగు లేదు.

మరేదోకాంతి. ఆ కాంతిలో ఆమెకు కనపడేది ఇద్దరే...తన భర్త, తన పాప ...ఎదురుగా ఎవరూ ఉన్నట్లు పట్టించుకోవడంలేదు.

మాధవి నన్ను మరిచిపోయిందా?

నటిస్తోందా?

"నేవెళ్ళి పడుకుంటా...ఇక అది నిద్ర పోదు..." పాపని అతగాడికి అందించి ఆమెమీద బెర్త్‌మీదకు వెళ్ళిపోయింది. మరి నా వంక చూడనేలేదు.

కాసేపయ్యాక నేనూ మీద కెళ్ళి నా బెర్తు మీద పడుకున్నాను.

మాధవి ప్రశాంతంగా, నిశ్చలంగా నిద్ర పోయింది.

నా మనసు వెయ్యిముక్కలై పోయింది.

మాధవి...నేనూ...మాధవి..ఎన్నిసార్లు! మరచిపోవడం సాధ్యమా?

ఇదంతా నటనే?

తర్కంతో నా తల పగిలిపోతోంది.


నటన అయితే నావంక చూడకుండా ఉండగలదా? అంత ప్రశాంతంగా నిద్ర పోగలదా? నిద్ర లేకపోతే కదలకుండా ఉండగలదా?

నా మనసును వెయ్యిముక్కలై పోయింది

నేను అటూ, ఇటూ ఒత్తిగిల్లుతూనే ఉన్నాను.

మనసులో ఓ మెరుపు...ఓ కుదుపు...
మాధవి ప్రవర్తన నటనో నిజమో తెలుసుకోవాలనుకోవడం తార్కికతేమో కాని ఆమె ప్రవర్తన సహజంకదూ!
మా జీవిత గమ్యాలు వేరయ్యాయి. మరచిపోవడంవల్ల మేలుఉంది. అం లో నీతి ఉంది. అందులోనే జీవిత రహస్యమూ ఉంది.
తను పెళ్ళి చేసుకున్న మనిషి. తను జన్మనిచ్చిన పాపావాళ్ళ చుట్టూనే మాధవి జీవితం అల్లుకుపోయింది.
వాళ్ళమీదనే ఆమె మనసు కేంద్రీకృతమైంది మిగిలినవి అప్రస్తుతాలు అనవసరాలు
పరపురుషుడితో తనకేం పని?
నాకో జీవిత సత్యం కళ్ళముందు సాక్షాత్కరించింది
నేను అలమేలుకి అన్యాయం చేస్తున్నాను. పాపాన్ని, అది పాపమే అయితే మాధవి నాతో పంచుకుంది. కాని ఇప్పుడు పాపానికి అతీతంగా ఎదిగిపోయింది. పాపాన్ని మరిచిపోయింది. మనసుకి అంటిన బురద కడగేసుకోగలిగింది.
మరి నేనో?
అగ్నిసాక్షిగా పెళ్ళాడి, వేదోక్తంగా ఏడడుగులూ నడిచిన వ్యక్తి గుండెని కారణం లేకుండా గాయంచేస్తూ...
నావి అనేది ఏది?
నన్ను ఎదురుగా చూసినా చలించని మాధవా? ఆమె మీద నేను వెర్రిగా, మూర్ఖంగా, అనాగరికంగా, పెంచుకున్న
ఆశా?
నాకు సర్వస్వమూ అర్పి
అలమేలా?
-నాకు రైలు ఆపిదిగిపోవాలనిపించ
"అలమేలు...అలమేలూ... ఐయా
సారీ అలమేలూ!" అలమేలుని గుండెల్లోకి తీసుకోవాలనిపించింది.
నా గతం తెలియని అలమేలు నన్ను పుణ్యమూర్తిగానే భావిస్తోంది.
మాధవి గతం తెలిసిన నేను పుణ్యమూర్తిగా భావిస్తున్నా
అలమేలు అపగ హనలో
ఉంది...మరినాలో...తార్కిక
-ఏది ఏమైనా మాధవి పుణ్యమూర్తి
తెలిసి చేసినా తన తప్పిదాన్ని మనసులో మాలిన్యం లేకపోవడంవల్ల చిన్న వయసు ఉద్రేకపు పొంగుగా నెట్టేసింది.
మరి నేనో! ... మనసులో ... మాలినా
ఈ నడి
కడిగివెయ
ఎవల ఉన్న
గిన ఆ
మచ్చలేని
గించింది.
-నాకు
బాదు స్టేషను
రాత్రి నేను
నిజమా?
ఆ ప్రశ్నకి స
పుణ్యమూర్తి!"

Edited & Published by V Leelavathy Raghavaiah at
Chikkadapalli, Hyd-20 & Printed by P Ramakrishna at Raghava Printers 1-8-4/1/1, Chikkadapalli, Hyderabad-20


గమనించండి
సూపర్ రిన్
మరింత తెల్లదనం
డిటర్జంట్ బిళ్ళ మరొకటి లేదు.
SUPER
RIN
NEW PERFUME



inted at Sri Selvanayagi Printing Works, Madras-21